అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

ఆదివారం 28-4-2024

సంపుటి : 10 | సంచిక : 118 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00



మౌనమేలనోయి..?

ప్రధానిపై ఫిర్యాదులకు స్పందించని ఈసీ

2019 నుంచి 27 ఫిర్యాదులు అందజేసిన ప్రతిపక్షం

ఒకే ఒక నోటీసుతో సరిపెట్టిన ఎన్నికల సంఘం

అది కూడా బీజేపీ అధ్యక్షుడికే

ప్రతిపక్ష నేతలకు మాత్రం తుమ్మినా, దగ్గినా నోటీసే

3లో..



ఎస్సీ,ఎస్టీ,బీసీలపై

సర్జికల్ స్ట్రైక్

రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ ప్రయత్నం

కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే కుట్ర

- ఓబీసీ లెక్కలు చారిత్రాత్మక అవసరం
- బీజేపీ వికృత క్రీడలో భాగమే 400 సీట్లు
- రిజర్వేషన్ల రద్దుపై మోడీ, అమిత్‌షా ఎందుకు స్పందించరు?
- కాంగ్రెస్ ఆస్తులు గుంజుకుంటుందంటూ దుష్ప్రచారం
- భార్య ఆస్తిని కూడా భర్త వాడుకునే అవకాశం లేదు
- బీజేపీ రిజర్వేషన్ల రద్దుపై బీఆర్ఎస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలి
- రిజర్వేషన్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి
- వాటిని రద్దు చేయాలంటే బీజేపీకి ఓటేయండి : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలపై ఆ పార్టీ సర్జికల్ స్ట్రైక్ చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా వారిని కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చబోతున్నదని హెచ్చరించారు. ఓబీసీ జనాభా లెక్కిస్తామంటేనే బీజేపీ భయపడుతోందన్నారు. ఈవిషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ వస్తే ఆస్తులు గుంజుకుంటుందనీ, పుస్తెల తాళ్లు కూడా లాగేసుకుంటుందంటూ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. భార్య ఆస్తిని భర్త వాడుకునే అవకాశం లేదని న్యాయశాస్త్రాలు చెబుతున్నాయని చెప్పారు. ఎవరి కష్టార్జితం వారిదేనన్నారు. రిజర్వేషన్ల రద్దు విషయంలో బీఆర్ఎస్ వైఖరేంటో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు సంపత్‌కుమార్, బెల్లయ్యనాయక్, రోహిన్‌రెడ్డి, సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిందే కాంగ్రెస్ అన్నారు. 1978లో ఓబీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ బీసీలకు 27శాతం ఇవ్వాలని సూచించిందన్నారు. ఆనాడు ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు ఈ రిజర్వేషన్లను వ్యతిరేకించాయని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు కూడా మండల్ కమిషన్ నివేదికను సమర్థించిందన్నారు. రిజర్వేషన్లు 50శాతానికి మించకుండా అమలు చేయాలని సూచించిందన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ రాహుల్ గాంధీకి ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు. బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కుల గణన ఎక్స్‌రే లాంటిదని రాహుల్ స్పష్టం చేశారు. దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలని బీజేపీ కంకణం కట్టుకుందని విమర్శించారు. 2025లోగా రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, అమిత్ షాలకు ఆదానీ, అంబానీ తొడయ్యారని ఎద్దేవా చేశారు. దేశ మూలవాసులైన ..5లో



సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) నేతల భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో సీఎంతోపాటు మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి ..14లో



కరెంట్ కోతలు బాధాకరం

రైతులను, కార్మికులను ముంచిన కాంగ్రెస్

- బతుకుల్ని ఆగం చేసిన బీజేపీని బలపరచొద్దు
- నవోదయ పాఠశాల కోసం మోడీకి 100 ఉత్తరాలు రాసినా ప్రధాని స్పందించలేదు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"తెలంగాణ ప్రజల బతుకులను ఆగం చేసిన మోడీకి ఓటేసి బీజేపీ ప్రభుత్వాన్ని బలపరచొద్దు.. చట్ట ప్రకారం ప్రతి జిల్లాకూ నవోదయ పాఠశాల రావాల్సి ఉండగా విద్యా కేంద్రాల కోసం 100 ఉత్తరాలు రాసినా ప్రధాని మోడీ స్పందించలేదు. మత ప్రాతిపదికన పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి.. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని, నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో రోడ్‌షో అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలను ఆగం చేసిన బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే పాలమూరు ప్రజల బతుకులు మరింత ఆగమైపోతాయని అన్నారు. పదేండ్లు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఇచ్చిన ఒక్క హామీనీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోడీ అక్కరకురాని చుట్టంగా మారడని విమర్శించారు. సబ్‌కా వికాస్, డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా వికసిత భారత్‌తో ..13లో

దక్షిణాదినే కాదు..

ఉత్తరాన కూడా మోడీ ఉత్తరకుమారుడే..

బీజేపీకి 400 కాదు.. 230 సీట్లు దాటవు

రేవంత్ మోసం పార్ట్-1 అయిపోయింది

ఇప్పుడు మోసం పార్ట్-2 మొదలుపెట్టారు : కేటీఆర్

6లో..



మోడీ నోట అబద్ధాల పాట

ఇలాంటి ప్రధానిని చూడడం ఇదే తొలిసారి : ప్రియాంక గాంధీ

అహ్మదాబాద్: కాంగ్రెస్ పార్టీ 'సంపద పంపిణీ' హామీపై ప్రధాని మోడీ చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. నా జీవితంలో చాలామంది ప్రధానులను చూశానని, కానీ ఇంత పచ్చి అబద్ధాలను చెప్పే ప్రధానిని చూడడం ఇదే తొలిసారి అన్నారు. ఇటీవల పలు ఎన్నికల ప్రచార సభల్లో మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంగళ సూత్రాలు కూడా తీసేసుకుంటుందంటూ చేసిన వ్యాఖ్యలపై ప్రియాంక స్పందించారు. గుజరాత్‌లోని ధర్మపూర్‌లో జరిగిన ..13లో

ఎన్నికల తర్వాత ఇండియా బ్లాక్ అదృశ్యం

ఏడాదికో ప్రధాని ఫార్ములా : మోడీ

కొల్హాపూర్ : ఈ ఎన్నికల తర్వాత ఇండియా బ్లాక్ అదృశ్యమై పోతుందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో ని కొల్హాపూర్‌లో ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలనేవి అభివృద్ధి చెందిన భారత్ మిషన్‌కు సంబంధించినవని అన్నారు. 'ఒక ఏడాదికి ఒక ప్రధాని' అంటూ ప్రతిపక్ష బ్లాక్ పెట్టుకోబోయే ఫార్ములాను ఈ దేశ ప్రజలు సహించలేరని అన్నారు. కాంగ్రెస్, ఇండియా బ్లాక్‌లు సామాజిక న్యాయాన్ని హత్య చేసేందు కు కంకణం కట్టుకున్నాయన్నారు. అంబేద్కర్‌ను ప్రతీసారీ అవమానించే కాంగ్రెస్ దళితులకు రిజర్వేషన్ వ్యవస్థను అమలు చేయాలని చూస్తోందన్నారు. తమిళనాడులోని ..13లో

ప్రశ్నించే వారికి అవకాశం ఇవ్వండి

ఆదరించి..గెలిపించండి : సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు.. చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాడేందుకు అవకాశం ఇవ్వాలని.. ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు, నేరడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వెలిమినేడు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేరడ గ్రామంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన సభలో జహంగీర్ మాట్లాడారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం)ను ఈ ఎన్నికల్లో ఆదరించాలన్నారు. సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, ఈ ప్రాంతంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని చెప్పారు. కల్లుగీత కార్మికుల కోసం ఏనాడూ పోరాటం చేయని బూర నర్సయ్యగౌడ్‌కు గీత కార్మికులను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న ..13లో

రాజకీయ కన్సల్టెంట్లు!

చౌకగా లభిస్తున్న నిరుద్యోగుల సేవలు

- భారీగా నిధులు వెచ్చిస్తున్న పార్టీలు
- సోషల్ మీడియాలో విద్వేష ప్రసంగాలు, తప్పుడు సమాచారం
- ప్రత్యర్థి పార్టీలను చిత్తు చేసే వ్యూహాలు

న్యూఢిల్లీ : ఎన్నికల వేళ ఓటర్ల నాడిని పసిగట్టేందుకు రాజకీయ పార్టీలు కన్సల్టెంట్లను నియమించుకుంటున్నాయి. నిరుద్యోగులైన ఇంజినీర్లు, ఎంబీఏ గ్రాడ్యుయేట్లను తక్కువ జీతాలకు ఎంపిక చేసుకొని వారిని వివిధ రాష్ట్రాలకు పంపుతున్నాయి. ఈ విషయంలో మిగిలిన పార్టీలతో పోలిస్తే బీజేపీ ముందు వరుసలో ఉంది. దేశంలోని పేరెన్నికగన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలలో చదివిన యువతీ యువకులను ఇంటర్వ్యూలో ఎంపిక చేసుకొని వారికి బాధ్యతలు అప్పగిస్తారు. ఓటర్ల జాబితాలను సేకరించడం, విశ్లేషించడం, వారి మనోగతాన్ని తెలుసుకోవడం వీరి పని.

బీజేపీ కన్సల్టెంట్లుగా పనిచేస్తున్న వారు ముందుగా పార్టీకి ఓటు వేయని వారిని గుర్తిస్తారు. వారిని వయసు, కులం, లింగం, మతం ఆధారంగా విభజిస్తారు. ఈ ఓటర్లను బీజేపీకి అనుకూలంగా ఎలా మార్చాలో వ్యూహాలు రూపొందిస్తారు. వీరందరూ నీడలో పనిచేస్తుంటారు. మీడియాతో ముచ్చటించేందుకు వీరిని అనుమతించరు.

మార్కెట్ పెద్దదే

ప్రముఖ విద్యా సంస్థలు, బిజినెస్ స్కూల్స్, పేరెన్నికగన్న ఇంజినీరింగ్ కళాశాలల నుంచి బయటికి వచ్చిన వేలాది మంది పట్టభద్రులు ఇటీవలి కాలంలో రాజకీయ ప్రచారకుల అవతారం ఎత్తారు. ఇవన్నీ తాత్కాలిక ఉద్యోగాలే. చదువుకు తగిన ఉద్యోగం లభించే వరకూ ఇలాంటి ఉపాధిని వెతుక్కుంటారు. ఎన్నికల సమయంలోనే వీరికి డిమాం డ్ అధికంగా ఉంటుంది. ఈ రకమైన రాజకీయ కన్సల్టెన్సీల



మార్కెట్ పరిమాణం 300 మిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఈ కన్సల్టెన్సీ లు జాతీయ రాజకీయ పార్టీలకే కాదు...అభ్యర్థులు, ప్రాంతీయ పార్టీల కు కూడా సలహాలు ఇస్తుంటాయి.

త్రిపురలో బీజేపీ ఎత్తుగడలు

చిన్న రాష్ట్రమైన త్రిపురలో మరోసారి ..13లో

నేడు బీసీ గురుకుల జూనియర్ కాలేజీల ప్రవేశ పరీక్ష

- మొత్తం 47,461 మంది దరఖాస్తు
- ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వాహణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం మొత్తం 47,461 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 209 కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. హల్ టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రం వివరాలు ముందుగానే సరిచూసుకోవాలని తెలిపారు. చివరి నిమిషంలో టెన్షన్ పడొద్దనీ, నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు.

పట్టుదల ఉంటే పోటీ పరీక్షల్లో రాణించొచ్చు

- సివిల్స్ ర్యాంకర్ అడుసుమిల్లి మౌనిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భాషపై అవగాహన, పకడ్బందీ ప్రణాళిక, అందుకు తగిన కృషి, పట్టుదలతోపాటు వ్యక్తిగతంగా నోట్స్ తయారు చేసుకునే విధానం ఉంటే ఎవరైనా పోటీ పరీక్షల్లో రాణించొచ్చని సివిల్స్ ర్యాంకర్ అడుసుమిల్లి మౌనిక అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య విజేత మౌనికను ఆ అకాడమీ అడ్వైజర్, చీఫ్ గార్డెనర్, ఎక్స్ ఐఎఫ్ఎస్ అడిషనల్ కమిషనర్ వై సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, కోర్సు కోఆర్డినేటర్ దండు జనార్ధన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె సతీశ్‌కుమార్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మౌనికకు అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయనీ, భవిష్యత్తులో వాటిని సాధించేందుకు మరింత పట్టుదలతో ప్రయత్నించాలని సూచించారు. అనంతరం అకాడమీలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మౌనిక సమాధానమిచ్చారు. వారిలో ఉన్న అపోహలను తొలగించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు మెళకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అల్లు వెంకటేశ్, బి రాజేందర్, బి రంజిత్‌కుమార్, బి సంధ్యారాణి, సోషల్ మీడియా ఇన్‌చార్జీ కోట మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరుల దోపిడీ కోసమే గ్రీన్ క్రెడిట్ నిబంధనలు

- తక్షణమే ఉపసంహరించుకోవాలి : కేంద్రానికి వందలాది సంస్థలు, ప్రముఖుల లేఖ

న్యూఢిల్లీ : ప్రకృతి వనరుల దోపిడీకి సాధనంగా గ్రీన్ క్రెడిట్ నిబంధనలను, అందుకు అనుసరించే పద్ధతులను రూపొందించారని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని వందమందికి పైగా పర్యావరణ, మానవ హక్కుల సంస్థలు, న్యాయవాదులు, ప్రముఖులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ నిబంధనలకు సంబంధించి గతేడాది ఫిబ్రవరి 24న నోటిఫికేషన్ ఇవ్వగా, తాజా నోటిఫికేషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోసారి జారీ అయింది. గ్రీన్ క్రెడిట్ ఆదాయాల ద్వారా అటవీ మళ్లింపు చర్యలకు అందించే రాయితీలు వాస్తవానికి పర్యావరణాన్ని, అటవీ ప్రాంతాలను పణంగా పెడుతున్నాయని, అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల హక్కులను దెబ్బతీస్తున్నాయని ఆ లేఖ పేర్కొంది. వినూత్నమైన మార్కెట్ ఆధారిత యంత్రాంగంగా దీన్ని తెర మీదకు తీసుకువస్తున్నప్పటికీ, ఈ సహజ భూముల పరిరక్షణ, పునరుద్ధరణ, నిర్వహణల కోసం గ్రీన్ క్రెడిట్ నిబంధనలు మాత్రం అస్థిరమైన విధానాలతో మార్కెట్ శక్తులపై ఆధారపడతాయని ఆ లేఖ పేర్కొంది. వీటివల్ల వ్యాపార సంబంధిత కార్యకలాపాలు వేగవంతమవుతాయని, ఇవి పర్యావరణ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించేవని తెలిపింది. బాధిత కమ్యూనిటీలతో, నిపుణులతో విస్తృతంగా చర్చలు జరపకుండా ఇటువంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టరాదని కోరింది. పర్యావరణ పరిరక్షణకు హామీ కల్పిస్తూ చట్టబద్ధమైన యంత్రాంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాల్సిన సమయంలో గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ (జీసిపి) అనేది ప్రకృతి వనరుల దోపిడీకి మరో సాధనంగా మాత్రమే పనికి వస్తుందని ఆ లేఖ హెచ్చరించింది.

పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్, లెట్ ఇండియా బ్రీత్, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ, ధాత్రి ట్రస్ట్ తదితర 101 సంస్థలు, పలువురు రచయితలు, జర్నలిస్టులు, న్యాయవాదులు సహా 431మంది ప్రముఖులు ఈ లేఖపై సంతకాలు చేశారు.

మే 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- జూన్ 3 వరకు నిర్వహణ
- సవరణ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ మూడో తేదీ వరకు అవి జరుగుతాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం పరీక్షల సవరణ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపునకు తుదిగడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సర పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకూ ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. జూన్ నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. అదేనెల పదో తేదీన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలుంటాయని తెలిపారు. జూన్ 11న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పర్యావరణ విద్య పరీక్ష, అదేనెల 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నైతికత, మానవ విలువలు పరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మాజీ మంత్రి ఇంట్లో పవర్‌కట్ అవాస్తవం

.నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబ్‌నగర్‌లోని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో శనివారం విద్యుత్ సరఫరాలో పలు మార్లు అంతరాయం ఏర్పడిందనే వార్త అవాస్తవమని ఆ జిల్లా టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆపరేషన్ సూపరింటెంట్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా పవర్ కట్ జరిగిందనే వాదనలో ఏ మాత్రం నిజం లేదని తెలిపారు. ఆ మీటర్ ఉన్న సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో విద్యుత్ అంతరాయం జరిగినట్టు నమోదు కాలేదని తెలిపారు. ఇందుకు సంబంధించి అక్కడి సిబ్బందితో మాట్లాడి వాస్తవాలను కూడా తెలుసుకున్నామని వివరించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు సరికాదని ఆయన పేర్కొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE,GOVERNMENT OF INDIA)
31-31-21,Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/21/2019 **Dt.28.02.2024**

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Smt.Yalamanchili Vandana

To, (CD-1) **Smt.Yalamanchili Vandana,** W/o Sri YS.Prasad, Flat No.207 Maruti Estate, Nagarjuna Homes, Nizampeta Road, Kukataplly, Hyderabad,Telangana.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/78/2018** an amount of **Rs.82,71,361.80**(Rupees eighty two lakhs seventy one thousand three hundred sixty one and eighty paisa only) along with pendentallite and future interest @ 10.20% p.a compounded with quarterly rests from 04.01.2018 till realization / date of payment and the costs of **Rs.1,21,005/-** (Rupees one lakh twenty one thousand and five only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09.05.2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 28th February 2024)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

OFFICE OF THE RECOVERY OFFICER-I
BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE,GOVERNMENT OF INDIA)
31-31-21,Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/23/2019 **Dt.28.02.2024**

Union Bank of India, (e-AB) Gudivada Branch, Krishna District.
Versus
Smt.Yalamanchili Vandana

To, (CD-1) **Smt.Yalamanchili Vandana,** W/o Sri YS.Prasad,Flat No.207 Maruti Estate, Nagarjuna Homes, Nizampeta Road, Kukatpally,Hyderabad,Telangana.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/76/2018** an amount of **Rs.82,71,361.80**(Rupees eighty two lakhs seventy one thousand three hundred sixty one and eighty paisa only) along with pendentallite and future interest @ 10.20% p.a compounded with quarterly rests from 04.01.2018 till realization / date of payment and the costs of **Rs.1,21,005/-** (Rupees one lakh twenty one thousand and five only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09.05.2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay: (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below: 16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 28th February 2024)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్స్ జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉన్నది,శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకున్నది, అదే విధంగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కూడా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకున్నది). అనేక పర్యాయాలు వారు ఆర్థిక సహాయం పొందారని మేము సూచించాము, రుణగ్రహీతలు/ హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ& అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో పలుమార్లు డిఫాల్ట్ గావింపబడినారు. అందుకుగాను **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలను అనుసరించి ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొదలగువాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/ తాకట్టుదారులను కోరనైనది. రుణగ్రహీతలు వారియొక్క గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి. కానీ, అవి వారికి బట్వాడా కానందున, దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించగలరు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీస్ తేది
1	1) మహిపాల్ రెడ్డి కొల్ల, తండ్రి: రామ్ రెడ్డి, వయస్సు:58 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:- చిరునామా 1: లై 84(లేదా) లై-2, రెండో అంతస్తు, యాదగిరి థియేటర్ ఎదురుగా, నారాయణ కాలేజీ పక్కన, న్యూసంతోష్‌నగర్ కాలనీ, హైదరాబాద్-500059.,చిరునామా 2: ఇంటి నెం: 18-3-238, కందికల్, బోహిగూడ, వార్డు నెం: 18,సర్కిల్-2, హైదరాబాద్-500003, బి/ఓ.: "సుప్రియ వీడియో మూవీస్ & ఫ్యాషన్ ఫోటోగ్రఫీ"., 2) ప్రవల్ల సిహెచ్ అలియాస్ సి ప్రవల్ల, భర్త: టి.మహిపాల్ రెడ్డి, వయస్సు: 45సం॥లు,వృత్తి: గృహిణి,చిరునామా 1: లై 84(లేదా) లై-2, రెండో అంతస్తు, యాదగిరి థియేటర్ ఎదురుగా, నారాయణ కాలేజీ పక్కన, న్యూసంతోష్‌నగర్ కాలనీ, హైదరాబాద్-500059.,చిరునామా 2: ఇంటి నెం: 18-3-238, కందికల్, బోహిగూడ, వార్డు నెం: 18,సర్కిల్-2, హైదరాబాద్-500003., 3) బుచ్చిరెడ్డి మోహన్‌రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి,వయస్సు:61 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:- ఇంటి నెం: 18-3-266/1, కందికల్ గేట్, జీఎం చౌనీ కాలనీ, వార్డు నెం-18, సర్కిల్-2, హైదరాబాద్-500008. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్దమైన వారసులు	13-06-2009	23-02-2024
		రుణం మొత్తం రూ. 20,00,000/-	బాకీపడిన మొత్తం Rs.1,76,64,162/-

NRTFSHV08E00019- స్థిరాస్తి యొక్క వివరణ:- షెడ్యూల్ "ఎ" : రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం ఉప-జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిబట్ల గ్రామ పంచాయితీ మరియు విలేజ్ అకౌంట్స్, డ్రై సర్వే నెం.657/ఎ, విస్తీర్ణం: ఎకరాలు 2.00 సెంట్ల 20 గుంటలు లేదా ధ్రువీకరించిన లే అవుట్ కింద 10.01 హెక్టార్ల భూమిని 36 ఇండ్ల ప్లాట్లుగా విభజించినది మరియు అందులో ప్లాట్ నెంబర్లు 19,20,21 మరియు 28 కలిగి ఉన్నది, సరిహద్దులు మరియు కొలతలు ఈ విధంగా :- ప్లాట్ నెంబర్ 19(225 చ.గజాలు):- సరిహద్దులు:- తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.30, ఉత్తరం: హరిజనుల యొక్క భూమి, దక్షిణం: ప్లాట్ నెం.30., ప్లాట్ నెం.20(200 చ.గజాలు):- సరిహద్దులు :- తూర్పు :రోడ్డు, పడమర:ప్లాట్ నెం.29, ఉత్తరం: ప్లాట్ నెం.19, దక్షిణం: ప్లాట్ నెం.21., ప్లాట్ నెం.21(225 చ.గజాలు):- సరిహద్దులు:- తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.28, ఉత్తరం:ప్లాట్ నెం.20,దక్షిణం:ప్లాట్ నెం.22., ప్లాట్ నెం.28(225 చ.గజాలు):- సరిహద్దులు:- తూర్పు: ప్లాట్ నెం.21, పడమర: [illegible]

[illegible]

తేది: 26-04-2024, ప్రదేశం: [illegible] సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్స్ జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

[illegible]

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) అశోక్ కుమార్ యాదవ్ బండ, తండ్రి నారాయణ యాదవ్ బి, [illegible]	13-02-2014	11-01-2024
		రుణ మొత్తం రూ. 1,25,00,000/-	బాకీపడిన మొత్తం Rs.7,88,36,177/-

VANASTF1208020006- [illegible]

VANASTF1208020006- [illegible]

VANASTF1208020006- [illegible]

VANASTF1208020006- [illegible]

[illegible]

తేది: 26-04-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

FORM NO.RSC-4
[Pursuant to Rule 3(3)]
BEFORE THE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYDERABAD BENCH, AT: HYDERABAD
Company Petition No.21/66/ HDB/ 2024
IN THE MATTER OF
Xilinx India Technology Services Private Limited Company
...Applicant

PUBLICATION OF NOTICE

Notice may be taken that an application was presented to the Tribunal at National Company Law Tribunal Hyderabad Bench, **on the 16 th March 2024 and heard on 18 th day of April 2024** for confirming the reduction of the share capital of the above Company from **Rs.20,31,93,640/- (Rupees Twenty Crore Thirty-One Lakh Ninety-Three Thousand Six Hundred Forty only) to Rs.5,00,00,000/- (Rupees Five Crore only).**

The notices to individual creditors have been issued. The list of creditors prepared **on the 27 th day of February 2024** by the Company is available at the registered office of the Company being at Octave Block 2A & 2B, Parcel-4, Floor 15, Raidurg, Salarpuria Sattva Knowledge City, Survey No.83/1, Rangareddy, Hyderabad, Telangana, India 500081 for inspection on all working days during **11 AM to 4 PM between 29 th April 2024 to 29 th May 2024** (days when the inspection would be available).

If any creditor of the company has any objection to the application or the details in the list of creditors, the same may be sent (along with supporting documents) and details about his name and address and the name and address of his Authorised Representative, if any, at hari.vaddineni@amd.com / inbox @vakilsassociated.com within three months of date of this notice.

If no objection is received within the time stated above, entries in the list of creditors will, in all the proceedings under the above petition to reduce the share capital of the company, be treated as correct.

It may also be noted that a hearing has been fixed for **30 th May 2024 on** which the Tribunal shall hear the application. In case any creditor intends to attend the hearing he should make a request along with his objections, if any.

//By Order of National Company Law Tribunal, Hyderabad Bench, at: Hyderabad.//

Ms.Shireen Sethna Baria
Vakils Associated
Advocates
4-A, 4th Floor, Surya Towers,
1-7-4 to 19, Sardar Patel Road,
Secunderabad-500 003
Telangana, India
Ph:+91040-27847110/27819839
Mobile: 9848115473
Advocate for Applicant

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నెం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్డు, చాకల, అంధేరి, ఈస్ట్, ముంబయి, మహారాష్ట్ర-40093.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్")& ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 ("ది రూల్స్")లోని నిబంధనల ప్రకారం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) యొక్క అధీకృత అధికారి పైన పేర్కొన్న యాక్ట్ ప్రకారం మరియు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు నోటీసులో దిగువ పేర్కొన్నరుణగ్రహీత/లు దిగువ పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగిచెల్లించాలని సదరు నోటీసులోకోరడం జరిగింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఉద్దేశపూర్వకంగా నోటీసుల బట్వాడాను తిరస్కరిస్తున్నారని దిగువ సంతకందారు భావిస్తున్నారు, ఇందుమూలంగా నోటీసు యొక్క సర్వీస్ అఫెక్షన్ మరియు ప్రచురణ ద్వారా నిబంధనలకు అనుగుణంగా ప్రభావితం చేయబడుతున్నదని తెలియజేయనైనది. డిమాండ్ నోటీసులోని వివరాలు దిగువ విధంగా చూపబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు, ఆస్తి యజమానులు	సెక్యూర్డ్ ఆస్తి / తనఖాపెట్టిన ఆస్తి వివరాలు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది& మొత్తం బాకీపడినవి
1.	1) మెసర్స్ రూబీ ఫ్యామిలీ చైనీస్ ఫాస్ట్ ఫుడ్ అండ్ రెస్టారెంట్, (రుణగ్రహీత) ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ బి.మహేష్, డోర్ నెం.12-181/4ఎ, గాంధీ చౌక్, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207. 2) శ్రీ.ఐచ్చనబోయిన మహేష్ తండ్రి సత్తయ్య ఐచ్చనబోయిన (సహ-రుణగ్రహీత) 3) శ్రీమతి జిల్లా కోటేశ్వరి తండ్రి జిల్లా ఎల్లయ్య (సహ-రుణగ్రహీత) 4) శ్రీమతి ఐక్కనవోని లక్ష్మి భర్త సత్తయ్య (సహ-రుణగ్రహీత) నివాసం: డోర్ నెం.18-1917/4/ఎ, లక్ష్మి కళ్యాణమండపం దగ్గర, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207. 2 నుండి 3 వరకు నివాసం: డోర్ నెం.18-1932, లక్ష్మి కళ్యాణమండపం దగ్గర, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207. రుణ ఖాతా నెంబరు: FEDNLGSTL0508574	బ్లాక్ నెం.18, హనుమాన్‌పేట, మిర్యాలగూడ టౌన్ & మున్సిపాలిటీ, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లాలోని 6 సంవత్సరాల క్రితం అస్సెగల 1050చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి స్లాబ్ ఏరియాతో 150చ.గ.లు లేదా 125.4 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్‌నెం.35, సర్వేనెం.824లోని అసెస్‌మెంట్‌నెం.1041025629, మున్సిపల్ డోర్‌నెం. 18-1917/4/ఎ కలిగిన ఇంటి మొత్తం భాగం. ఉత్తరం: ప్లాట్ నెం.29 సత్తిరెడ్డి మరియు ఇతరులస్థలం, దక్షిణం: [illegible]	25.04.2024 21.04.2024 నాటికి రూ.22,72,094/- (రూపాయలు ఇరవై రెండు లక్షల డెబ్బై రెండువేల తొంభై నాలుగు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 04-10-2023

తేది:28-04-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- (అధీకృత అధికారి), ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A- స్థిరాస్థి యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన

[illegible]

HOU/HYD/0321/871469 [illegible]	14-02-2023 47,47,396.04	(భౌతిక)	[illegible] హైదరాబాద్, తెలంగాణ-500035.	[illegible] 43,16,000/-	4,31,600/-	13-05-2024	19,000/-	01-05-2024	14-05-2024	నిల్/ తెలియదు

[illegible]

ప్రదేశం: హైదరాబాద్, తేది: 27-04-2024 సం/- అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్స్ జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

[illegible]

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	[illegible]	13-08-2011	23-02-2024
		రుణ మొత్తం రూ. 50,00,000/-	బాకీపడిన మొత్తం Rs.3,51,24,821/-

NRTFLBN10E00022- [illegible]

NRTFLBN10E00022- [illegible]

[illegible]

తేది: 26-04-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

త్రిపురలో రెండో విడతలోనూ రిగ్గింగ్

పలు చోట్ల ఓటర్లను బెదిరించారు

- పోలింగ్ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకీడ్చేశారు
- ముందు రోజు రాత్రి ఇండ్లపై దాడులు, విధ్వంసం
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

అగర్తల : పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఎన్నికల అక్రమాలు శుక్రవారం పోలింగ్ జరిగిన త్రిపుర తూర్పు (ఎస్‌టీ)లోనూ పునరావృతమయ్యాయి. ఎన్నికల సంఘం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాల్లో 15 బూత్‌లలో ఇండియా బ్లాక్‌కు చెందిన ఏజెంట్లను పాలక పార్టీ గూండాలు బయటకు ఈడ్చి, ఓటర్లను బెదిరించి వెనక్కి పంపేశారు. కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టంగా ఉండే మోడల్ బూత్‌లలో పరిస్థితే ఇలా ఉంటే ఇక సాధారణ పోలింగ్ బూత్‌లలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించు కోవచ్చు. ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచే బీజేపీ ఈ నియోజకవర్గంలో ఓటర్లను, పోలింగ్ ఏజెంట్లను బెదిరించే కార్యక్రమం చేపట్టింది. కొన్ని చోట్ల భౌతిక దాడులకు దిగింది. ఓటర్లను ఇంటి నుంచి బయటకు రాకుండా చేయాలని చూసింది. ఇండియా బ్లాక్ కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్ల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని లూటీలు, విధ్వంసానికి పాల్పడింది. కృష్ణాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పది ఇళ్లను బీజేపీ గూండాలు ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పోలింగ్ రోజున బీజేపీ దుండగులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ బైక్‌లపై స్వైర విహారం చేశారు. ఓటర్లలో విశ్వాసం నింపాల్సిన కేంద్ర బలగాలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా కానరాలేదు.. మొత్తం 71 మంది పోలింగ్ ఏజెంట్లను బీజేపీ దుండగులు దాడి చేసి బయటకు తరిమేశారని తెలియామురా సబ్ డివిజనల్ సీపీఐ(ఎం) కార్యదర్శి తెలిపారు. కుమార్‌ఘాట్‌లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారే స్వయంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడినట్టు ఫిర్యాదులొచ్చాయి. మోహన్‌పూర్, రిష్యముఖ్, ధరమ్‌కానగర్, కమలాపూర్, సుర్మా అసెంబ్లీ సెగ్మెంట్లలో గురువారం రాత్రి నుంచే బీజేపీ గూండాలు భయానక వాతావరణం సృష్టించారని ఇండియా బ్లాక్ నాయకులు తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి, త్రిపుర లెఫ్ట్ ఫ్రంట్ కన్వీనర్ నారాయణ కర్మాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యుధిష్టిర్ దాస్, ఆర్‌ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దీపక్ దేవ్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జయంత్ దత్తా శుక్రవారం రాత్రి ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమ త్రిపురలో మాదిరిగానే తూర్పు త్రిపురలో పూర్తిగా రిగ్గింగ్ చేయాలని బీజేపీ శతవిధాలా యత్నించినప్పటికీ ఓటర్లు భయపడకుండా ఓటు వేయడం ఒక విజయమని అన్నారు. ముందు రోజు రాత్రి వీధి లైట్లు ఆర్పేసి బీజేపీ దుండగులు సృష్టించిన భయానక వాతావరణాన్ని చూస్తే ప్రజలు నిర్భయంగా ఓటు వేయగలరా అన్న అనుమానం కలిగిందని వారు అన్నారు. పశ్చిమ త్రిపురలో మాదిరి వందశాతానికి పైగా ఓట్లు పోలైన కేంద్రాలు ఇక్కడ పెద్దగా లేకపోవడం కొంతలో కొంత ఊరట. అయితే అంబాసోల్‌లో మాత్రం 112 శాతం ఓట్లు పోలయ్యాయని ఎన్నికల సంఘం తెలిపిన సమాచారం. పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉంది.

త్రిపుర పశ్చిమ నియోజకవర్గంలో అక్రమాలపై ఈసీకి ఫిర్యాదు

పశ్చిమ త్రిపురలో చాలా చోట్ల బూత్‌లను ఆక్రమించి, రిగ్గింగ్‌కు పాల్పడడంతో వంద శాతానికి పైగా ఓట్లు పోలైనవి ఓ అరడజను దాకా ఉన్నాయి. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చూసినప్పుడు మోహన్‌పూర్‌లో 109.09 శాతం, మజ్లిస్ పూర్‌లో 105.30 శాతం, ఖాయర్‌పూర్‌లో 100.15 శాతం కయిర్ పూర్‌లో 98.80 శాతం ఓట్లు పోలయ్యాయి. భారీగా ఎన్నికల అక్రమాలు చోటు చేసుకున్న పశ్చిమ త్రిపురలో ఎన్నికలను నిలిపేసి తిరిగి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు జరపాలని సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి కేంద్ర ఎన్నికల సంఘానికి ఇటీవల రెండు లేఖలు రాశారు. పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గంతో బాటు అదే పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో 109 శాతం ఓట్లు పోలవ్వడమనేది బూత్‌లను స్వాధీనం చేసుకున్నప్పుడు, వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తిగా రిగ్గింగ్ చేసినప్పుడే సాధ్యమని అన్నారు. త్రిపురలో బీజేపీ నాయకులు ప్రతిపక్షాలపై విషం చిమ్ముతూ చేసిన వ్యాఖ్యలపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆయన మరో లేఖ రాశారు. దీనికి ఎన్నికల సంఘం నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు.

మౌనమేలనోయి...?

• ప్రధానిపై ఫిర్యాదులకు స్పందించని ఈసీ • 2019 నుండి 27 ఫిర్యాదులు అందజేసిన ప్రతిపక్షం

- ఒకే ఒక నోటీసుతో సరిపెట్టిన ఎన్నికల సంఘం
- అది కూడా బీజేపీ అధ్యక్షుడికే
- ప్రతిపక్ష నేతలకు మాత్రం తుమ్మినా, దగ్గినా నోటీసే



న్యూఢిల్లీ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీపై ఎన్ని ఫిర్యాదులు వస్తున్నప్పటికీ ఎలక్షన్ కమిషన్ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఇప్పటి వరకూ ఏ ఒక్క ఫిర్యాదు పైన చర్య తీసుకున్న దాఖలాలు లేవు. 2019 ఎన్నికల నుంచి ప్రతిపక్షాలు ఇప్పటి వరకూ ప్రధానిపై కనీసం 27 ఫిర్యాదులు అందజేశాయి. అయితే వీటిపై ఈసి నేటి వరకూ నిర్దిష్ట చర్యలు చేపట్టలేదు. విద్వేష ప్రసంగాలు, ఓట్ల కోసం సాయుధ దళాలను వాడుకోవడం, మతం పేరుతో ఓట్లు అడగడం, ర్యాలీలలో ప్రధానమంత్రి ప్రసంగాలను తయారు చేయడానికి మంత్రిత్వ శాఖలను ఉపయోగించుకోవడం వంటి ఫిర్యాదులు వీటిలో ఉన్నాయి.

ప్రధానిపై వచ్చిన ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ తొలిసారిగా ఈ నెల 25న స్పందించింది. 'మీ స్టార్ క్యాంపెయినర్ ప్రసంగాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉండవచ్చు' అంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసు పంపింది. కాంగ్రెస్, సీపీఐ (ఎం), సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీల ఫిర్యాదుల ఆధారంగా ఇచ్చిన ఈ నోటీసులో ప్రధాని పేరును ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను, మహిళల మంగళసూత్రాలను గుంజుకొని చొరబాటుదారులైన ముస్లింలకు పందేరం చేస్తుందంటూ రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో జరిగిన ర్యాలీలో ప్రధాని చేసిన వ్యాఖ్యపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. తన నోటీసుకు సోమవారం లోగా సమాధానం ఇవ్వాలని బీజేపీకి ఈసీ సూచించింది.

ఫిర్యాదుల చిట్టా

ప్రధానిపై ప్రతిపక్షాలు ఇచ్చిన 27 ఫిర్యాదులను 'ది క్వింటెంట్' పోర్టల్ విశ్లేషించింది. వీటిలో 12 ఫిర్యాదులు మతపరమైన ఉపన్యాసాలకు సంబంధించినవి. సాయుధ దళాల పేరు చెప్పి ఓట్లు అభ్యర్థించారంటూ 8 ఫిర్యాదులు అందించారు. రాజకీయ ప్రకటనలో ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకున్నారని ఓ ఫిర్యాదు అందజేశారు. మత ప్రాతిపదికన ఓట్లు అడిగారని, ఎన్నికల ప్రసంగాల కోసం ప్రభుత్వ మంత్రిత్వ శాఖలను వాడుకున్నారని ఒక్కో ఫిర్యాదు చేశారు. ప్రచార సమయంలో ప్రధాని ప్రయాణించిన హెలికాప్టర్‌లో అనుమానాస్పద బ్లాక్‌బాక్స్ ఉందంటూ రెండు ఫిర్యాదులు అందజేశారు. ప్రచారంలో మైనర్లను వాడుకున్నారని, గడువు ముగిసిన తర్వాత ప్రచారం చేశారని ఒక్కో ఫిర్యాదు ఎన్నికల కమిషన్‌కు అందజేశారు. తాము ఇన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ ఎన్నికల కమిషన్ ఒక్క దానిపై కూడా చర్య తీసుకోలేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

నీరుకారిన ఈసీ స్వతంత్రత

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్వతంత్రతను ఉద్దేశపూర్వకంగానే నీరుకారుస్తోంది. ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియలోనే ప్రభుత్వ ఉద్దేశం తేటతెల్లమైంది. ఎంపిక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, ఆ స్థానంలో ఓ కేంద్ర మంత్రిని నియమిస్తూ చట్టానికి సవరణలు చేశారు. కమిటీలో ప్రతిపక్ష నేతకు స్థానం కల్పించినప్పటికీ ఆయన మాట చెల్లుబాటు కాకుండా చేశారు. ప్రధానికి ఇష్టులైన వారే ఎన్నికల కమిషనర్లుగా నియమించబడడంతో పాలకపక్షం ఆడింది ఆట... పాడింది పాటగా సాగింది. అర్థం పర్థం లేని కారణాలతో ప్రతిపక్ష నేతలకు నోటీసులు జారీ చేయడం ప్రారంభమైంది. అదే అధికార పార్టీకి చెందిన వారు ఎంతలేసి మాటలంటున్నా పట్టించుకునే నాథుడే లేడు.

ఏచూరి ఫిర్యాదుపై స్పందన లేదు

2019 మార్చి 27న సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఓ లేఖ రాశారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఆకాశవాణి, దూరదర్శన్‌లో జాతినుద్దేశించి ప్రధానమంత్రి చేసిన ప్రకటనను ఆయన ఆ లేఖలో ప్రస్తావించారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు ఉపగ్రహ నిరోధక క్షిపణిని విజయవంతంగా పరీక్షించారని ప్రధాని ప్రకటించారు. సాధారణంగా ఇలాంటి ప్రకటనలను డీఆర్‌డీఓ వంటి సంబంధిత సంస్థలు ప్రకటిస్తుంటాయని, అయితే అందుకు భిన్నంగా జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని ప్రకటించారని ఏచూరి తన లేఖలో ఫిర్యాదు చేశారు. పైగా ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రధానమంత్రి ప్రచార సమయంలో ఈ ప్రకటన చేశారని, ఇలా చేయడం ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అవుతుందని ఆయన తెలిపారు. అయితే ప్రధాని ప్రకటన ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందికి రాదని ఈ ఫిర్యాదుపై ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన కమిటీ తేల్చేసింది. అయితే తన ఫిర్యాదును కేవలం 'అధికార మీడియాను దుర్వినియోగం చేయడం' అనే అంశానికే పరిమితం చేయడంపై ఏచూరి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ఎన్నికల కమిషన్‌కు ఓ లేఖ కూడా రాశారు. అయితే దానిపై ఈసీ స్పందించలేదు.

ప్రతిపక్షాలకే సుద్దులు

గత ఏడాది నవంబర్ 23న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈసీ నోటీసు పంపింది. ప్రధానిపై ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రాజకీయ ప్రత్యర్థులపై నాయకులు ఆరోపణలు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని సుద్దులు చెప్పింది. అయితే ఈ సంవత్సరం ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని మోడీ ఆరోపణలు చేశారు. కర్నాటక ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో బజరంగ్‌దళ్‌పై నిషేధం ప్రస్తావన ఉంది. ఈ నిషేధం హనుమంతుడిని బంధించడంతో సమానమని మోడీ వ్యాఖ్యానించారు. దీనిపై ఈసీ పెదవి విప్పలేదు. ప్రధాని మోడీపై వ్యాఖ్యలు చేసినందుకు ఆమ్‌ఆద్మీ పార్టీకి కూడా ఈసీ నోటీసులు పంపింది. కాంగ్రెస్ సీనియర్ నేత నవజోత్ సింగ్ సిద్ధూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారంటూ 2019లో ఆయన ప్రచారంపై ఈసీ 72 గంటల నిషేధం విధించింది.

వారికి నోటీసులు ఇవ్వరేం?

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (ఠాక్రే) నేత ఉద్ధవ్ ఠాక్రేకు ఈ నెల 21న ఈసీ ఓ నోటీసు పంపింది. పార్టీ నూతన గీతం నుంచి 'జై భవాని', 'హిందూ' పదాలను తొలగించాలని సూచించింది. అందుకు ఉద్ధవ్ నిరాకరించారు. కర్నాటక శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా 'జై బజరంగ బలి' అని నినాదం చేసి, ఆ తర్వాత ఓటు వేయాలని ఓటర్లకు ప్రధాని పిలుపు ఇచ్చారని, అయోధ్యలో ఉచితంగా బాలరాముడి దర్శనం చేసుకోవాలంటే బీజేపీకి ఓటేయాలని హోం మంత్రి అమిత్ షా చెప్పారని, మరి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరం కర్నాటక శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు ప్రధాని హనుమాన్ పేరును ప్రస్తావించారంటూ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. వీటి పైన కూడా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

బెంగాల్‌లో పలు నియోజకవర్గాల్లో ముక్కోణ సమరం

ఢీకొంటున్న లెఫ్ట్-కాంగ్రెస్, టిఎంసి, బీజేపీ మధ్య టఫ్‌ఫైట్

జె.జగదీష్



బెంగాల్‌లోని పలు నియోజకవర్గాల్లో ముక్కోణపు పోటీ నెలకొంది. ముర్షిదాబాద్‌లో జరిగిన ప్రచారంలో వామపక్ష కూటమి అభ్యర్థి ముహమ్మద్ సలీం స్పష్టమైన ఆధిక్యత సాధించడమే కాకుండా.. బహరంపూర్, డమ్‌డమ్, జాదవ్‌పూర్, శ్రీరాంపూర్, దక్షిణ కలకత్తా, బషీర్‌హాట్, కృష్ణానగర్ నియోజకవర్గాలలో వామపక్ష, కాంగ్రెస్ అభ్యర్థుల జోరు టీఎంసీ, బీజేపీ అభ్యర్థులను వణికిస్తున్నది. వారు గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు.

నేతల అరెస్టులతో ఇబ్బందుల్లో టీఎంసీ

బషీర్‌హట్ లోక్‌సభ నియోజకవర్గం సందేశ్‌ఖాలీ వరుస సంఘటనలు జరిగిన ప్రాంతాన్ని కలిగి ఉంది. ఇక్కడ టీఎంసీ విస్తృతంగా భూసేకరణకు, లైంగిక హింసకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. టీఎంసీ నేతల అరెస్టుతో వారి పరిస్థితి ఇక్కడ నానాటికీ దిగజారుతోంది. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘోర నేరాలను బయటకు తీసుకొచ్చి బాధితుల కోసం పోరాడిన మాజీ ఎమ్మెల్యే నిరపడ సర్కార్ ఈ ఎన్నికల్లో లెఫ్ట్ అభ్యర్థి. వ్యవసాయ కార్మికుల నాయకుడిగా ఉంటూ నియోజకవర్గంలో ఆదరణ పొందారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు జరిపినందుకు మమత ప్రభుత్వం ఆయనను జైలులో పెట్టింది. బీజేపీ అభ్యర్థిగా రేఖపాత్ర పోటీ చేస్తుండగా, మాజీ ఎంపీ హాజీ నూరుల్ ఇస్లాంను టీఎంసీ రంగంలోకి దింపింది.

హోరా హోరీ

దక్షిణ కలకత్తాలో సీపీఐ(ఎం) అభ్యర్థి, సైరా హలీమ్ షా సామాజిక కార్యకర్త, సినీనటి ప్రముఖ నటుడు నస్రుద్దీన్ షా మేనకోడలు. మమతా బెనర్జీ నివాసం ఉండే కాళీఘాట్ ప్రాంతంలో సైరా ప్రచారాన్ని టీఎంసీ అడ్డుకుంది. గతేడాది జరిగిన బల్లిగంజ్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో సైరా పెద్ద సంఖ్యలో ఓట్లు తెచ్చుకొని టీఎంసీకి, బీజేపీకి షాకిచ్చారు.

బీజేపీ దయనీయంగా మూడో స్థానంలో నిలిచింది. బెంగాల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు ఫౌద్ హలీమ్ భార్య నియోజకవర్గంలోని ప్రతి గడపలో ప్రచారం చేస్తున్నారు. కలకత్తా మేయర్ మాయా రాయ్ (టీఎంసీ), దేబాశ్రీ చౌదరి (బీజేపీ).ఇక్కడ బరిలో ఉన్నారు. శ్రీరాంపూర్ నియోజకవర్గంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా జాయింట్ సెక్రటరీ దీప్సితా ధర్ పెద్ద ఉద్యమం చేశారు. అహంకారపూరిత ప్రవర్తనతో విమర్శలు ఎదుర్కొంటున్న కళ్యాణ్ బెనర్జీని టీఎంసీ మళ్లీ బరిలో దింపింది. బీజేపీ అభ్యర్థిగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కబీర్ శంకర్ బోస్ బరిలోకి దిగారు. జాదవ్‌పూర్‌లో ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య, టీఎంసీకి చెందిన సయానీ ఘోష్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. శ్రీజన్ ప్రచార కార్యక్రమాలకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి అనిర్‌బెన్ గంగూలీ.

అధిర్ రంజన్ చౌదరిపై క్రికెటర్ పఠాన్

డమ్‌డమ్ నియోజకవర్గంలో టీఎంసీ సిట్టింగ్ ఎంపీ సౌగతా రాయ్‌పై సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు సుజన్ చక్రవర్తి పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం టీఎంసీ పాశవిక దాడులకు వేదికైంది. బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఉన్న శిల్పా దత్తా ఇక్కడ పోటీ చేస్తున్నారు. బహరంపూర్‌లో కాంగ్రెస్ లోక్‌సభ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి వామపక్ష కూటమి మద్దతుతో పోటీ చేస్తున్నారు. టీఎంసీ అభ్యర్థిగా క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌ను రంగంలోకి దింపింది. బీజేపీ నిర్మల్ కుమార్ సాహాను పోటీలో నిలిపింది. అధీర్ రంజన్ ప్రచారంలో వామపక్ష కూటమి కార్యకర్తలు చురుకుగా పాల్గొంటున్నారు.

'కూ' ఉద్యోగులకు జీతాల నిలిపివేత

- వెల్లడించిన భారత మైక్రోబ్లాగింగ్ యాప్
- 'ఎక్స్'కు పోటీగా గతంలో ప్రచారం కల్పించిన మోడీ సర్కారు

న్యూఢిల్లీ : ప్రపంచంలో తీవ్రంగా ప్రాచుర్యం పొందిన ట్విట్టర్ (ప్రస్తుతం 'ఎక్స్')కు పోటీగా మోడీ సర్కారు భారతీయ మైక్రోబ్లాగింగ్ యాప్ 'కూ'కు తీవ్ర ప్రచారాన్ని కల్పించింది. అయితే, ఇప్పుడు ఆ కూ తన సంస్థలోని ఉద్యోగులకు జీతం చెల్లించలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ ఉద్యోగులందరికీ జీతాల చెల్లింపును నిలిపివేసింది. ఈ విషయాన్ని కంపెనీ వెల్లడించింది. 2020లో, ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో, చాలా మంది కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు 'కూ'కు మారారు. తమ అకౌంట్లను సృష్టించుకున్నారు. దీంతో ఈ యాప్‌నకు అప్పట్లో ప్రభుత్వ పరంగానే విపరీత ప్రచారం కలిగింది. "మేము కూ కోసం వ్యూహాత్మక భాగస్వాములతో చర్చలు జరుపుతున్నాం. ఇది ఊహించిన దాని కంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. భాగస్వామ్యాన్ని పొందడానికి, మేము గత జీతాలను తీర్చడానికి కూడా గణనీయమైన వ్యక్తిగత నిధులను ఖర్చు చేశాం" అని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. 2022, జూన్ నుంచి కంపెనీ తన ఉద్యోగులను 80 శాతం తగ్గించింది. చాలా మంది ఉద్యోగుల జీతాలు 40 శాతం వరకు తగ్గాయని ఒక నివేదిక పేర్కొన్నది. జీతంలో గణనీయమైన కోత తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో సీనియర్ ఉద్యోగులు కంపెనీని విడిచిపెట్టారు. డిజిటల్ హక్కుల కార్యకర్త నిఖిల్ పహ్వా 2022లో బీబీసీతో మాట్లాడుతూ.. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా 'కూ'ని స్వదేశీ, జాతీయవాద దృక్పథంతో ప్రోత్సహిం చడానికి మోడీ ప్రభుత్వం ప్రచారం కల్పించింది. దీంతో మైక్రోబ్లాగింగ్ యాప్‌నకు ఇది సానుకూలంగా మారింది. ఒక స్థాయిలో అప్పటి ట్విట్టర్‌కు తీవ్ర పోటీనే ఇచ్చింది అని తెలిపారు.

నివేదిక ప్రకారం.. కంపెనీ కేవలం రూ. 14 లక్షల నిర్వహణ ఆదాయాన్ని కలిగి ఉన్నది. 2022 ఆర్థిక సంవత్స రంలో రూ. 197 కోట్ల నష్టాన్ని చూసింది. కస్టమర్ సముపార్జన ప్రచారాలపై అధికంగా ఆధారపడు తున్నది. 2022, జూన్‌లో ఆన్‌బోర్డ్ కొత్త వినియోగదారులకు చెల్లింపు ప్రచారా లను నిలిపివేసిన తర్వాత.. దాని విని యోగదారులు 72 లక్షల నుంచి 27 లక్షలకు పడిపోయారని నివేదిక పేర్కొన్నది.

ఆధునిక బానిసత్వం...!

విలవిల్లాడుతున్న కార్మిక లోకం

- హరించుకుపోతున్న హక్కులు, సౌకర్యాలు
- భద్రత లేని ఉద్యోగాలు... చాలీచాలని వేతనాలు
- ప్రధాని కాళ్లు కడిగినా మారని పారిశుధ్య కార్మికుల బతుకులు





న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ పాలనలో బానిసత్వం ఆధునిక రూపాలు సంతరించుకుంది. బానిసత్వ కోరల్లో చిక్కి కార్మిక లోకం విలవిల్లాడుతోంది. కార్మికుల వేతనాలు పెరగక పోగా నానాటికీ తగ్గిపోతున్నాయి. కార్మిక వర్గానికి ఉన్న హక్కులన్నీ హరించుకుపోతున్నాయి.

చెప్పిందేమిటి?

కార్మికులపై బీజేపీ ఎనలేని ప్రేమ కనబరచింది. వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటానని బీరాలు పలికింది. కార్మికులతో పాటు మున్సిపాలిటీలలో పనిచేసే వారిని గౌరవిస్తానని, వారి బాగోగులు చూసుకుంటానని హామీ ఇచ్చింది. కానీ గడచిన పది సంవత్సరాల కాలంలో కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదు. పైగా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ వారి హక్కులను అణచివేస్తోంది.

దుర్భరం...కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవనం

మోడీ హయాంలో కార్మికుల హక్కులు, సౌకర్యాలు కనుమరుగయ్యాయి. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారు, దినసరి కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు...ఒకరేమిటి? కార్మిక లోకమంతా సమస్యల వలయంలో చిక్కుకుపోయింది. ఉద్యోగ భద్రత కరువైన కార్మికులను ప్రమాదకరమైన పరిస్థితిలోకి నెట్టేశారు. కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థ అంటేనే బానిసత్వానికి ఆధునిక రూపం. ఈ రకం కార్మికులకు ప్రయోజనాలేవీ వర్తించవు. ఇష్టముంటే పనిలో పెట్టుకుంటారు. లేకుంటే బయటికి గెంటేస్తారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, బోనస్ అనేవే ఉండవు. వీరికి ఇచ్చే వేతనాలు దారుణంగా, అవమానకరంగా ఉంటాయి. డబుల్ డిగ్రీలు చేసి, తగిన ఉద్యోగం లభించక జీవనాధారం కోసం కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్న వారికి సగటున నెలకు కేవలం 8,000 రూపాయల వేతనం మాత్రమే దక్కుతోంది.

కార్మిక శక్తి దోపిడీ

ఇవన్నీ చాలవన్నట్టు మోసపూరిత ప్రభుత్వం రోజువారీ పని గంటలను 8 నుంచి 12కు పెంచింది. ఇప్పటి వరకూ అమలులో ఉన్న 8 పని గంటలు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం నిర్ణయించినవి. సుదీర్ఘ కాలం కొనసాగిన కార్మికుల ఆందోళన ఫలితంగా వంద సంవత్సరాల క్రితం ఈ పని గంటలను నిర్ణయించారు. ఇప్పుడు అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేసి ప్రభుత్వం పని గంటలను పెంచుతోంది. తద్వారా కార్మికులను మరింతగా దోచుకునేందుకు మార్గం సుగమం చేస్తోంది.

వారిది అంతులేని కథ...వ్యథ

మున్సిపల్ కార్మికుల కష్టాలు చెప్పనలవి కావు. ఈ ఆధునిక కాలంలో కూడా వారు ఇప్పటికీ అవమానకరమైన, క్లిష్టతరమైన పనులు చేస్తూ జీవితాలు గడుపుతున్నారు. చాలీచాలని వేతనాలు తీసుకుంటూ రాత్రింబవళ్లూ కష్టపడి నగరాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. మోడీ పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి ఆ నీళ్లను తలపై చల్లుకున్నా వారి బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వారికి గౌరవప్రదమైన జీవితమూ లభించలేదు. అదంతా ఆయన చౌకబారు డ్రామాయే. వీధులు ఊడుస్తూ, డ్రైనేజీలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సగటున నెలకు ఐదు వేల రూపాయల జీతం మాత్రమే లభిస్తోంది.

వీరి బతుకులూ అంతంతే

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన సిబ్బంది బతుకులు కూడా దుర్భరంగానే ఉన్నాయి. పనిభారం అధికంగా ఉన్నప్పటికీ వారికి లభించే నెలసరి వేతనం ఐదు వేల రూపాయలు మాత్రమే. ఇక ఓలా, ఊబర్, స్విగ్గి, జొమాటో కార్మికులు ఎండ, వానలతో నిమిత్తం లేకుండా రోజంతా వీధుల్లోనే తిరుగుతుంటారు. అయినా వీరికి నెలకు పది వేల రూపాయలు లభించడం గగనమే అవుతోంది. మరోవైపు ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల జీవితాలు కూడా అస్థిరంగానే ఉన్నాయి. లాటరీలో డబ్బు గెలుచుకుంటామో లేదో ఎలా చెప్పలేమో వారికి ఎంత ఆదాయం వస్తుందో చెప్పడం కూడా అంతే కష్టం. వారి ఆదాయం ఓలా, ఊబర్ వంటి యాప్ ఆధారిత కంపెనీలపై ఆధారపడి ఉంటుంది.

ఈ ప్రశ్నలకు బదులేది?

ఇలాంటి అరకొర ఆదాయంతో కార్మికులు ఎలా జీవించగలరు? ధరలు ఆకాశాన్ని అంటుతుంటే చాలీచాలని సంపదతో కుటుంబాలను ఎలా పోషించగలరు? పిల్లల పాఠశాల ఫీజులు ఎలా కట్టగలరు? ఆరోగ్యం బాగుండక ఆస్పత్రి పాలైతే అప్పు చేయాల్సిందే. వీటన్నింటితో పాటు గ్రామాల్లో నివసిస్తున్న వృద్ధులైన తల్లిదండ్రుల పోషణకు డబ్బు పంపాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో సొంత ఇంటి కల ఎలా సాకారమవుతుంది?

కారణాలు ఇవే...

కార్పొరేట్ కంపెనీల లాభాలను పెంచి, ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకోవడానికే ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధా నాలను అమలు చేస్తోంది. కార్మికుల హక్కులను హరిస్తోంది. ఉద్యోగావకాశాలను తగ్గిస్తోంది. నైపుణ్యత కలిగిన విద్యావం తులైన కార్మికుల సంఖ్యను పెంచుతోంది. ఫలితంగా వారంతా తక్కువ వేతనాలతో రోజుకు 12 గంటల పాటు కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తోంది. నిరుపయోగమైన కార్యక్రమాలు చేపట్టి కొందరు వ్యక్తులకు శిక్షణ ఇప్పించి, కార్పొరేట్ సంస్థల లాభాల కోసం వారిని నిపుణులైన బానిసలుగా పంపుతోంది. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన నిపుణులు తక్కువ వేతనాలకే లభిస్తుండ డంతో విదేశీ పెట్టుబడి దారులు వారికి వల వేస్తున్నారు. చౌకగా లభిస్తున్న నిపుణులను నియమించుకొని లాభాలు ఆర్జిస్తూ, వాటిలో కొంత భాగాన్ని అవినీతి ప్రభుత్వానికి ముట్టచెబుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కార్మికులను అణచివేసి, కార్పొరేట్ సంస్థలకు బలోపేతం చేయడమే మోడీ ప్రభుత్వ విధానం.



రంగులు

ఇక ఈ మధ్యనే ఎన్నికలు ప్రకటించి, కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతనే మన దూరదర్శన్ ఛానెల్ లోగో రంగును అకస్మాత్తుగా కాషాయ రంగులోకి మార్చేశారు. అంతకు ముందు ఎరుపురంగు ఉండేది. రాజ్యాంగం ప్రకారం లౌకిక, ప్రజాస్వామిక ప్రభుత్వ నిర్వహణలో ఉన్న దూరదర్శన్ లోగో రంగును కాషాయీకరించడం దారుణమైన విషయం. అందుకే దూరదర్శన్ మాజీ సీఈఓ అన్నట్లు "ఇప్పుడిది ప్రసార భారతి కాదు, కేవలం వారి ప్రచార భారతిగా మార్చేసారు". అన్నది అక్షర సత్యం. అధికారంలో వున్న వారి స్నేహితులయిన కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి అన్ని ఛానెళ్లు వచ్చేసాక, ఇప్పుడు ప్రభుత్వ ఛానల్‌నూ పూర్తిగా తమ ప్రచారానికి వినియోగిస్తూ రంగును సంకేతించారు.

సంపాదకీయం

చాలా జంతువులకు రంగుల వ్యత్యాసాలు కనిపించవు, గుర్తించనూ లేవు. మనిషికి రంగులు తెలవటమే కాదు, రంగులకు అనేక భావాలనూ అద్దాడు. వాస్తవంగా రంగులు ప్రకృతి సిద్ధమైనవి. సప్త వర్ణాలే కాదు, అనేకానేక వర్ణాలు ప్రకృతిలో వున్నవే. ప్రాథమికంగా వున్నవి మూడు రంగులని చెబుతారు రంగుల శాస్త్రకారులు. ఎరుపు, నీలం, పసుపు. వాటి నుండి మరో మూడు ఏర్పడతాయని కూడా చెబుతారు. కానీ న్యూటన్ చక్రం మాత్రం తెలుపునే తెలుపుతుంది కదా! సమాజ పరిణామ క్రమంలో మనిషి మనోభావాలు, సంతోషాలు, దు:ఖాలు, బాధలు, ఆవేశాలు, అపాయాలు, ఆవేదనలు మొదలైన భావోద్వేగాలన్నిటినీ రంగుల సంకేతాలతో వ్యక్తీకరించడమూ నేర్చుకున్నాడు. ఇప్పుడు రంగులు మాట్లాడుతాయి. బోధిస్తాయి. జాగ్రత్తలూ చెబుతాయి. అంతేకాదు, నిరసనలూ తెలియ జేస్తాయి. దేశాలకూ సంకేతమవుతాయి. ఒక్కొక్క రంగుకు అనేకానేక అర్థాలను, భావాలను మనిషి ఆపాదించుకున్నాడు. వాటినారకంగా వాడుతున్నాడు కూడా.

రాజకీయ పార్టీలకూ, వారి జెండాలకు ఉన్న రంగులు, అవి ఏయే ఆశయాలతో, లక్ష్యాలతో పని చేస్తాయో వర్ణాధారంగానే తెలియజేస్తాయి. శ్రామికుల శ్రమకు, వారి రక్తానికి, పోరాటానికి సంకేతంగా ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తంగానే ప్రసిద్ధి చెందింది.. ఆకుపచ్చ రంగు సస్యశ్యామలానికి, ముస్లిం ప్రజ లకు సంకేతంగా చూడబడుతున్నది. నీలం రంగు నేడు అంబేద్కర్ ఆశయ మార్గంలో పయనించే వారి రంగుగా పిలువబడుతున్నది. కాషాయ రంగు ఆధ్యాత్మిక మార్గంగా, సన్యాసుల వస్త్రావర్ణంగా మనం దరికీ పరిచయమే. ఇప్పుడు ఆరెస్సెస్, బీజేపీ వర్గాలు ఈ రంగును హిందువుల సంకేతంగా వాడు తున్నారు. హిందూ దేవాలయాలలోనూ ఈ రంగునే వాడుతున్నారు. అదే తమ రాజకీయ రంగుగా బీజేపీ ప్రచారం చేస్తున్నది. మొదట స్వామి వివేకానంద కాషాయ వస్త్రాలు ధరించి ధర్మ ప్రచారానికి పూనుకున్నాడు. ఇప్పుడు యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కాషాయం ధరంచి అధికారం, పదవులు, సకల సౌకర్యాలు అనుభవిస్తారు. అది వేరే విషయం.

సాధారణంగా కాషాయం ధరిస్తే లౌకిక విషయాలనన్నీ, సుఖాలు, సౌఖ్యాలనన్నీ పరిత్యజించి సన్యాసులుగా ధర్మ, విముక్తి మార్గాలలో నిమగ్నమవుతారు. కానీ ఇపుడు అర్థాలు మారాయి. కాషాయం ధరించి సర్వభోగాలనూ, ఆధిపత్యాలనూ కలిగి జీవిస్తుంటారు. ఇప్పుడీ రంగు భయంకరమైన నియంతృ త్వానికీ, ఫాసిస్టు తరహా ఆలోచనలకూ పాలనకూ గుర్తుగా ప్రతిబింబిస్తోంది. ఆధ్యాత్మిక, ధర్మాచార ముసుగేసుకున్న నిరంకుశత్వానికి ప్రతీకగా మారిపోయింది. అంటే, ఆ రంగు వెనకాల అత్యంత దుర్మార్గ ప్రవర్తనల హిట్లరురంగు విధ్వంసం, విద్వేష రంగు దాగి ఉందన్నది మనం గ్రహించాల్సిన విషయం.

ఇప్పుడీ రంగుల విషయాలెందుకంటే, ఎప్పుడైతే హిందూత్వ నియంతృత్వ పాలనకు సంకేతంగా కాషాయాన్ని ప్రచారంలోకి తెచ్చారో అప్పటినుండి అధికారం చేపట్టి వారు చేస్తున్న పనులన్నీ, మన భార తీయ లౌకిక, ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇస్తున్న తీరు మనకు అవగతం అవుతున్నది. అందుకనే ఇప్పుడు కాషాయీకరణ అంటే మతతత్వ భావనలను, పరమత ద్వేషాన్ని నూరిపోసేందుకు చేసే ప్రయత్నమని అర్థం. భావితరాలు నేర్చుకునే విద్యాపాఠాలను అదేవిధంగా మార్చి వేస్తున్నారు. దేశంలోని అన్ని సంస్థలనూ ఆ భావాలు గల వారితో నింపేస్తున్నారు. ఆఖరికి మన దేశ రక్షణ రంగం, మిలటరీ వ్యవస్థలోకీ మతతత్వ భావాలను చొప్పిస్తున్నారు. పోనీ ఇవన్నీ దేశీయమైనవేమీ కాదు, ప్రపం చంలోని కార్పోరేటు శక్తులతో కూడుకున్న కాషాయీకరణ అంటే దోపిడీ, పీడనలతో కూడుకున్నదని అర్థం.

ఇక ఈ మధ్యనే ఎన్నికలు ప్రకటించి, కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతనే మన దూరదర్శన్ ఛానెల్ లోగో రంగును అకస్మాత్తుగా కాషాయ రంగులోకి మార్చేశారు. అంతకు ముందు ఎరుపురంగు ఉండేది. రాజ్యాంగం ప్రకారం లౌకిక, ప్రజాస్వామిక ప్రభుత్వ నిర్వహణలో ఉన్న దూరదర్శన్ లోగో రంగును కాషాయీకరించడం దారుణమైన విషయం. అందుకే దూరదర్శన్ మాజీ సీఈఓ అన్నట్లు "ఇప్పుడిది ప్రసార భారతి కాదు, కేవలం వారి ప్రచార భారతిగా మార్చేసారు". అన్నది అక్షర సత్యం. అధికారంలో వున్న వారి స్నేహితులయిన కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి అన్ని ఛానెళ్లు వచ్చేసాక, ఇప్పుడు ప్రభుత్వ ఛానల్‌నూ పూర్తిగా తమ ప్రచారానికి వినియోగిస్తూ రంగును సంకేతించారు.

మొసలి రంగులు మారుస్తుందని అందరికీ తెలుసు. అందుకే రంగులు మార్చే రాజకీయుల్ని దానితో పోలుస్తారు. కానీ దానిది ప్రకృతి సహజం. వీరిది స్వార్థపూరితం. వాస్తవంగా రంగులకు ఏ భావనా ఉండదు. మనం సృష్టించుకుని స్థిరపరచినవే. ఇప్పుడు వీళ్ల చేస్తున్న దయితే, వారి అసలు స్వరూపాన్నీ, స్వభావాన్నీ కాషాయం రంగు కింద కొనసాగిస్తూ నియంతృత్వాన్ని విస్తరించడమే. అందుకే రంగుల పట్ల జాగ్రత్తగా ఉండాలి!

ఊపు తగ్గిన బీజేపీ ఉన్మాద వ్యూహాలు



తెలకపల్లి రవి

ప్రధానమంత్రి, బీజేపీ సర్వాధినేత నరేంద్రమోడీ ఇటీవల మాట్లాడే మాటలు ఆయన రాజ్యాంగ రీత్యా నిర్వహిస్తున్న బాధ్యతలకే గాక రాజకీయంగా ఆ పార్టీ పరిధిని కూడా మించిపోతున్నాయి. అసలు ఒక పార్టీగా గానీ ఒక ప్రభుత్వాధినేతగా గానీ ఆయన అవన్నీ మాట్లాడవలసిన అగత్యం లేకపోగా రాజ్యాంగం కనీసంగా తెలిసిన వారైనా జీర్ణించుకోలేని పరిస్థితి. నిజానికి మొదటి దశ పోలింగ్ సరళి మింగుడుపడకే మోడీ ఏదేదో మాట్లాడుతున్నారని దేశంలో రాజకీయ చర్చను ఎక్కడికో తీసుకు పోజూస్తున్నారని పరిశీలకులు, మీడియా వారు మొత్తంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ అనుకూలమైన వారు కూడా ఆశ్చర్యాన్ని దిగమింగి ఏదో విధంగా సమర్థించేందుకు తంటాలు పడుతున్నారు. రెండో విడత పోలింగ్ కూడా అందుకు పెద్ద భిన్నంగా లేదని సమాచారం. కాబట్టి మోడీ విద్వార వాక్కులు విజృంభించడమే గానీ తగ్గుముఖం పట్టడం జరక్కపోవచ్చు. దీని ద్వారా ఆయన ఆశించే ప్రయోజనాలు రెండు: ఒకటి అలవాటైన మత రాజకీయాలను రగిలించడం,రెండోది తలాతోక లేని ఆరోపణలతో ప్రజలను అయోమయానికి గురిచేయడం. మొదట ఆయన రాజస్థాన్‌లోని బర్వెన్‌లో ప్రసంగించారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఆస్తిపాస్తులు తీసుకుని ముస్లింలకు ఇచ్చేస్తుందని భయపెట్టారు.(దానిపై మీడియాలో ఇప్పటికే పలు వ్యాఖ్యలు వచ్చాయి) అది కాస్త బెడిసికొట్టడంతో మొత్తం ఆస్తులకే ఎసరు పెడతారని కొత్తపాట అందుకున్నారు. ఇందుకు మద్దతుగా ఒకప్పటి ఆ పార్టీ సలహాదారు శ్యాంపిట్రోడా ఎప్పుడో చేసిన ఒక వ్యాఖ్యను తీసుకొచ్చారు.బాగా ధనాఢ్యులైన వారు ఆస్తిని వారసులకు అప్పగించి చనిపోతే వారి మరణానంతరం వారసత్వ పన్ను వేయొచ్చుననేది ఆయన ప్రస్తావించిన అంశం. అమెరికాలో 45శాతం, జపాన్‌లోనైతే ఏకంగా 55 శాతం వున్న ఈ పన్ను మొత్తాన్ని ఆస్తి విలువ నుంచి మినహాయించుకుని ఇవ్వాలనేది ఆ చట్టాల సారాంశం. భారత దేశంలో అలాంటి చట్టం లేదు గానీ ఆర్థిక సమానత్వం, సమాజ ప్రయోజనాల కోసం ఆస్తిని తీసుకోవడం వంటి అంశాలు రాజ్యాంగ ఆదేశిక సూత్రాల్లోని39(బి) పరిధిలోవి. దాని అమలుకు సంబంధించిందే 31(సి). యజమాని లేని ఆస్తులను లేదా అవసరమైన వాటిని తీసుకోవడానికి అవకాశమిస్తున్న మాట నిజం. ఇందుకు భిన్నంగా ప్రయివేటు ఆస్తికి 19వ అధికరణం రక్షణనిస్తుంది. ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ యుగంలో ఇవన్నీ తెరవెనక్కు పోయిన మాట నిజమే గాని మౌలికంగా ఆ భావన తప్పు కాదు.రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి సందర్భాలో ఈ రెంటికీ మధ్యనే చర్చ జరిగింది.

ఎందుకీ ప్రచారాలు?కోర్టులేమన్నాయి?

కమ్యూనిస్టు ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్నప్పుడు దాన్ని దెబ్బతీయడం కోసం ఆస్తులు లాగేసుకుంటారని పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి ప్రగతినిరోధక శక్తులు. ఇందిరాగాంధీ కాస్త భూసంస్కరణలంటూ హడావుడి చేసిన సమయంలోనూ వీరంతా ఇదే విధంగా గగ్గోలు పెట్టారు. వాస్తవానికి ఇప్పుడున్న అంతర్జాతీయ పరిస్థితిలో ప్రజల ఆస్తులు ప్రభుత్వాలే ప్రయివేటుపరం చేయడం పరిపాటిగా మారింది. మోడీ హయాంలోనే పెట్టుబడుల ఉపసంహరణ మంత్రంగా మారింది. ఇదే విశాఖ ఉక్కు వరకూ పాకింది.దానిపై ప్రజాందోళనకు కేంద్రం స్పందించడం లేదు కూడా.ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులు ప్రయివేటుపరం చేయడంలో ముందున్న మోడీ వ్యక్తిగత ఆస్తులకేదో ముప్పు దాపురిస్తుందని భయపెట్టడం వంచనా శిల్పం మాత్రమే! హిందూ, ముస్లిం తేడా లేకుండా మిగిలిన వారిని కూడా హడలగొట్టడంలో ఆయన ఆలోచన ఏమిటో వేరే చెప్పనక్కరలేదు. ఆసక్తికరం ఏమంటే ఈ సమయంలోనే సిజెఐ చంద్రచూడ్ నాయకత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సమస్య చేపట్టింది. ముంబాయి ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్ ఎప్పుడో వేసిన ఒక పిటిషన్‌ను దుమ్ముదులిపి తీసింది. ప్రజా ప్రయోజనాల కోసం ప్రయివేటు ఆస్తిని తీసుకోవడం ఆదేశిక సూత్రాల్లోని 39(బి) సారాంశం. ధర్మా సనంలోని జస్టిస్ నాగరత్న దీనిపై కీలక వ్యాఖ్యలే చేశారు. సరళీకరణ యుగంలో ప్రయివేటీకరణకు ఇది విరుద్ధం కదా అని అడిగారు. తాను మార్క్సిస్టుల తరహాలో ఆస్తి పంపిణీ గురించి చెప్పడం లేదనీ, అయితే ఈ అంశానికి ప్రాధాన్యత ఉంటుందని ఆయనన్నారు. దీనిపై ఇది చివరకు ఏ దిశలో పయనించేది ఓపిగ్గా వేచి చూడవలసిందే. కానీ మోడీ మాత్రం ఈ లోగానే ఏదో జరిగిపోతుందనీ అందరి ఆస్తిపోతుందని గగ్గోలు పెడు తున్నారు. శ్యాంపిట్రోడా ఇతర విడియోలు కూడా తవ్వితీస్తున్నారు. ఇంతా చేసి పిట్రోడా ఇప్పుడేమీ కాంగ్రెస్‌తో లేరు. అసలు క్రియాశీల రాజకీయవేత్తా కాదు. అయినా బీజేపీకి జనాన్ని కంగారుపెట్టే ఏదో అంశం కావాలి కదా.

సకలవర్గాల్లో ఆందోళన

ఆస్తికవాదమంతా తమదేనని మత రాజకీయాలు నడిపే బీజేపీ ఆస్తి విషయాలవైపు రావడం యాదృచ్ఛికమేమీ కాదు,అంతెందుకు? ముస్లింలకు ఆస్తి ఇస్తారంటూ మొదటిరోజు చెప్పిన మోడీ దానిపై విమర్శలు వచ్చాక కూడా మార్చుకోకపోగా హనుమాన్ జయంతి రోజున హనుమాన్ చాలీసా చదవనివ్వడం లేదని కొత్త ఆరోపణ చేశారు. ఇక్కడో విశేషం ఉంది. నరేంద్రమోడీని 'నమో' అంటుంటారు భక్తులు. నిజానికి నమో నమ:శివాయ అనేది శివభక్తులు వాడేది. కానీ కాశీలో పోటీచేసి గెలిచిన మోడీకే ఆ విశేషం తగిలించేశారు. అలాగే హనుమాన్ చాలీసా తరహాలో మోడీ చాలీసా కూడా రచించారు! ఆయన వ్యక్తి ఆరాధాన అంత ఎత్తుకు తీసుకుపోవడం సంఘ పరివార్ వ్యూహంలో భాగమే. అయితే రానురాను ఈ ప్రభ మసకబారిందని వారు గ్రహించక తప్పలేదు. మరే సమస్య లేనట్టు మోడీ పేరే ఊపేస్తుందన్న భావం కరిగిపోయింది.మతాన్ని రాజ కీయాలను కలిపే పాత పాచికలూ పారడం లేదు.స్థానిక నాయకులెవరైనా జాతీయంగా మోడీ సరిపోతాడన్న ప్రచారం కర్నాటక నుంచి చాలా చోట్ల వీగిపోయింది.అనేక అంశాలలో కేంద్ర నిరంకుశత్వం వారి గడపలను తాకింది. ఈ సమయంలో మోడీ సభలకు చిట్కాలకు అసలు స్పందన తగ్గిపోతున్నది. వివిధ పార్టీల కీలక నాయకులను అసలు బీజేపీలోనే స్థానికంగా పట్టు కలిగిన నేతలను కూడా తోసిరాజన్న మోడీ ధోరణిని వారు ఆమోదించలేక పోతున్నారు. చాలా సర్వేలలో సంకేతాలు వచ్చినట్టు నిరుద్యోగం, ధరల పెరుగుదల, దారిద్ర్యం, వంటివి వారిని ఎంతగానో కలవరపరుస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇచ్చిన హామీలు బుట్టదాఖలు చేశారు. మీడియా, విద్యాలయాలు, మేధావి వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవ్యవస్థ, కవులు, రచయితలు ఆఖరుకు సినిమా రంగం కూడా మోడీ హయాంలో ముడిరిపోయిన ఏకపక్ష ఆధిపత్యానికి గురికాక తప్పలేదు.మతం రాజకీయ సేవలో మతాన్ని వాడు కోవడం కోసం మోడీ మతాచార్య పాత్రనూ తనే లాగేసుకోవడంతో అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ ఒక వివాదంగా మారింది.ఇక ఆరుగాలం శ్రమపడే రైతుల ఆగ్రహావేదనలు ఆందోళనగా ప్రజ్వరిల్లి దేశాన్ని



మరే సమస్య లేనట్టు మోడీ పేరే ఊపేస్తుందన్న భావం కరిగిపోయింది.మతాన్ని రాజ కీయాలను కలిపే పాత పాచికలూ పారడం లేదు.స్థానిక నాయకులెవరైనా జాతీయంగా మోడీ సరిపోతాడన్న ప్రచారం కర్నాటక నుంచి చాలా చోట్ల వీగిపోయింది.అనేక అంశాలలో కేంద్ర నిరంకుశత్వం వారి గడపలను తాకింది. ఈ సమయంలో మోడీ సభలకు చిట్కాలకు అసలు స్పందన తగ్గిపోతున్నది. వివిధ పార్టీల కీలక నాయకులను అసలు బీజేపీలోనే స్థానికంగా పట్టు కలిగిన నేతలను కూడా తోసిరాజన్న మోడీ ధోరణిని వారు ఆమోదించలేకపోతున్నారు.చాలా సర్వేలలో సంకేతాలు వచ్చినట్టు నిరుద్యోగం, ధరల పెరుగుదల,దారిద్ర్యం,వంటివి వారిని ఎంతగానో కలవరపరుస్తున్నాయి.

ప్రతిష్టంభనకు గురిచేశాయి. ఈ సమయంలో కాశ్మీర్370, సరిహద్దులలో ఉద్రిక్తతలు సర్జికల్ స్ట్రయిక్స్ వంటివే ఊపునిచ్చే వాతావరణం మారుతున్నది.మోడీని త్రీడీలో చూపిన ప్రచార పొర కూడా కరిగిపోతున్న దశ. అన్నిచోట్లా అన్ని సందర్భాల్లో అన్ని వేదికల్లో ఆయనే ప్రత్యక్షమై ప్రబోధకుడుగా ప్రభవించడం ప్రజలు ఆమోదించడం బాగా తగ్గింది.

బీజేపీలోనూ సంప్రదాయ నాయకత్వం శ్రేణులు ఎదురుతిరగడం మొదలుపెట్టారు. ఏపీ, తెలంగాణలోనే బీజేపీ శిబిరాలు గమనిస్తే వాస్తవం తెలుస్తున్నది.ఆ పార్టీ పెద్ద శక్తిగా లేని చోట్లనే ఇలా ఉంటే ఒక పునాది గల చోట్ల నాయకులు సీనియర్ కార్యకర్తలు అభిమానులు ఎలా స్పందిస్తారో తేలిగ్గా వూహించవచ్చు. రెండుసార్లు, మూడుసార్లు ముఖ్యమంత్రులైన వారితో సహ బడిపిల్లల్లా బందిఖానాలకు పంపిస్తుంటే ఎన్నుకున్న ప్రజల్లోనూ ప్రతికూలత రావడం సహజం. ఇక ఆయన్ను ఆశ్రయించుకున్న వర్గాలేమో అదానీ అయినా, రామదేవ్ బాబా అయినా రకరకాలుగా దొరికిపోతున్న దశ. మోడీపై మోహం మొత్తడమే గాక నిరాసక్తత, నిరసన కూడా పెరగడానికి ఇవన్నీ కారణమైనాయి.

చంద్రబాబు వింత లెక్కలు

విచిత్రమేమంటే ఇలాటి దశలోనే ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన పవన్ కళ్యాణ్ వెంటబడి మరీ ఎన్డీయేతో పొత్తు కుదుర్చుకున్నారు. అది ఎంత అస్తవ్యస్తంగా నడుస్తున్నదీ అనుదినం చూస్తున్నాం. ఆ పార్టీ కీలకనేతలే కలసిరావడం లేదంటే అదేదో రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిపైన కోపమే కాదు, మోడీపైనా నిరసనే. కాకుంటే ఈ సమయంలోనూ మోడీని దార్శనికుడుగా పొగడ్డం చంద్రబాబుకే చెల్లింది. తాజాగా ఇంటర్వ్యూలో ఆర్నాబ్ గోస్వామి మోడీతో ఎందుకు పొత్తుపెట్టుకున్నారని అడిగినప్పుడు దేశ ఉజ్వల భవిష్యత్తు కోసమని ఆయన జవాబివ్వడం నవ్వు తెప్పిస్తున్నది.

బీజేపీతో పొత్తు టీడీపీకి నష్టమని ఆ పార్టీవారే భయపడుతుంటే ముఖ్యమంత్రి జగన్‌ను ఓడించడానికి అవసరమైందని చంద్రబాబు సమర్థించుకున్నారు. అంతకంటే కూడా ఎన్నికల ఫలితాలపై అంచనా అడిగితే 400 స్థానాలపైన వస్తాయని బాబు చెప్పడం అవాస్తవికతకు పరాకాష్ట. పురంధేశ్వరి కూడా తమ పొత్తు పార్టీలో కొందరికి ఇష్టం లేదని ఇంటర్వ్యూలలో చెప్పడం గమనించగలం. బీజేపీకి పూర్తి మెజార్టీ రాకూడదని కోరుతున్నానని జగన్ పదేపదే అనడంలో ఉద్దేశం స్పష్టమే. స్వంతంగా మెజార్టి రాకున్నా ఇలాంటి వారందిరితో కలసి పాలన చేద్దామన్నది మోడీ వ్యూహం. అందుకే పెద్ద ప్రయోజనం లేదని తెలిసినా టీడీపీతో చేతులు కలిపి వైసీపీతోనూ సాన్నిహిత్యం కొనసాగిస్తున్నారు. బీజేపీ, టీడీపీ నేతలు అవలీలగా అటూ ఇటూ మారి కండువాలు మార్చుకుంటున్నారు. రాజకీయాలకు దూరంగా వున్నామంటూ వచ్చిన చిరంజీవి వంటి మెగాస్టార్లు బీజేపీతో పొత్తు మంచిదని కితాబులిస్తున్నారు.

తెలంగాణలోనూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని శాపనార్తాలు పెడుతూ పరోక్షంగా బీజేపీ ప్రయోజనం నెరవేరుస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నోటా అదే పాట వినిపిస్తున్నది.తెలుగు నేలపై కాషాయ రాజకీయ క్రీడలను ఈ పరిణామాలే స్పష్టం చేస్తాయి. అయితే స్వతహాగా ఆ పార్టీ ఇక్కడేదో దూసుకొస్తుందనేది కల మాత్రమే. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్య నాటకం నడపాలని చూసిన బీజేపీ పథకాలు కూడా వేగంగానే తేలిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనివార్యంగా బీజేపీపైనా తీవ్రంగా స్పందించక తప్పలేదు. ఏపీలో పవన్, చంద్రబాబు పొత్తు పెట్టుకున్నా, తెలంగాణ నేతలు ఊగిసలాడినా వ్యతిరేకత తగ్గకపోవడం పరిస్థితికి ప్రతిబింబమే. ఇప్పుడు బీజేపీకి 300,400 స్థానాల పాట ఎవరూ పాడటం లేదు. కుల,మతాలను, కుటుంబాలను ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాలను ఆందోళనకు గురిచేస్తే తప్ప గట్టెక్కలేమని మోడీనే గుర్తిస్తున్న స్థితి రెండో దశలోనే కనిపిస్తున్నది.ఇందుకు సంబంధించిన సీట్ల వివరాలు గత నేపథ్యాలు కూడా అందుబాటులో వున్నాయి. మతతత్వ ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయకూడదని ప్రజలు కూడా గ్రహిస్తున్నారా? అనే ప్రశ్నకు ఈ పరిణామాలు ఆస్కారమిస్తున్నాయి.దానిపై పోరాటం పెంచడానికి ఇదే సమయమనీ గుర్తుచేస్తున్నాయి. ■

తెలంగాణలోనూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని శాపనార్తాలు పెడుతూ పరోక్షంగా బీజేపీ ప్రయోజనం నెరవేరుస్తున్నారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నోటా అదే పాట వినిపిస్తున్నది.తెలుగు నేలపై కాషాయ రాజకీయ క్రీడలను ఈ పరిణామాలే స్పష్టం చేస్తాయి. అయితే స్వతహాగా ఆ పార్టీ ఇక్కడేదో దూసుకొస్తుందనేది కల మాత్రమే. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్య నాటకం నడపాలని చూసిన బీజేపీ పథకాలు కూడా వేగంగానే తేలిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనివార్యంగా బీజేపీపైనా తీవ్రంగా స్పందించక తప్పలేదు. ఏపీలో పవన్, చంద్రబాబు పొత్తు పెట్టుకున్నా, తెలంగాణ నేతలు ఊగిసలాడినా వ్యతిరేకత తగ్గకపోవడం పరిస్థితికి ప్రతిబింబమే.

బస్తీమే సవాల్

లోక్‌సభ ఎన్నికలు మూడు పార్టీలకు ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారయ్యాయి. బస్తీమే సవాల్ అన్నట్టుగా మారిన ముచ్చట ఎరుకే కదా ! ఉత్తరాన ఆశలు ఆవిరవుతున్న కొద్దీ దక్షిణాదిపై బీజేపీ కన్నేసింది. అందునా తెలంగాణలో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో పడింది. ఇక బీఆర్‌ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారే. కూతురు పోయి జైల్లో ఉండే, ఎంపీ సీట్లకు పోటీచేసేందుకు కూడా కేసీఆర్ పార్టీ అభ్యర్థులు సైతం వెనకడుగు ఏసిరి. ఎన్నికల ఖర్చు, ప్రచారమూ మాదే అంటనే బలవంతంగా కొందరు 'కారు' ఇంటి నుంచి బయటకు తీసిరు. ఇక కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు ప్రెస్టీజ్‌గా మారే. ఎట్టాగైనా సరే ఇక్కడ రెండు డిజిట్ల సీట్లను గెలవాలే, ఢిల్లీలో రాహుల్‌ను ప్రధాన్నిజెయ్యాలే అనే పంతంతో ఉంది. ఈ మూడు పార్టీలు పైసల్ విపరీతంగా ఖర్చుపెట్టబట్టే. అక్కడ మోడీకి అంతా సజావుగా లేకపోగా, ఇక్కడ కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు అడకత్తెరలో పోకచెక్కలా మారింది పరిస్థితి. హత విధీ !

- బి. బసవపున్నయ్య

ప్రచారమెక్కువ... పనితక్కువ!

రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ పనితీరు 'కొండను తవ్వి ఎలుకను పట్టిన' చందంగా ఉంది. డబ్బు, మద్యం తదితర ప్రలోభాల్ని అరికట్టి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపడుతున్నామని పదేపదే చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్టు ఈసీ పనితీరుపై ఎన్ని విమర్శలొచ్చినా కించిత్ పశ్చత్తాపం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి రూ.75 లక్షల నుంచి రూ.95 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉండగా, సగటున రూ.50 కోట్లకు పైగా ఖర్చు చేసేస్తున్నారు. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనూ ఈసీ నిబంధనలు అమలు కావడం లేదు. మద్యం ఏరులై పారుతున్నది. డబ్బు విచ్చలవిడిగా ఖర్చుచేస్తున్నారు. వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ వరకు ఏ ఎన్నికైనా దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా తెలంగాణ రికార్డును సొంతం చేసుకుంటున్నది. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తినే తిండి నుంచి మొదలుకుని సభలు, సమావేశాల వరకు పెట్టే ఖర్చు. నిబంధనలకు మించి ఎక్కువైతే కొరఢా ఝుళిపిస్తామని కండ్లల్లో వత్తులేసుకుని కాపాలా కాస్తున్నా జరిగేది జరుగుతూనే ఉంది. పది రూపా యలు ఖర్చు చేసి పది పైసలు ఈసీకి లెక్క చూపుతున్నారు. 444 బృందాల ఎఫ్ఎస్‌టీ స్క్వాడ్, 460 బృందాల ఎస్ఎస్‌టీ స్క్వాడ్ టీంల ఆధ్వ ర్యంలో 214 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు దాదాపు రూ. 150 కోట్ల నగదు పట్టుకున్నారు. అయితే ఇం దులో ట్విస్ట్ ఏంటంటే పట్టుబడ్డ సొమ్ములో పోటీ చేసే అభ్యర్థులది పది శాతం సొమ్మంటే, తొంభై శాతం సాధారణ ప్రజలది కావడం గమనార్హం. 'ప్రచారమెక్కువ.. పని తక్కువ' అనే పద్ధతిలో ఈసీ పనితీరు ఉందని జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

-ఊరగొండ మల్లేశం

మోడీ 'ఫోబియా'

పెట్టుబడులకు, కట్టుకథలకు పుట్టిన విషపుత్రికలు తెలుగు దినపత్రికలు అన్నారు శ్రీశ్రీ. ఆ రోజుల్లో తెలుగు మీడియా వాస్తవ పరిస్థితులను ఆయన కండ్లకు కట్టారు. కానీ నేడు ఒక్క తెలంగాణే కాదు దేశంలోని మెజార్టీ మీడియా పెట్టుబడులకు, కట్టుకథలకు మానస పుత్రికలుగా తయారయ్యాయి. భారతీయ మీడియా రంగానికి మోడీ ఫోబియా పట్టుకుంది. నిరుద్యోగం, ఆకలి, ద్రవ్యోల్బణం, కుదేలవుతున్న వ్యవసాయరంగం తదితర అనేక సమస్యలను గాలికొదిలేసి అయోధ్య రామమందిరం, సీఏఏ, దేశభక్తి, జాతీయతవాదం పేరిట ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చ గొడుతున్నాయి. మరోసారీ కాషాయ దళాన్ని గద్దెనెక్కించేందుకు వీరుడు, శూరుడు అంటూ మోడీ జపం చేస్తున్నాయి. నిన్నటివరకు ప్రజాస్వామ్యపు నాలుగు స్తంభాల్లో ఒకటిగా మన్ననలందుకున్న మీడియా నేడు ప్రజల దృష్టిలో పలచ నైంది. అబద్దాలను, అసత్యాలను ప్రచారం చేస్తూ మోడీని మార్కెట్ చేస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారు. ఎవరెన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా రాబోయే ఎన్నికల్లో కాషాయ దళపతికి శృంగభంగం తప్పదు.

- కె.నరహరి

దేశంలో దొంగలు పడ్డారు!

"రేఖా; ఏం చేస్తున్నావ్? ఇంట్లోని వస్తువులన్నీ జాగ్రత్తగా చూసుకో. ముఖ్యంగా బంగారం, ఇతర విలువైన వస్తువులు ఎవరికీ కనబడకుండా దాచిపెట్టు!" అన్నాడు సురేష్ ఇంట్లోకి వస్తూనే.

"ఎందుకండీ! అన్నీ దాచిపెట్టమంటున్నారు! ఏదైనా టూర్ ప్లాన్ చేశారా? ఎక్కడికీ?" అన్నది ఉత్సాహంగా రేఖ.

"నీ మొహం! ఈ ఎండల్లో బయటికి వెళ్తే మాడి మసై పోతాం! టూర్ లేదు. గీర్ లేదు!". అన్నాడు సురేష్.

"మరి విలువైన వస్తువులు, బంగారం దాచిపెట్టమంటున్నారు ఎందుకు?" అడిగింది రేఖ.

"అవును బంగారం, విలువైన వస్తువులు ముఖ్యంగా నీ మంగళసూత్రం మరీ జాగ్రత్త!" అన్నాడు.

"నా మంగళ సూత్రానికేమి ధోకా వచ్చిందీ? మీరు గుండ్రాయిలా దిట్టంగా ఉన్నారు కదా!

అసలు విషయం చెప్పకుండా నాన్చుతారెందుకు?" అన్నది విసుగ్గా రేఖ.

"ఏం లేదు! మన రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచింది. రేపు దేశంలో కూడా కాంగ్రెస్సే గెలిస్తే, బంగారం, విలువైన వస్తువులు, మంగళ సూత్రాలను, మన ఆస్తిపాస్తులను కాంగ్రెస్ పార్టీ గుంజుకుని పోతుందని పెద్దాయన చెప్పాడు! అందుకే ముందు జాగ్రత్త పడాలని నేను చెబుతున్నాను!" అన్నాడు సురేష్.

పెద్దగా నవ్వింది రేఖ.

"ఎందుకు నవ్వుతావు? అడిగాడు సురేష్.

"మా అత్తయ్య, మామయ్యలకు మొన్న పెద్ద ఫంక్షన్ చేశాము కదా! ఎందుకో చెప్పండి?" అన్నది రేఖ.

"అదా! మా అమ్మ నాన్నలకు పెళ్ళై 75 ఏండ్లయిందని ఫంక్షన్ చేశాము!" అదీ ఇప్పుడెందుకు? అన్నాడు చిరాగ్గా సురేష్.

"అప్పుడు మీ అమ్మగారి వద్ద ఎంత బంగారం ఉండింది? " అన్నది రేఖ.

"మొత్తం 20 తులాల వరకు ఉండొచ్చు! అయినా మా అమ్మ బతికే ఉంది కదా! అప్పుడే నీ కన్ను బంగారం మీద పడిందా?" అన్నాడు కోపంగా.

"నా కన్ను పడిందా లేదా తర్వాత చెబుతాను! మన పెండ్లై ఎన్నేండ్లయిందీ?" అడిగింది రేఖ.

"20 ఏండ్లు అయ్యింది! ఇప్పుడవన్నీ అవసరమా?" అన్నాడు సురేష్.

"అవసరమనే అడుగుతున్నాను! పెండ్లిలో మా అమ్మవాళ్లు నాకు ఎంత బంగారం పెట్టారు! ఇప్పుడు బంగారం ఎక్కడుంది?" అడిగింది రేఖ.

"ఓ భారీగా బంగారం పెట్టార్లే! కిందా, మీదా పడి 20 తులాలు పెట్టారు! ఆ బంగారం నేనేమీ అమ్ముకోలేదు. మొన్న బిట్టుగాడి మెడికల్ సీటు కోసం ముత్తూట్ ఫైనాన్స్‌లో పెట్టి గోల్డ్‌లోన్ తీసుకున్నాం! నీవే సంతకం పెట్టావ్ కదా!" అన్నాడు సురేష్ కోపంగా.

రేఖ చిన్నగా నవ్వింది.

"ఎందుకు నవ్వుతావ్!" అన్నాడు చిరాకుగా సురేష్.

"నవ్వకేం చేయమంటారు! 75 ఏండ్ల కిందటి బంగారం మీ అమ్మగారి వద్ద భద్రంగా ఉంది. 20 ఏండ్ల కిందటి నా బంగారం ఆరు నెల్ల కిందనే తనఖా పెట్టము! దీన్ని బట్టి మీకేమి అర్థమైంది?" అన్నది రేఖ.

ఏమీ అర్థం కానట్టు చూశాడు సురేష్.

"మీకు అర్థం కాదులెండి! ఎందుకంటే మీ అమ్మానాన్న మాటలకంటే ఢిల్లీలో ఉన్న పెద్దాయన మాటే మీకు శాసనం! దేశంలో ఎవరు పాలించినా బంగారం కుదువ పెట్టాల్సిన అవసరం మీ అమ్మ గారికి రాలేదు! పైగా మిమ్మల్ని బాగా చదివించి, ఉద్యోగాలిప్పించి, మీకు పెండ్లి కూడా చేశారు. అయినా ఆమె బంగారం ఆమె వద్దే ఉంది! కాని మనిద్దరం సంపాదిస్తున్నాం అయినా బిట్టుగాడి మెడికల్ సీటు కోసం నా బంగారం కుదువ పెట్టాం! అదే సబ్‌కా వికాస్ జరిగి అమృత్ కాల్ వచ్చిన తర్వాత. ఇదంతా మీ పెద్దాయన పాలనలోనే. మనకు అర్థం కావల్సిన విషయమేమిటంటే, బంగారానికి, విలువైన ఆస్తి పాస్తులకు, ఇంకా సరిగ్గా చెప్పాలంటే, అన్నింటికన్నా విలువైన మనుషుల ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. మీ పెద్దాయన పాలనలోనే". అన్నది రేఖ.

"బేటీ బచావ్!" అన్నాడు పెద్దాయన, మనుషులకు ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాడు తెలుసా?" అన్నాడు సురేష్.

"మరీ మణిపూర్‌లో అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించింది ఎవర్నీ? వారు బేటీలు కాదా? లేక మణిపూర్ అనే రాష్ట్రంలో భారత్‌లో లేదా?" అన్నది రేఖ.

"అన్నింటికీ మణిపూర్ పేరు చెపుతారేం?" ఉక్రోషంగా అన్నాడు సురేష్.

"అవును మణిపూర్ గురించే చెబుతాం! ఎందుకంటే అక్కడ జరిగింది మామూలు సంఘటన కాదు! నాగరిక సమాజం సిగ్గుతో తలనరుక్కోవాల్సినంత ఘోరమైన సంఘటన. ఇలాంటి సంఘటన మత తత్వదేశాలైన, పాకిస్థాన, అఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో కూడా జరగలేదు! అయినా మీకు, మీ పెద్దాయనకు ఇది సిగ్గుపడాల్సిన విషయంగా కన్పించదు!" అన్నది రేఖ.

"మణిపూర్ కాకుండా మరొక్కటి చెప్పు!" అన్నాడు సురేష్ బింకంగా

"పుల్వామా సంఘటన మీ పెద్దాయన పాలనలోనే జరిగింది కదా! దాదాపు 33 మంది సైనికులు. హెలికాప్టర్ అందచేయని కారణంగా చనిపోయారు. మీ పెద్దాయన కారణంగా వారి భార్యల మంగళసూత్రాలు తెగిపోయాయి



కదా! ఏడాది కాలం నిరంకుశ రైతు చట్టాలకు వ్యతిరేకంగా పోరాడు తున్న రైతులను పొట్టన బెట్టుకున్నారు కదా! అపుడు రైతుల భార్యలకు మంగళ సూత్రాలుంటాయని గుర్తుకు రాలేదా! లక్షలాది మంది, వైద్య సదుపాయం లేక కోవిడ్‌లో మరణించినపుడు వారి కుటుంబ సభ్యుల మంగళ సూత్రాలేమయ్యాయో ఆలోచించారా?" అన్నది రేఖ.

సురేష్‌కి ఏం మాట్లాడాలో తోచలేదు!

"ప్రజల ఆస్తిపాస్తులు పంచిపెట్టడం గురించి మీరేనా మాట్లాడేది! సహజ వనరులు ఈ దేశ ప్రజలందరి సొత్తు. అలాంటి సొత్తులైన స్పెక్ట్రమ్‌ను ఆంటోనీకి, బొగ్గుగనులు, నౌకాశ్రయాలు ఆదానికీ టోకున పంచి పెట్టే మీ పెద్దాయన ఇలా మాట్లాడొచ్చా? ఈ దేశంలోని అన్ని సంపదలను ఆదానీకి టోకున పంచిపెడుతున్న దేశ ప్రజలకు తెలియదని, అనుకుంటున్నారా?" అడిగింది రేఖ.

సురేష్ తలదించుకున్నాడు.

"దేశ ప్రజల ఆస్తిని అప్పనంగా పంచిపెట్టడమే కాదు, దేశ ప్రజలు బ్యాంకులో జమ చేసుకున్న కష్టార్జితాన్ని, అప్పుల కింద ఆదానీకి, అంబానీకి, మాల్యాకు మంజూరు చేసి, ఆ తర్వాత ఆ అప్పులను రద్దు చేస్తున్నాడు మీ పెద్దాయన! ఇదంతా గత పదేండ్లలో రూ.15 లక్షల కోట్లు రద్దు చేసిన అప్పు! ఇది దోపిడీ చేసి ఆదానీ, అంబానీలకు పంచి పెట్టడం కాదా! ఇదంతా చేసింది మీ పెద్దాయన కానీ ఆయనే ఎదుటి వారిని దొంగలని అంటున్నాడు! దొంగే, దొంగా! దొంగా అని అరవటమంటే ఇదే!" అన్నది రేఖ.

సురేష్‌కి నోటి మాట రావటం లేదు.

"గత పదేండ్లలో మీ పెద్దాయన తెచ్చిన అప్పు రూ.100 లక్షల కోట్లు. ఇంత అప్పు తెచ్చి ఒక్క భారీ పరిశ్రమ పెట్టారా? ఒక్క డ్యాం కట్టారా? ఒక్క యూనివర్సిటీ నిర్మించారా? లేదు కదా! మరేం చేశారు? అంటే అంత డబ్బును ఏదో రూపంలో పంచి పెట్టినట్లేగా! ఎవరికి పంచిపెట్టారు? మనిద్దరి అకౌంట్లలోకి రూ.15 లక్షలు కాదు గదా 15 పైసలు కూడా రాలేదు! మనకే కాదు దేశంలో ఎవ్వరి అకౌంట్లలో పైసలు పడలేదు!కాని పదేండ్ల కింద ఎక్కడో ఉన్న ఆదానీ, అంబానీలు ప్రపంచ కుబేరులలో మూడో స్థానంలో ఒకరు, ఐదవ స్థానంలో మరొకరు నిలిచారు! అంటే ఏమిటీ మన దేశ సహజ వన రులు, బయట తెచ్చిన లక్షల కోట్ల అప్పులు, మన గోళ్లూడ గొట్టి వసూలు చేసిన జీఎస్టీ పన్ను, ఆదా యపన్ను ఇవన్నీ మీ పెద్దాయన దోచుకుని అదానీ, అంబానీలకు, పంచిపెడు తున్నారు!" అన్నది రేఖ.

"అవును! నిజమే గత పదేండ్ల నుండే దేశంలో దొంగలు పడ్డారు"! అన్నాడు సురేష్.

- ఉషాకిరణ్.

నజర్



వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి

- పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికోద్యమాలు : పూలే అంబేద్కర్ జన జాతర సదస్సులో వక్తలు

నవతెలంగాణ-జనగామ


దళిత, గిరిజన, బలహీనవర్గాలకు రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన హక్కులను కాలరాస్తున్న మతోన్మాద బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని వక్తలు అన్నారు. పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్‌లో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ జనజాతర జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యమన్నారు. మనుస్మృతి వారసురాలు బీజేపీని ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో దేశాన్ని అట్టడుగుకు చేర్చిన బీజేపీ విధానాలు.. దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు లేకుండా చేయాలని యోచిస్తుందని, తద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికి ప్రమాదగంటికలు మోగుతాయని, మనుస్మృతి చాందస భావాలను దేశంలో పెంచి పోషిస్తూ రాజ్యాంగ రద్దుకు కుట్ర చేస్తుందని చెప్పారు. బీజేపీ 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని కర్నాటక బీజేపీ చెప్పడాన్ని సామాజిక శక్తులు గుర్తుపెట్టుకోవాలన్నారు.

విద్యా, ఉపాధి, వైద్యం వంటి ప్రజల మౌలిక అవసరాలను వదిలేసి.. మత ఉద్రిక్తతలు, అభద్రతల చుట్టూ దేశాన్ని నడిపిస్తుందన్నారు. బీసీ ప్రధాని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పేదల నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకుంటే తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.వెంకటమల్లయ్య, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి మదార్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు యాదగిరి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, సీఐటీయూ, సామాజిక సంఘాల, వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కారుకు గుడ్ బై తప్పదా...!!

- ముహూర్తం ఫిక్స్.. 30న కాంగ్రెస్‌లోకి గుత్తా...?

నవతెలంగాణ-నల్లగొండటౌన్



శాసనమండలి మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆ పార్టీపైన, కేసీఆర్‌పైన ఆయన చేసిన వ్యాఖ్యలు అందుకు బలం చేకూర్చుతున్నాయి. కొడుక్కు టికెట్ రాకపోవడం.. తనయుడి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారనున్నట్టు తెలుస్తోంది. కొన్నాళ్లుగా మాజీ సీఎం కేసీఆర్ పట్ల గుత్తా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే కేసీఆర్ కోటరీ వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినట్టు సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. తనకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలు, నేతల సహాయ నిరాకరణతోనే తన కొడుకు అమిత్ రెడ్డి పోటీ నుంచి తప్పుకున్నట్టు చెప్పారు. మరోవైపు కొడుకు అమిత్ రెడ్డి వరంగల్ నేత, రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డితో భేటీ అయిన విషయం కేసీఆర్ దృష్టికి వెళ్లినట్టు సమాచారం. అప్పటినుంచి గుత్తాను కేసీఆర్ పూర్తిగా దూరం పెట్టేశారని తెలిసింది. కొడుక్కి కాంగ్రెస్ నుంచి టికెట్ వచ్చుంటే గుత్తా కూడా ఈపాటికే ఆ పార్టీలోకి వెళ్లిపోయేవారని బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కేసీఆర్‌ను ఉద్దేశించి సుఖేందర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.


30న కాంగ్రెస్‌లోకి గుత్తా...?

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితోపాటు మరి కొందరు ముఖ్య నేతలు బీఆర్ఎస్‌కు గుడ్ బాయ్ చెప్పనున్నారు. వారంతా మంచి ముహూర్తం చూసుకొని కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. ఈనెల 30న హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం ఫిక్స్ అయిందని సమాచారం. ఇప్పటికే ఆయనతో సన్నిహితంగా ఉండే ఎమ్మెల్సీలతో మంతనాలు జరిపి, అందరూ మూకుమ్మడిగా చేరే ప్లాన్ చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారపర్వం కీలక దశకు చేరుకునే సమయంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొని ఆ పార్టీకి షాక్ ఇవ్వనున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. గుత్తాతో పాటు ఆయన తనయుడు అమిత్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, కీలక నేతలతో హస్తం గూటికి చేరనున్నారు. తనయుడి రాజకీయ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ బాట పడుతున్నారనే చర్చ జరుగుతోంది. ఈనెల 30న సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం.

గెలుపెవరిదో..?

ఆదిలాబాద్ లోక్‌సభ సమరం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడం.. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామపత్రాలకు ఆమోదం లభించడంతో ప్రచార పర్వంపై మరింత దూకుడు పెంచుతున్నాయి. పల్లె, పట్టణాల్లో ప్రచారం హోరెత్తుతోంది. 16ఏండ్లుగా విజయం దక్కని ఈ స్థానంలో పాగా వేయాలని కాంగ్రెస్ భావిస్తుండగా.. గెలిచి పట్టు నిలుపుకోవాలని బీఆర్ఎస్ యత్నిస్తోంది. ఇక సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీజేపీ ఆరాటపడుతుతోంది.

- పాగా వేయాలని కాంగ్రెస్.. • పోగొట్టుకున్న చోటే రాబట్టుకోవాలని బీఆర్ఎస్
- సిట్టింగ్ స్థానం నిలుపుకొనేందుకు బీజేపీ యత్నం
- విజయమే లక్ష్యంగా దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు
- రసవత్తరంగా ఆదిలాబాద్ లోక్‌సభ సమరం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు హోరాహోరీ తలపడుతున్నాయి. నెల రోజుల ముందు నుంచే ప్రచారం ప్రారంభమైనా.. నామినేషన్ల క్రతువు పూర్తికావడంతో మరింత ముమ్మరమవుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ తరపున ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ నిర్వహించగా.. అంతకుముందు బీఆర్ఎస్ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తాజాగా బీజేపీ తరపున మే 1న కాగజ్‌నగర్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అగ్రనేతల పర్యటనలతో వేడెక్కిన ఎన్నికల సమరం.. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో మరింత పదునెక్కుతోంది. ఒకరిపై ఒకరు విమర్శల జడివాన కురిపించుకోగా.. అభ్యర్థుల గుణగణాలపైనా ఆరోపణాస్త్రాలు సంధించుకోవడం ఆసక్తికరంగా మారుతోంది.

విజయమే లక్ష్యంగా పావులు..!

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు సమాయత్తమవుతున్నాయి. గత చరిత్రను పక్కన పెడితే.. తెలంగాణ ఉద్యమకాలంలో 2008లో లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో గెలవని కాంగ్రెస్ ఈ సారి ఎలాగైనా విజయం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. ఉపాధ్యాయురాలు, ఆదివాసీ హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణను ఆ పార్టీ నుంచి బరిలో దింపింది. తొలిసారి మహిళకు ఆ పార్టీ టికెట్ కేటాయించడమే కాకుండా గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు గెలుపు కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. ఆయా నియోజక వర్గాలకు చెందిన ఇతర పార్టీల కీలక నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల్లో సానుకూల స్పందన వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటంతో లోక్‌సభ స్థానాన్ని సైతం చేజిక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో మరింత పట్టు సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

2014లో ఈ స్థానంలో గెలిచిన బీఆర్ఎస్ ఆ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. ఆ సమయంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం కోల్పోవడం ఆ పార్టీకి నిరాశను మిగిల్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీ ఘోర ఓటమి పొందినా.. లోక్‌సభ పరిధిలో ఓట్లు మాత్రం ఇతర పార్టీల కంటే అధికంగానే సాధించింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును బరిలో దింపింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉమ్మడి జిల్లాలో తిరుగులేని శక్తిగా ఉన్న గులాబీ పార్టీ.. ఆ తర్వాత డీలా పడింది. కోల్పోయిన చోటనే తిరిగి రాబట్టుకోవాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టునిలుపుకోవాలని భావిస్తోంది.

ఇక 2019 ఎన్నికల్లో గెలిచిన బీజేపీ మరోసారి విజయం సాధించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. సిట్టింగ్ ఎంపీగా ఉన్న సోయం బాపురావును కాదని బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎంపీ గోడం నగేష్‌కు టికెట్ కేటాయించింది. ఈ లోక్‌సభ పరిధిలో ఈ పార్టీకి తొలిసారి నలుగురు ఎమ్మెల్యేలు ఉండటం విజయానికి కలిసి వస్తుందని నేతలు విశ్వసిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు పల్లె, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థి తరపున ప్రచారానికి అగ్రనేతలు కూడా జిల్లాకు రానున్నట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్టు సమాచారం. ప్రధాన పార్టీలతో పాటు బీఎస్పీ, డీఎస్పీ కూడా గణనీయ సంఖ్యలో ఓట్లను సాధించాలని భావిస్తున్నాయి.

నేతన్నలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు



- ఉపాధి కల్పించి ఆత్మహత్యలను నివారించాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ప్రభుత్వం జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టాలి
- సంక్షోభం తీవ్రరూపం దాల్చక ముందే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్
- నేత కార్మిక కుటుంబాలకు పరామర్శ
- బాధితులతో కలిసి అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను విస్మరించడంతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి, ఉపాధి లేక కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఐదుగురు నేత కార్మిక కుటుంబాలతో కలిసి తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలను నివారించాలని, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నాలుగు నెలల నుంచి సంక్షోభం ఏర్పడిందన్నారు. కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఐదుగురు కార్మికులు ప్రాణం తీసుకోవడం బాధాకరమని అన్నారు. పదేండ్లు పరిపాలనలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ నేతన్నలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శవ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐదేండ్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా ఉన్న బండి సంజయ్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఏం చేశారని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకపోగా దీక్ష చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. 15ఏండ్లు స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నేతన్నల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపెట్టకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల సమస్యలపై ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సమస్యలన్నీ పరిష్కరించి మరో ఆత్మహత్య జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10శాతం యారన్ సబ్సిడీ రూ.18 కోట్లను వెంటనే అందించాలని, లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తంగళ్ళపల్లి ఇందిరానగర్‌లో నేత కార్మికుడు అంకారపు మల్లేశం కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీప దాస్ మున్షి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి మాట్లాడారు. నేతన్నల ఆత్మహత్యలు, ఉపాధి తదితర సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్దాస్ గణేష్, సూరం పద్మ, జవ్వాజి విమల, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, కుడిక్యాల కనకయ్య, కూచన శంకర్, కంది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఇండియా ఎప్పటికీ సెక్యులర్ దేశమే..

- మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



భారత రాజ్యాంగం ముందు మత రాజకీయాల మనుగడ అసాధ్యమని, ఈ దేశం ఎప్పుడూ సెక్యులర్ దేశమేనని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈద్ మిలాప్ సందర్భంగా శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియం న్యూస్ పేపర్స్, మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు అధ్యక్షతన 'ఎన్నికలు- లౌకికవాదం' అనే అంశంపై చర్చాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనుధర్మశాస్త్ర వ్యాప్తికి కొందరు ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. నేడూ కొందరు నాయకులు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతపరమైన రాజకీయాలు భారతదేశంలో ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవని చెప్పారు. మతం ఆధారంగా నడిచే దేశాలు అధోగతి పాలయ్యాయని తెలిపారు. భారతదేశం పూర్తిగా లౌకికవాద దేశమని, ఇక్కడ అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మెన్ ఘంటా చక్రపాణి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మిలిటెంట్ల దాడి..

- ఇద్దరు జవాన్లు మృతి

మణిపూర్ : మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లా నారసేన ప్రాంతంలో భద్రతా బలగాలపై సాయుధ మిలిటెంట్లు దాడి చేశారు. శనివారం తెల్లవారు జామున సీఆర్‌పీఎఫ్ 128వ బెటాలియన్ పర్యవేక్షణలో ఉన్న సెక్యూరిటీ ఔట్ పోస్టుపై బాంబు దాడి చేశారు. ఈ దాడిలో సీఆర్‌పీఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎన్ సర్కార్, హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీ మరణించారని, ఇన్‌స్పెక్టర్ జాదవ్ దాస్, కానిస్టేబుల్ ఆఫ్తాబ్ హుస్సేన్‌లకు గాయాలయ్యాయని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

పాపను దత్తత తీసుకున్న పశ్చిమబెంగాల్ దంపతులు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సిద్దిపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 6 నెలల పాపను పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన దంపతులు శనివారం దత్తత తీసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలో గల శిశు గృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులూ ఉండవని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.సావిత్రి, బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజు, శిశు గృహ మేనేజర్ ఝాన్సి పాల్గొన్నారు.

268 మంది నామినేషన్ల తిరస్కరణ

అత్యధికంగా మల్కాజిగిరిలో 77, మెదక్‌లో ఒకరు

పరిశీలన అనంతరం బరిలో 625 మంది అభ్యర్థులు
29న ఉపసంహరణల అనంతరం తుది జాబితా వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నామినేషన్ల పరిశీలన అనంతరం లోకసభ బరిలో మిగిలిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. మొత్తం 17 పార్లమెంట్ నియోజక వర్గాల్లో 893 మంది అభ్యర్థులు 1,488 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. 268 మంది అభ్యర్థులతో పాటు 428 నామినేషన్ సెట్లను వివిధ కారణాలతో ఎన్నికల అధికారులు తిరస్కరించారు. పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థులకు చెందిన 1,060 నామినేషన్ సెట్లను అనుమతించారు. కాగా రాష్ట్రంలో అత్యధికంగా మల్కాజిగిరి నియోజక వర్గంలో 114 మంది అభ్యర్థులు 177 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, 77 మంది అభ్యర్థులతో పాటు 115 నామినేషన్ సెట్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. అత్యల్పంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకే ఒక్క నామినేషన్ తిరస్కరకు గురికాగా బరిలో 53 మంది మిగిలారు. కాగా అదిలాబాద్ లోక్‌సభ స్థానంలో అత్యల్పంగా 23 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 10 మంది నామినేషన్లు రిజెక్టయ్యాయి. ఈ స్థానం నుంచి రాష్ట్రంలోనే అతి తక్కువగా 13 మంది మాత్రమే బరిలో మిగిలారు. ఉపసంహరణ గడువైన ఈ నెల 29 తర్వాత పోటీలో నిలవబోయే తుది అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించనుంది.

క్రసం	నియోజకవర్గం నామినేషన్లు	దాఖలైన నామినేషన్లు	తిరస్కరించిన నామినేషన్లు	ఆమోదించిన నామినేషన్లు	నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల సంఖ్య	తిరస్కరణకు గురైన అభ్యర్థుల సంఖ్య	ప్రస్తుతం బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య
1	అదిలాబాద్	42	15	27	23	10	13
2	మహబూబాబాద్	56	11	45	30	5	25
3	వరంగల్	89	15	74	58	10	48
4	నాగర్ కర్నూల్	53	16	37	34	13	21
5	పెద్దపల్లి	109	24	85	63	14	49
6	కరీంనగర్	94	30	64	53	20	33
7	మెదక్	90	1	89	54	1	53
8	మల్కాజిగిరి	177	115	62	114	77	37
9	సికింద్రాబాద్	75	13	62	57	11	46
10	నిజామాబాద్	90	21	69	42	10	32
11	జహీరాబాద్	68	18	50	40	14	26
12	హైదరాబాద్	85	27	58	57	19	38
13	నల్లగొండ	114	51	63	56	25	31
14	భువనగిరి	114	23	91	61	10	51
15	ఖమ్మం	72	16	56	45	4	41
16	మహబూబ్‌నగర్	72	9	63	42	7	35
17	చేవెళ్ల	88	23	65	64	18	46
	మొత్తం	1,488	428	1,060	893	268	625

ఎస్సీ, ఎస్టీ, బీసీలపై సర్జికల్ స్ట్రైక్

(మొదటిపేజీ తరువాయి)

దళితులు, గిరిజనులు, ఓబీసీలపై సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని తెలిపారు.

దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు

దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు వేగంగా ప్రయాణిస్తున్నదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌పై మోడీ, అమిత్ షా విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో 400 సీట్లు గెలవాలని వికృత రాజకీయ క్రీడకు తెర లేపారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ అమలు చేయాలని చూస్తోందన్నారు. అందుకే 400 సీట్లు కోరుకుంటున్నారని తెలిపారు. 'ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్, యూనిఫామ్ సివిల్ కోడ్, సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్ట్ వంటి వాటిని గత పదేండ్లుగా అమలు చేస్తున్నది' అని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేసి దళితులు, గిరిజనులు, ఓబీసీలను కార్పొరేట్ల ముందు కట్టు బానిసలుగా నిలబెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఆనాటి ఈస్ట్ ఇండియా కంపెనీలా బీజేపీ వ్యవహరిస్తున్నదని తెలిపారు. జనాభా లెక్కిస్తేనే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచే వీలుంటుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయబోమనీ, రిజర్వేషన్లు పెంచుతామంటూ మోడీ, అమిత్‌షా ఎక్కడా మాట్లాడం లేదన్నారు. తమ ఆరోపణలపై ఎక్కడా స్పందించడంలేదన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి మాత్రమే కాదు.. లెఫ్ట్ భావజాలం అని చెప్పుకునే ఈటల కూడా ఈ విషయంపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. వాళ్ల పార్టీ విధానమేంటో వారికి స్పష్టంగా తెలుసనన్నారు. అందుకే వారు మాట్లాడటంలేదన్నారు. తప్పించుకోవాలన్న ఆలోచనే తప్పు.. ఇది తప్పని అమిత్ షా, మోడీతో చెప్పిస్తామంటూ ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు.

కేసీఆర్ టార్గెట్ వంద రోజుల ప్రభుత్వమా? పదేండ్లుగా ప్రజలను దగా చేసిన బీజేపీయా?

కేసీఆర్ టార్గెట్ వంద రోజుల కాంగ్రెస్ ప్రభుత్వమా? పదేండ్లుగా ప్రజలను దగా చేసిన బీజేపీ ప్రభుత్వమా? చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. కేసీఆర్ అసలు ఈ విషయాన్నీ ప్రస్తావించడంలేదన్నారు. అమెరికా నుంచి అమలాపురం వరకు...చంద్ర మండలం నుంచి చింతమడక వరకు కేసీఆర్ అన్నీ మాట్లాడుతున్నారనీ, కానీ బీజేపీ చేసే కుట్ర గురించి మాత్రం మాట్లాడటంలేదని విమర్శించారు. గతంలోనే కేసీఆర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మార్చేయాలన్నారని గుర్తుచేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న బీజేపీ విధానంపై బీఆర్ఎస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తే మీ కార్యాచరణేంటో చెప్పాలని కోరారు. 'వంద రోజుల మా ప్రభుత్వాన్ని దిగిపొమ్మంటూ బస్సుయాత్ర చేస్తున్నావు కదా...రాజ్యాంగాన్ని దెబ్బతీసే మోడీపై నీ కార్యాచరణ ఎక్కడుంది? బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీతో ఒప్పందం చేసుకున్నారా? మల్కాజిగిరిలో బీజేపీ గెలుస్తుందంటూ మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాల్లారెడ్డి చెప్పడం ఇందుకు నిదర్శనం కాదా? నిజంగా బీజేపీతో వైరం ఉంటే మల్లారెడ్డిని పార్టీలో నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదు. బహిరంగంగా ప్రజల ముందు బీజేపీ గెలుస్తుందని చెప్పిన ఎమ్మెల్యేను కేటీఆర్ సమర్థించడం దేనికి సంకేతం?' అని ప్రశ్నించారు.

బీజేపీకి ఐదు సీట్లు బీఆర్ఎస్ తాకట్టు

లోక్‌సభ ఎన్నికల్లో ఐదు పార్లమెంట్ స్థానాలను బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని సీఎం రేవంత్ ఆరోపించారు. గతంలో తనను ఎంపీగా ఓడించేందుకు 31 సమావేశాలు పెట్టిన కేటీఆర్... ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు కేవలం ఒక్క సమావేశం పెట్టారని గుర్తు చేశారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా కేటీఆర్ మాట్లాడలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు వ్యతిరేకంగా ఈటల మాట్లాడటం లేదన్నారు. పైగా భూములు అమ్మకుండా రుణమాఫీ చేయాలంటూ నాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. 'ఏందయ్యా రాజేందర్...నువ్వు ఏం మాట్లాడుతున్నావ్. కేసీఆర్, కేటీఆర్ భూములు అమ్మినప్పుడు రాజేందర్‌కు భూములు గుర్తు రాలేదా? కమిట్‌మెంట్‌తో మేం మాట్లాడుతుంటే, మాపై విమర్శలు చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ చేయొద్దా? కేసీఆర్ చెప్పాలి. అమాయకంగానో, అత్యుత్సాహంతోనో మేడ్చల్ ఎమ్మెల్యే కుండ బద్దలు కొట్టారు. ఇక కేసీఆర్, కేటీఆర్ గుండు పగలగొట్టడమే మిగిలింది. కేసీఆర్‌కు ఇంత అసహనం ఎందుకు.అధికారం లేకపోతే ఊపిరి ఆగిపోతుందా? జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా మాట ఇస్తున్నా... ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతాం. తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా... రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి. వద్దనుకుంటే బీజేపీకి ఓటేయండి' అని విజ్ఞప్తి చేశారు.

చేనేతపై 12శాతం జీఎస్టీ విధించింది బీజేపీనే..





- కేటీఆర్ పద్మశాలీలను రాజకీయంగా వాడుకున్నారు
- నేత కార్మికుడి కుటుంబానికి అండగా ఉందాం.. గత ప్రభుత్వం వల్లే వస్త్ర పరిశ్రమలో సంక్షోభం
- ఎలక్షన్ ముగిసిన తర్వాత కార్మికులకు కొత్త పాలసీ తీసుకొస్తాం : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

నవతెలంగాణ - సిరిసిల్ల

చేనేత గుడ్డపై 12శాతం జీఎస్టీ విధించింది బీజేపీ ప్రభుత్వమేనని, బీజేపీ-బీఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తున్నాయి.. పదేండ్లలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పద్మశాలి కమ్యూనిటీకి ఏమీ చేయలేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. సిరిసిల్ల పట్టణం, తంగళ్లపల్లి మండల కేంద్రంలో నేత కార్మికుల వరుస ఆత్మహత్యల నేపథ్యంలో శనివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దీపాదాస్ మున్షీ మాట్లాడారు. పదేండ్లుగా పని చేయించుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లు చెల్లించకపోవడం వల్ల నేడు నేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఎవరూ అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని చెప్పారు. సిరిసిల్లలో 27వేల పవర్‌లూమ్స్ ఉన్నాయని, చాలా కుటుంబాలు వస్త్ర పరిశ్రమపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నేత కార్మికులకు పనులు కల్పించినా.. సంబంధించిన బిల్లులు చెల్లించలేదని అన్నారు. దీనివల్ల పవర్‌లూమ్స్ పరిశ్రమ కొద్దిరోజులు మూతపడిందన్నారు. రూ.26వేల పవర్‌లూమ్స్ ఉన్న సిరిసిల్లలో నేత కార్మికులకు కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి ప్రణాళికలూ రూపొందించలేదని విమర్శించారు. కేటీఆర్ పద్మశాలీలను కేవలం రాజకీయంగా వాడుకున్నారన్నారు.

బతుకమ్మ చీరల బకాయి బిల్లులు గత బీఆర్ఎస్ సర్కార్ పాపమేనన్నారు. నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కోసం కొత్త పాలసీ తీసుకొస్తుందని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్ శవరాజకీయాలు మానుకుని చేనేత కార్మికులను ఆదుకునేందుకు ముందుకురావాలని హితవు పలికారు.

ఉత్పత్తి పెంపు.. అధిక పని కల్పిస్తాం.. : మంత్రి పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేతన్నల ఆత్మహత్యలు దురదృష్టకరమన్నారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని, ముందు నేతన్నలకు ధైర్యం కల్పించే ప్రయత్నం చేద్దామని అన్నారు. గతంలో నేతన్నలకు ఉన్న రూ.12వేల అంత్యోదయ కార్డులను ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. అవి ఉంటే ఇప్పుడు 35 కిలోల బియ్యం వచ్చేవి కదా అని అన్నారు. జీఓ నంబర్-1 ద్వారా బట్టల ఆర్డర్ ఇవ్వడానికి గతంలో కంటే అదనంగా ఇచ్చేలా తమ పాలసీ ఉంటుందని, ఎన్నికల కోడ్ ఉండటం వల్ల ఆగిపోయిందని, ప్రభుత్వం మంచి పాలసీ తీసుకోవడానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఉత్పత్తి పెంచి కార్మికులకు అధిక పని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, దయచేసి ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. నాలుగు నెలల తమ పాలనలో ఈ ఆత్మహత్యలు జరగలేవని, బీఆర్ఎస్ పాలనలో సరైన విధానాలు లేక పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. యజమాని, ఆసామి, కార్మికులు మూడు అంచెల వ్యవస్థ సిరిసిల్లలో ఉందని, ఇప్పటికే నేత కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, విష్ణు నాథ్ మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



దక్షిణాదినే కాదు..

- ఉత్తరాన కూడా మోడీ ఉత్తరకుమారుడే... బీజేపీకి 400 కాదు.. 230 సీట్లు దాటవు
- బీఆర్ఎస్‌కు 10 నుంచి 12 సీట్లివ్వండి
- ఏపీలో జగన్ గెలవబోతున్నారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణాదినేకాదు.. ఉత్తర భారతంలో కూడా ఈసారి ప్రధాని మోడీ ఉత్తరకుమారుడే కాబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రతీ ఇంటికీ మంచి నీళ్లు, బుల్లెట్ ట్రైన్, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతీ ఒక్కరికి ఇల్లు... ఇలా అనేక హామీలను గుప్పించిన మోడీ, వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయని ప్రధాని.. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను రెట్టింపు చేసిన ఘనుడాయన అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఆవిర్భావం గురించి రకరకాల వ్యాఖ్యలు చేసిన మోడీ... ఆ రకంగా రాష్ట్ర ప్రజలను అవమానించారని వాపోయారు. పరిస్థితి ఇలా ఉంటే... లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయంటూ బీజేపీ నేతలు ఊదరగొడుతున్నారనీ, కానీ ఆ పార్టీ 230 స్థానాలు కూడా దాటబోదని తెలిపారు. ఇక్కడ రాష్ట్రంలో సీఎం రేవంత్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ మోసం పార్ట్-1కు రూపకల్పన చేశారని విమర్శించారు. ఇప్పుడు ఆగస్టులో రైతు రుణమాఫీ, దేవుళ్లపై ఒట్టు అంటూ మోసం పార్ట్-2కి తెర తీశారని దుయ్యబట్టారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేయబోరని అన్నారు. దీంతోపాటు లోక్‌సభ ఎన్నికల తర్వాత 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' కూడా రద్దవుతుందని హెచ్చరించారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ విధానాలను తూర్పారబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్, ప్రధాని మోడీ అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు. సీఎం ఎవరి నాయకత్వంలో పని చేస్తున్నారు..? రాహుల్ గాంధీ నాయకత్వంలోనా..? లేక మోడీ నాయకత్వంలోనా..? అని ప్రశ్నించారు. అదానీతో ఒప్పందాలు, లిక్కర్ కేసు తదితర విషయాల్లో కాంగ్రెస్ అగ్రనేతల వైఖరికి, సీఎం రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఎక్కడా పొంతన లేకుండా పోతోందని విమర్శించారు. రేవంత్‌కు తన సొంత జిల్లాలోని ఎంపీ సీట్లు గెలిపించుకోవటం కూడా కష్టంగా మారిందనీ, అందువల్లే ఆయన అక్కడి బాధ్యతల నుంచి తప్పుకున్నారని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, కౌలు రైతులకూ రైతు భరోసా, విద్యార్థినిలకు స్కూటీలు, నిరుద్యోగ భృతి తదితర హామీల్లో కాంగ్రెస్ ఏ ఒక్కటీ అమలు చేయలేదని చెప్పారు. సీఎం రేవంత్ ఎన్నికలకు ముందు అభయహస్తం, ఆ తర్వాత భస్మాసుర హస్తం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారనీ, అందువల్ల ఇప్పుడు మరోసారి మోసపోవద్దని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి 10 నుంచి 12 సీట్లివ్వాలని ప్రజలను అభ్యర్థించారు. అలా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తామని తెలిపారు.

కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదంటూ కేటీఆర్ ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. బీజేపీని అడ్డుకునే సత్తా, సరుకు ఆ పార్టీకి లేదన్నారు. ప్రాంతీయ పార్టీలే బీజేపీకి అడ్డుకట్ట వేయగలవని తెలిపారు. తమ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో జగన్ గెలవబోతున్నారని చెప్పారు. కాషాయ పార్టీ ధాటికి తట్టుకోలేకే రాహుల్ గాంధీ కేరళకు పారిపోయారని ఎద్దేవా చేశారు. ఇక్కడ సీఎం రేవంత్ కూడా బీజేపీలో చేరబోతున్నారనీ, తాను 20 సార్లు ఈ మాట మాట్లాడినా.. రేవంత్ స్పందించటం లేదని గుర్తు చేశారు. ఈ రకంగా కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై, బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ రెండు పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకునేందుకు వీలుగా డమ్మీ అభ్యర్థులను నిలబెట్టాయని దుయ్యబట్టారు. అందువల్ల చోటా భాయ్ (రేవంత్), బడా భాయ్ (మోడీ) ఇద్దరికీ జనం బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ అభ్యర్థుల విషయంలో తమ పార్టీ సమతూకాన్ని, సామాజిక న్యాయాన్ని పాటించిందని తెలిపారు. కానీ కాంగ్రెస్, బీజేపీలు ఆ పని చేయలేకపోయాయని విమర్శించారు. కేసీఆర్‌తో మొదటి నుంచి కలిసున్న సీనియర్లు, ఉద్యమకాలం నుంచి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నాయకులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీట్లను కేటాయించటం ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశామని అన్నారు.

సీనియర్ నేత కడియం శ్రీహరి బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు చేసిన ద్రోహం మామూలుది కాదని కేటీఆర్ ఈ సందర్భంగా విమర్శించారు. ఆయన చర్యలు వరంగల్ ప్రజల మనసులను సైతం బాధించాయని తెలిపారు. అక్కడ కడియం కావ్య మూడో స్థానానికే పరిమితమవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ అధికారిక చిహ్నంలో కాకతీయ కళాతోరణాన్ని తీసేసిన సీఎం రేవంత్... వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హామీల అమలు విషయంలో తమ నేత హరీశ్‌రావు సవాల్‌కు సీఎం స్పందించాలని కోరారు. రాజకీయ వ్యూహంలో భాగంగానే తమ ఎమ్మెల్యే మల్లారెడ్డి...బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను మునగచెట్టు ఎక్కించారని కేటీఆర్ వెనుకేసుకొచ్చారు. ఆయన మాటల్లోని అంతరార్థం తెలియక చాలా మంది ఆగమైపోతున్నారని చమత్కరించారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్సే గెలవబోతోందని చెప్పారు. కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం పార్టీని వీడారనీ, వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను వీడిన కేకే, రంజిత్‌రెడ్డి పరిస్థితి ఇప్పుడెలా ఉందో అందరికీ తెలుసునని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న గౌరవం ఇప్పుడు బీజేపీలో తనకు దక్కటం లేదంటూ ఈటల అనేక మందితో చెప్పారని తెలిపారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారే అసలైన లీడర్లంటూ వ్యాఖ్యానించారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతామని హెచ్చరించారు.

లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీ నిర్మాణంపై దృష్టి సారిస్తామని కేటీఆర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గతంలో ఎన్టీఆర్ భారతదేశం అనే పార్టీ పెట్టాలని భావించారనీ, ఇప్పుడు ఆయన శిష్యుడు కేసీఆర్ భారత రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు.

క్రికెట్ బెట్టింగ్‌లో రూ.25లక్షలు లాస్

- అప్పులతో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ-సదాశివపేట

క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని.. అప్పులు పెరగడంతో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శనివారం జరిగింది. సదాశివపేట సీఐ మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన చింత వినీత్(25) అప్పులు తెచ్చి క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టేవాడు. ఈ క్రమంలో మొత్తంగా అతడు రూ.25లక్షలు అప్పు తెచ్చి బెట్టింగ్‌లో పెట్టి పోగొట్టుకున్నాడు. తెచ్చిన అప్పులు చెల్లించే దారిలేక వినీత్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తాత చింత వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

గల్ఫ్ నకిలీ ఏజెంట్ ముఠా సభ్యుడి అరెస్ట్

- దేశవ్యాప్తంగా 500 నుంచి 600 మంది బాధితులు
- నకిలీ ఏజెంట్ సంస్థల మాటలతో మోసపోవద్దు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నవి రెండే లైసెన్స్‌డ్ ఏజెంట్ సంస్థలు : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ - సిరిసిల్ల

ఉపాధి ఆశలతో గల్ఫ్‌కు వెళ్లాలనుకునే వారిని మోసగించి తీసుకెళ్లి సైబర్ నేరాలు చేయిస్తున్న నకిలీ ఏజెంట్ ముఠా సభ్యున్ని సిరిసిల్ల పోలీసులు అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా 500 నుంచి 600 మంది బాధితులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. అనధికార గల్ఫ్ ఏజెంట్ సంస్థలతో యువత భవిష్యత్ అంధకారం అవుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం జిల్లా పోలిస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ కార్యాలయానికి నాలుగు రోజుల కిందట సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దూర్ గ్రామానికి చెందిన అతికం లక్ష్మీ వచ్చి.. తన కొడుకు అతికం శివప్రసాద్.. జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామానికి చెందిన కంచర్ల సాయి ప్రసాద్ అనే ఏజెంట్‌కి రూ.1.40 లక్షలు ఇచ్చినట్టు తెలిపిందన్నారు. అతను తన కుమారున్ని ఉపాధి కోసం కంబోడియా దేశానికి పంపించాడని, అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈ విషయమై శివ ప్రసాద్ మొబైల్ నెంబర్ తీసుకొని వాట్సప్ ద్వారా విచారించగా, కాంబోడియాలో చైనీస్ కంపెనీలో శివ ప్రసాద్ పాస్‌పోర్ట్ తీసుకొని సైబర్ నేరాలు చేయిస్తున్నారని, తనలాగే భారత్‌కు చెందిన సుమారు 500 నుంచి 600 మంది బాధితులు ఉన్నట్టు తెలిపినట్టు వివరించారు. వారందరితో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇండియన్ ఫోన్ నంబర్స్ ఇచ్చి లాటరీ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, టాస్క్‌లు ఇచ్చి.. అవి చేస్తే అధికమొత్తంలో డబ్బులు వస్తాయని సైబర్ మోసాలు చేయిస్తున్నారని తెలిపారు.బాధితురాలు అతికం లక్ష్మి పిర్యాదుపై, సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, కంబోడియాలో ఉన్న ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి బాధితుని వివరాలు పంపించామన్నారు. అక్కడి లోకల్ పోలీస్‌ల సహాయంతో రెస్క్యూ చేసి శివ ప్రసాద్‌ను రక్షించిందని ఎస్పీ తెలిపారు. శివ ప్రసాద్ రెండ్రోజుల్లో ఇండియాకు చేరుకుంటాడని, అతడిలాగే అక్కడ ఉన్న బాధితులని కాపాడి ఇండియాకు తీసుకొస్తామని తెలిపారు. దాంతోపాటు లక్ష్మి ఫిర్యాదుతో జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారించినట్టు చెప్పారు. తాను రూ.10వేలు కమీషన్ తీసుకొని లక్నోకు చెందిన సదాకత్ అనే వ్యక్తికి పంపినట్టు అతను విచారణలో తెలిపాడన్నారు. ప్రస్తుతం సదాకత్ మాల్దీవ్స్‌లో ఉంటున్నాడని, అతను కూడా రూ.10వేలు కమీషన్ తీసుకొని పూణేలో ఉన్న అబిద్ అన్సారీకి పంపుతాడని చెప్పారు. వీరు బీహార్ రాష్టానికి చెందిన ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్న షాదబ్‌కి పంపగా, శివను కంబోడియా దేశానికి పంపించినట్టు తెలిపారు. జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్‌ను, పూణేలో ఉన్న అబిద్ అన్సారీని అదుపులోకి తీసుకున్నామని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

అనుమానాలుంటే పోలీస్‌లను సంప్రదించండి.

ఉద్యోగ, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళుతున్న యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎవరైతే ఏజెన్సీలు, ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411కు నేరుగా ఫోన్ కాల్ ద్వారా ఫిర్యాదు చేయాలని చెప్పారు. విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ రఘుపతి, టాస్క్‌ఫోర్స్ సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్ పరిశీలన

- 14 కిలోమీటర్లు నడుస్తూ పరిశీలించిన హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీయస్ రెడ్డి
- అధికారులకు పలు ఆదేశాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కొత్తగా తలపెట్టిన హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మెట్రో స్టేషన్ స్థానాలను ఖరారు చేసేందుకు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీయస్ రెడ్డి శనివారం నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు సుమారు 14 కిలోమీటర్లు కాలినడకన పరిశీలించారు. నాగోలు-ఎయిర్‌పోర్ట్ మార్గంలో కొత్తగా నాగోల్ వద్ద నిర్మించనున్న మెట్రో స్టేషన్.. ప్రస్తుతం ఉన్న నాగోల్ స్టేషన్‌కు దగ్గరలోనే ఎడమ వైపున (ఎల్బీనగర్ వైపు) ఉంటుంది. ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఈ రెండు స్టేషన్లను కాన్‌కోర్స్ లెవల్‌లో కలుపుతూ విశాలమైన స్కైవాక్ నిర్మాణాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా ఎండీ ఆదేశించారు. నాగోల్ స్టేషన్ తర్వాత మూసీ నది బ్రిడ్జిని ఆనుకొని ఉన్న పెద్ద మంచినీటి పైపులు, భూగర్భ హైటెన్షన్ విద్యుత్ కేబుళ్ల దృష్ట్యా, మెట్రో ఎలైన్‌మెంటును మరో 10 మీటర్లు ఎడమ వైపునకు జరపాలన్నారు. అలాగే మూసీ నదిపై మెట్రో బ్రిడ్జిని పొడవైన స్పాన్‌లతో నిర్మించాలని సూచించారు. ఇక కొత్తపేట జంక్షన్ నుంచి వచ్చే రహదారికి కనెక్టివిటీని ఇస్తూ ఆ చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులందరి అవసరాల కోసం అదనపు స్టేషన్‌కు ప్లాన్ చేయాలని చెప్పారు. ప్రతిపాదిత నాగోల్ ఆర్టీఓ స్టేషన్‌ను అల్కాపురి జంక్షన్ (లక్కీ రెస్టారెంట్)కు సమీపంలో నిర్మించాలన్నారు. ఎల్బీనగర్ జంక్షన్‌కు కుడి వైపున ఉండబోయే కొత్త స్టేషన్.. కారిడార్-1లో (మియాపూర్-ఎల్బీనగర్) ప్రస్తుత ఎల్బీనగర్ స్టేషన్‌కు విశాలమైన స్కై వాక్‌తో అనుసంధానించాలని ఎండీ ఆదేశించారు. బైరామల్‌గూడ/సాగర్ రోడ్ జంక్షన్‌లో ఇప్పటికే ఎత్తైన ఫ్లైఓవర్‌లు ఉండటంతో ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్ ఎత్తు ఇంకా పెంచాల్సి ఉంది. అయితే బైరామల్‌గూడ/సాగర్ రోడ్ జంక్షన్ మెట్రో స్టేషన్ ఎత్తును తగ్గించడానికి గాను, మెట్రో అలైన్‌మెంట్‌ను ఫ్లై ఓవర్లకు కుడి వైపునకు మార్చాల్సి ఉంటుందని, పక్కనే ఉన్న బహిరంగ ప్రదేశంలో స్టేషన్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు, కన్సల్‌టెంట్‌కు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి సూచించారు. మైత్రీనగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట జంక్షన్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్‌డీఓ, హాఫీజ్ బాబా నగర్ తదితర ప్రాంతాలలో ప్రతిపాదిత స్టేషన్‌లను అక్కడకు దగ్గరలోని కాలనీవాసులుకు వీలుగా జంక్షన్‌లకు సమీపంలో నిర్మించాలని సూచించారు.చాంద్రాయణగుట్టలో ఫ్లైఓవర్ నిర్మాణం ఉన్నందున ఇక్కడ ఇంటర్‌చేంజ్ స్టేషన్ నిర్మాణం, అలాగే, చంద్రాయణగుట్ట వరకూ చేపట్టిన పాత నగరం మెట్రో విస్తరణ పనులు, టెర్మినల్ స్టేషన్ నిర్మాణ పనులు ఒక ఇంజినీరింగ్ సవాలుగా మారే అవకాశం ఉందని ఎన్వీయస్ అన్నారు. రెండు కారిడార్‌లను అనుసంధానిస్తూ నిర్మించనున్న ఈ ఇంటర్‌చేంజ్ స్టేషన్‌లో కాంకోర్స్, ప్లాట్ ఫారంల ఎత్తును సరిచేయాలని ఎండీ ఆదేశించారు. ప్రయివేటు ఆస్తులను కనిష్టంగా సేకరించే విధంగా స్టేషన్‌లకు అనుగుణంగా జాగ్రత్తగా ప్రణాళికల ను రూపొందించాలని అధికారులకు సూచించారు. మెట్రో స్టేషన్ల స్థల ఎంపికకు సంబంధించి, అలాగే స్టేషన్ పేర్లను ఖరారు చేసేముందు స్థానికులను, ట్రాఫిక్ పోలీసులను, హెచ్ఏఎంఎల్ అధికారులు సంప్రదిం చాలని ఎండీ సూచించారు. ఈ పర్యటనలో మెట్రో ఉన్నతాధికారులతో పాటు ఇంజినీరింగ్ కన్సల్‌టెన్సీ సిస్ట్రా ఇంజినీరింగ్ నిపుణులు, హెచ్ఏఎంఎల్ సీఈఈ డీవీఎస్ రాజు, సీఎస్‌టీఈ ఎస్‌కే దాస్, సీపీఎం బి. ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్ బీఎన్ రాజేశ్వర్, ఎస్ఈ వై. సయప రెడ్డి, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ ఎంఎస్. సిస్ట్రా ఇంజినీరింగ్ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

మెడపై మోకాలు పెట్టి..

అమెరికాలో పోలీసుల కర్కశత్వం

- నల్లజాతీయుడు మృతి
- ఎమోరీ వర్సిటీలో మహిళా ప్రొఫెసర్‌పై దాష్టీకం



వాషింగ్టన్ : అమెరికా పోలీసుల దాష్టీకం రోజురోజుకూ పెరిగిపోతోంది. వారి దురహంకారానికి మరో నల్ల జాతీయుడు బలయ్యాడు. మరో ఘటనలో పాలస్తీనా అనుకూల నిరసనలకు హాజరైన మహిళా ప్రొఫెసర్‌ను కిందపడేసి పోలీసులు బేడీలు వేశారు ఈ ఘటనలను నిరసిస్తూ, అమెరికా అధ్యక్షుడు బైడెన్ సర్కారుకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమయ్యాయి. 2020లో మిన్నెపొలిస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో-అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన రీతిలోనే తాజాగా మరో నల్లజాతీయుడు బలయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి ఓహియోలోని కేంటన్ పోలీసు విభాగం విడుదల చేసిన బాడీ కెమెరా వీడియోతో దిగ్భ్రాంతికరమైన అంశాలు వెలుగు చూశాయి.ఈ ఘటనపై స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు పేరు ఫ్రాంక్ టైసన్ (53). ఆయన ఒక కారు ప్రమాదం కేసులో అనుమానితుడు. ప్రమాదం అనంతరం ఒక బార్‌లోకి పారిపోయాడని గుర్తించిన పెట్రోలింగ్ అధికారులు టైసన్‌ను అదుపులోకి తీసుకొనే ప్రయత్నం చేశారు. వారు తనను చంపడానికి వస్తున్నారంటూ టైసన్ కేకలు వేయడం ఆ వీడియోలో వినిపిస్తోంది. ఆ తర్వాత పోలీసులు అతడిని నేలపై పడేసి, చేతికి బేడీలు వేశారు. ఒక అధికారి అతడి మెడపై మోకాలితో అదిమిపట్టాడు.ఈ క్రమంలో టైసన్ "నేను ఊపిరి పీల్చుకోలేకపోతున్నాను" అని మొత్తుకోవడం కూడా ఆ వీడియోలో వినిపిస్తోంది. అయినా అధికారులు వినిపించుకోలేదు. అరవద్దు, నోరు మూసుకో అంటూ ఒక అధికారి తిట్టడం కూడా వినిపించింది. దాదాపు ఆరు నిముషాల తర్వాత టైసన్‌లో ఎలాంటి చలనం కనిపించపోవడంతో 'బతికున్నాడా లేదా' అనుకుంటూ పోలీసులు ఆయన చేతికున్న బేడీలు తీసివేసి, సిపిఆర్ చేయడం వీడియోలో కనిపించింది. ఆ వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన మరణించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణకు ఆదేశించారు. ఆయన మృతికి అధికారికంగా కారణం ఏమిటనేది పోలీసులు వెల్లడించలేదు. ఈ ఘటనకు కారణమైన

కేసీఆర్‌లో ఆ మార్పు ?

- జనానికి దగ్గరయ్యే వ్యూహం
- మీడియాతో కలిసిపోయే ప్రయత్నం
- 'ఎక్స్'లోనూ హల్‌చల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులో మార్పు మొదలైందా ? తన నైజాన్ని కొంత సడలించుకుంటున్నారా ? మీడియాతో కలిసిపోయే ప్రయత్నం చేస్తున్నారా ? సోషల్ మీడియాను వాడుకునేందుకు సిద్ధమయ్యారా ? అంటే అవుననే వ్యాఖ్యానాలు బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వస్తున్నాయి. ఉద్యమకాలంలో మీడియాను విపరీతంగా ఉపయోగించుకున్న కేసీఆర్, అధికారంలోకి వచ్చాక పూర్తిగా దూరం పెట్టారు. తనకు అవసరమైనప్పుడు పిలుచుకుని మాట్లాడిన సందర్భాలే అధికం. మీడియా సమావేశాల్లో విలేకర్లను హేళన చేసే అలవాటు సైతం ఆయనకు సొంతం. తాజా రాజకీయ పరిస్థితులు, తన కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైల్లో ఉన్న నేపథ్యంలో కొంత మెత్తపడ్డారా అనేది చర్చనీయాంశమవుతున్నది. జనానికి దగ్గరవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పట్టుసాధించేందుకు వ్యూహరచన చేసినట్టు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లల్లో కొంతమంది ఉన్నతాధికారుల ఫీడ్‌బ్యాక్ మూలంగా మీడియాను దూరంపెట్టారనే ప్రచారం అప్పట్లోనే జరిగింది. సచివాలయంలోకి రాకపోకలు, మంత్రులు, ఉన్నతాధికారులను కలవకుండా ఆంక్షలు విధించారు. ఇప్పుడు మళ్లీ అదే మీడియాతో కలిసిపోయేలా పావులు కదుపుతున్నారు. ఒకవైపు ప్రజల్లోకి వెళుతూ, మరోవైపు మీడియాతో కలివిడిగా ఉంటూ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు సమాలోచనలు చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోటీచేయడానికి సైతం పార్టీ అభ్యర్థులు కరువయ్యారనే సంగతి అందరికి తెలిసిందే. గతంలో మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం పార్టీ తరపున పోటీచేయడానికి ఇష్టపడటం లేదు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ బలహీనపడటమేననే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై అప్పటి ప్రతిపక్షం, ఇప్పటి అధికార పక్షం కాంగ్రెస్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో లోపాయకారిగా ఏదో ఉందనే ప్రచారమూ ఉంది. లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కేసీఆర్‌ను డిఫెన్స్‌లో పడేసింది. ఎందుకు పనికిరాదనే కోణంలో విచారణ జరుగుతున్నది. విజిలెన్స్ నివేదికలోనూ అవకతవకలు జరిగినట్టు పేర్కొన్న సంగతి తెలిసిందే. అలాగే జస్టిస్ పినాకిని చంద్రఘోష్ న్యాయ కమిషన్ విచారణ సైతం ప్రారంభం కానుంది. ఆయన ఇప్పటికే కుండబద్దలు కొట్టారు. అవసరమైతే కేసీఆర్ దగ్గరా సమాచారం. తీసుకుంటామని మీడియా చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు. పొలంబాట పేరుతో కేసీఆర్ జిల్లాలకు వెళ్లి రేవంత్ సర్కారు ఇరుకునపెట్టే ప్రయత్నం చేశారు.

ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర, రాష్ట్రాలపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. బీజేపీని, నేరుగా మోడీని టార్గెట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. గత పదేండ్లల్లో ఎన్నడూ లేనిది ఒక్క టీవీ చానల్‌కు స్వయంగా తరలివచ్చి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇదిలావుండగా 'ఎక్స్'లో విద్యుత్‌పై తొలి కామెంటు చేశారు. మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా కరెంటు కోతలు ఉన్నాయంటూ ట్వీట్ చేయడం గమనార్హం. ఈ మార్పు కోణం ఎటువైపనేది మిలియన్ డాలర్ల ప్రశ్న

హిందీ మిలాప్ ఎడిటర్ వినయవీర్ మృతి

- ముఖ్యమంత్రి రేవంత్ సంతాపం



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిందీ మిలాప్ సంపాదకులు వినయవీర్ అనారోగ్యంతో శనివారం హైదరాబాద్‌లో కన్నుమూసారు. 72 ఏండ్ల వినయ్ దక్షిణాదిలో హిందీ బాషాభివృద్ధి కోసం చివరి వరక సేవలందించారు. జర్నలిస్టుగా, ఫోటోగ్రాఫర్‌గా ఆయన సుప్రసిద్ధులు. ఆయన మరణం జర్నలిజానికి తీరని లోటని పలువురు తమ సంతాపం తెలిపారు. అంతిమ యాత్ర ఆదివారం ఉదయం 9 గంటలకు హైదరా బాద్‌లోని కట్టెలమండిలో గల ఆయన నివాసం నుంచి జూబ్లీహిల్స్‌లోని విస్పర్ వ్యాలీ మహాప్రస్థానం వరకు కొనసా గుతుంది. అనంతరం అత్యక్రియలు నిర్వహిం చనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. హిందీ మిలాప్ పత్రిక ఎడిటర్ వినయ్ వీర్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం పత్రికా ప్రపంచానికి తీరని లోటని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్‌గా వినయ్‌వీర్ హిందీ మీడియాకు అందించిన సేవలను సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఆర్పీఎఫ్ డీఐజీపై వేటు!

- లైంగిక వేధింపుల ఆరోపణలపై ప్రక్రియ ప్రారంభించిన ఎంహెచ్ఏ

న్యూఢిల్లీ : సీఆర్పీఎఫ్ డీఐజీ ఖాజన్ సింగ్ విధుల నుంచి తొలగింపు వేటును ఎదుర్కొం టున్నారు. కేంద్ర పారామిలిటరీ దళంలో పనిచే స్తున్న మహిళలను లైంగికంగా వేధిస్తున్నారనే ఆరోపణలపై హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంహెచ్ఏ).. ఆయన సేవలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించింది. సీఆర్పీఎఫ్ మాజీ చీఫ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఖాజన్ సింగ్.. క్రీడలలో ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డు గ్రహీత. ఈతగాడు అయిన ఆయన దక్షిణ కొరియాలోని సియోల్‌లో 1986 ఆసియాడ్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. 1951 ఢిల్లీలో జరిగిన క్రీడల తర్వాత స్విమ్మింగ్‌లో దేశానికి మొదటి ఆసియా క్రీడల రజత పతకాన్ని సాధించాడు.వార్త కథనాల ప్రకారం.. లైంగిక వేధింపుల ఆరోపణలపై సీఆర్పీఎఫ్ విచారణలో అతను దోషి అని తేలిన తర్వాత, ప్రస్తుతం ముంబయిలో విధులు నిర్వర్తిస్తున్న సింగ్‌ను తొలగించాలని నోటీసులు కూడా అందాయి. సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం అంతర్గత కమిటీ నివేదికను ఆమోదించింది. దానిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) కి పంపింది. ఇది డీఐజీపై చర్యకు సిఫారసు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు నివేదికను పంపింది.కాగా, ఖాజన్ సింగ్‌కు ప్రతిస్పందించడానికి అవకాశం ఇచ్చారు. ఆయన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత(ఒకవేళ ఆయన పంపితే) 15 రోజులలోపు తుది ఉత్తర్వులు జారీ అవుతాయి. ఖాజన్ సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను ఇప్పటికే ఖండించారు. ఇవి పూర్తిగా అబద్ధమనీ, నా ప్రతిష్టను దెబ్బతీయటానికే ఇలాంటివని ఆయన అన్నారు. కాగా, దేశంలో అతిపెద్ద పారామిలటరీ దళం అయిన సీఆర్పీఎఫ్‌లో 3.25 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం, ఇది మొత్తం 8000 మంది సిబ్బందితో మొత్తం ఆరు మహిళా బెటాలియన్‌లను కలిగి ఉంది. సీఆర్పీఎఫ్‌లో మహిళలు క్రీడలు, ఇతర పరిపాలనా విభాగాలలో కూడా నియమించబడ్డారు.





బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిక్స్ నెంబర్ రోడ్డు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కేక్ కట్ చేసిన అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, గాజుల గోపాల్, రాహుల్, ప్రకాష్ రెడ్డి, దయానంద్, పణీత్ రెడ్డి, తేజ, తదితరులు
నవతెలంగాణ-అంబర్‌పేట



గోషామహల్ నియోజకవర్గంలో ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అందజేస్తున్న గోషామహల్ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ ఎస్.విద్యాధర్, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సేవ్ వాటర్‌పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట జైస్వాల్ గార్డెన్‌లోని లిటిల్ ఫ్లవర్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో సేవ్ వాటర్ అవగాహన ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం నీటి కొరత కొన్నిచోట్ల కనిపిస్తున్న తరుణంలో ముందు రోజుల్లో నీటి సమస్య రాకుండా ప్రజలలో అవగాహన తీసుకొచ్చే విధంగా తమ వంతు బాధ్యతగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో అవగాహన రావాలని సమాజంలో మార్పు రావాలని లాకార్డ్స్ ప్రదర్శనతో సేవ్ వాటర్ చిత్రాలు పలు అక్షరాలతో కూడిన ఫ్లకార్డు ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. సేవ్ వాటర్ నినాదాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ ఉపేంద్ర , ప్రిన్సిపాల్ కృష్ణవేణి, పలువురు అధ్యాపకులు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

తమ్ముడిని చంపిన అన్న

నవతెలంగాణ-మెహిదీపట్నం

ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చోటుచేసుకుంది. మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసైన తమ్ముడు తరుచు కుటుంబ సభ్యులతో చుట్టుపక్కల వారితో గొడవ పడుతూ ఉండడంతో విసుగు చెందిన అన్న తన తమ్ముడిని హత్య చేసినట్లు తెలిపారు. ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫీల్ ఖానాలో నివాసముండే ఫిరోజ్ గంజాయి మద్యం తదితర మత్తు పదార్థాలకు బానిసై రోజు తాగి వచ్చి కుటుంబ సభ్యులతో చుట్టుపక్కల వారితో గొడవ పడేవాడు. శుక్రవారం రాత్రి ఫిరోజ్ గంజాయి తాగి వచ్చి మత్తులో తన అన్న షాహిద్‌తో గొడవపడ్డాడు. దీంతో విసుగు చెందిన అన్న తన స్నేహితుడైన షానవాజ్‌ను ఇంటికి పిలిపించి అతని సహకారంతో తమ్ముణ్ని హత్య చేశాడు. అనంతరం ఇద్దరు నిందితులు ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు. ఆసిఫ్ నగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు



● కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పార్లమెంటు సాక్షిగా హేళన చేసిన నరేంద్ర మోడీ తల్లిని చంపి బిడ్డనిచ్చారని అపాసం చేసిన బీజేపీకి రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఈ మేరకు శనివారం బాగ్‌లింగంపల్లిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను కేటాయించకుండా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నిర్మాణం చేయకుండా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను 211 గ్రామాలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిన కేంద్ర ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతపెట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు. 2020 సంవత్సరంలో హైదరాబాదులో వరదలు వచ్చినప్పుడు విపరీతమైన నష్టం జరిగితే కనీసం ఒక్క రూపాయి కూడా సహాయం అందించని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణలో ఏ మొహం పెట్టుకొని అడుగుపెడతారని గుజరాత్, ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాలకు వందల కోట్లు అందించిన మీరు తెలంగాణ పట్ల సవతి ప్రేమ చూపించడం ఎంతవరకు సమంజసం. కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటివారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మకు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని బహుమానంగా ఇద్దామని బూతుల కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు సైనికుల్లా పనిచేసి 15 పార్లమెంటు నియోజకవర్గాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సన్నందమై పనిచేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు హామీలు అమలు చేయడంలో కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు.

'సెల్ ఫోన్లు, బైక్స్ దొంగలిస్తూ జల్సాలు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సెల్ ఫోన్లు , బైక్స్ దొంగిలించి జల్సాలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేసిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీపీ శంకర్ మాట్లాడుతూ ఈ నెల 22న అఫ్జల్ గంజ్ నుండి నారాయణగూడకు ఆర్టీసీ బస్సులో వెళ్తున్న రాము అనే వ్యక్తి సెల్ ఫోన్ బస్సులో చోరీకి గురైంది. దీంతో బాధితుడు రాము నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవి పుటేజీ ఆధారంగా నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.శనివారం రాంకోఠి వద్ద అనుమా నాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసు కుని విచారించారు.మహబూబ్ నగర్‌కు చెందిన చాకలి బాలరాజు, మెదక్ కు చెందిన కురాం రాజుకు ఇటీవల పరిచయం ఏర్పడింది. బాలరాజు ఫోన్లు, రాజు బైకులను దొంగలించడంలో సిద్ధహస్తులు, ఇద్దరు కలిసి బస్సు లలో ఫోన్లను, సీబీఎస్ వద్ద పార్క్ చేసిన బైకులను దొంగిలించి, జల్సాలు చేసుకునే వారు.గతంలో బాలరాజుపై 18, రాజుపై 2 కేసులు ఉన్నట్లు తెలిపారు.వీరి వద్ద నుంచి 14 సెల్ ఫోన్లు, 3 బైకులను రికవరీ చేశాము. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ శంకర్ తెలిపారు.

ఎన్నికల రోజున తప్పులు జరగకుండా చూడాలి

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల రోజున ఎలాంటి తప్పులు జరగకుండా నియోజకవర్గ స్థాయి ట్రెనింగ్ అధికారులు కషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం జీహెచ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ట్రెనర్‌లతో పన్వర్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పీఓలు చేసిన తప్పులు ఈ సారి జరగకుండా వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పీఓలు, ఏపీవోలకు మరోసారి మీ పరిధిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకొని వారికి పూర్తి శిక్షణ కల్పించాలన్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఓటు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు సొంత ఊరిలో ఓటు వినియోగం చేసుకొనుటకు స్పెషల్ క్యాజువల్ లీవ్ కూడా తీసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల రోజున మాక్ పోల్ నిర్వహణ, ఏ.ఎస్.డీ లిస్టులో పేరు ఉంటే ఏ విధంగా ఓటు వేయించాలి తదితర అంశాలు పీఓలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కంటోన్మెంట్ సీఇఓ మధుకర్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ట్రెనింగ్ నోడల్ అధికారి సునంద, డీ.ఎల్.టీ మమత, చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలుగా పీజీవీ రాణి ఎన్నిక

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం కో-పరేటివ్ సొసైటీ అధ్యక్షురాలుగా గెజిటెడ్ లైబ్రేరియన్ పీజీవి రాణి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆర్ రాకేష్, కోశాధికారిగా ఎస్ ప్రతాప్, ఈసీ సభ్యులుగా ధర్మేందర్, శ్రీకాంత్ రజాక్, రోజా, రజిని, రమ్య లు ఎన్నికయ్యారు. ఈ కమిటీ ఐదేళ్లపాటు కొనసాగుతుందన్నారు.

నెమలి మల్లమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-కాప్రా



అనారోగ్యంతో మరణించిన మల్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నెమలి రవి తల్లి నెమలి మల్లమ్మ మతదేహానికి శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళ్లర్పించారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

'కాంగ్రెస్‌కు అడ్వకేట్ జేఏసీ సంపూర్ణ మద్దతు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు, నాగుల శ్రీనివాస్, కన్వీనర్ బత్తుల కృష్ణ మాట్లాడుతూ బీజేపీ వల్ల దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లుతుందని,

అందువల్లే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తాము సంపూర్ణం గా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో న్యాయవాదులు ప్రచారంలో పాల్గొంటారని, ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది మంది అడ్వకేట్స్ పాల్గొని కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచా రం చేస్తారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారని వారు ధ్వజమెత్తారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచడం, వంట గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని న్యాయవాదులందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి, బీజేపీని చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావే శంలో అడ్వకేట్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మేడ శ్రీనివాస్, రాజేష్, దుర్గా భవాని, మంజుల, అనురాధ, మీడియా కో-ఆర్డినేటర్ ఇంద్రపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఎమ్మార్పీఎస్ (దండోరా) సంపూర్ణ మద్దతు

● మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (దండోరా) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మార్పీఎస్ (దండోరా) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ తెలిపారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం, అసైన్డ్ భూము లను మాయం చేశారని ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్, కేటీఆర్‌లు మోసపూరిత మాటలు, హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను మాదిగ, మాదిగ ఉప కులాలు వ్యతిరేకించి ఓడించాలని సూచించారు. బేషరతుగా ఆ రెండు పార్టీల బూటకపు మాటలు, మోసాలను గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లోని ప్రజల ఎదుట ఎండగట్టాలని అణగారిన వర్గాలకు సూచించారు. సీఎంగా ఎ.రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే సుప్రీంకోర్టులో వర్గీకరణ వాదన జరుగుతున్న క్రమంలో సీనియర్ అడ్వకేట్ ను నియమించారని గుర్తు చేశారు. ప్రధానంగా మాదిగ కులస్తులకు రాజకీయ నామినేటేడ్ పదవులు సిరిసిల్ల రాజయ్య, అద్దూరి లక్ష్మణ్, నాగరిగిరి ప్రీతం, పాల్వా యి రజనీలకు కల్పించారని, అంతే కాకుండా ఎన్నికల తరువాత రాజ్య సభ సీటుతో పాటు రెండు ఎమ్మెల్సీ స్థానాలు, పలు నామినేటేడ్ పద వులు కల్పిస్తామని స్వయంగా హామీ ఇచ్చారని చెప్పారు. ప్రతి పార్ల మెంట్ నియోజక వర్గంలోని మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ పట్ల ఎంతో నిర్లక్ష్యం చేశారని, కల్లబొల్లి మాటలతో మోసం చేశారన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటయ్య, మోహన్, చింత బాబు, నాగారం బాబు, మేడి రమణ, మంచాల యాదగిరి, నరసింహ, రుక్కమ్మ అమృత, తదితరులు పాల్గొన్నారు.

'రెట్రోపెరిటోనియల్ ఫైబ్రోసిస్' వ్యాధిగ్రస్తురాలికి రోబోటిక్‌తో సర్జరీ

● రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ యూరాలజీ విభాగం వైద్యులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రెట్రోపెరిటోనియల్ ఫైబ్రోసిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సుడాన్ పేషెంట్‌కు రోబోటిక్ ద్వారా అధునాతన శస్త్రచికిత్స చేసి రోగి ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ యూరాలజీ విభాగం వైద్యులు కాపాడారు. సుడాన్‌కు చెందిన 61 ఏండ్ల మహిళ మొహమ్మద్ ఫాగిడా, మూత్ర సంబంధ అవరోధం రుగ్మతతో బాధపడుతూ వాళ్ళ దేశం, మన దేశంలో కూడా అనేక హాస్పిటల్స్‌కు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది పరిస్థితి మరింత దిగజారి మూత్రనాళలకు అవరోధం కలిగి మూత్రపిండాలు వైఫల్యానికి కారణమైంది. దీనికి తోడు ఆమెకు ఇదివరకే డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (దీనికి రక్తం పలచబడే మాత్రలు వాడుతున్నది), మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్నారు. చివరకు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ రవికుమార్ - సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్‌ను సంప్రదించారు. డాక్టర్ ఆమెకు అల్ట్రాసౌండ్ స్కాన్, క్షుణ్ణంగా సిటీ స్కాన్, బయాప్సీ పరీక్షలు చేసి రెట్రోపెరిటోనియల్ ఫైబ్రోసిస్ అనే అరుదైన వ్యాధి ఉన్నట్టు గుర్తించారు. డాక్టర్ రవి కుమార్ ఆమె ఆరోగ్య సమస్యల దష్ట్యా వారికి రోబోటిక్ సర్జరీ వినూత్న ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించారు. ఇది చాలా ఖచ్చితత్వంతో, మెరుగైన ఫలితాలు అందిస్తుంది. ఈమెకు రోబోటిక్ యూరిటెరోలిసిస్ అండ్ ఓమెంటల్ ర్యాపింగ్ సర్జరీ చేశారు. ఈ వ్యాధి వల్ల ఆపరేషన్ చేసే సమయంలో రక్త నాళాలతో వచ్చిన సవాళ్ళను అధునాతన రోబోటిక్స్ శస్త్రచికిత్సను సమర్ధవంతంగా నిర్వహించి పేషెంట్‌ను కాపాడింది. శస్త్రచికిత్స అనంతర కాలంలో, రెండు మూత్ర నాళాల అడ్డంకి నుంచి ఉపశమనం పొందడంతో రోగి మూత్రపిండ వైఫల్యం నుంచి కోలుకున్నారు. రోగి తన రోజువారీ కార్యకలాపాలను మూడో రోజు నుంచి తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాధులకు చికిత్స చేయాలంటే ఓపెన్ సర్జరీ (పెద్ద కోతతో) నిర్వహించాలి. ఎందుకంటే మూసి ఉన్న ఫైబరస్ కణజాలం నుంచి మూత్ర నాళాలను విడుదల చేయడం అంటే పెద్ద సవాలుతో కూడుకున్నది. దీనివల్ల చాలా రక్తం పోవడం వల్ల పేషెంట్ ఎక్కువ రోజులు హాస్పిటల్‌లో ఉండాల్సి వస్తుంది. కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం (నెలలు) పడుతుంది. "ఈ రకమైన సంక్లిష్ట యూరాలజికల్ సర్జరీలు ఉన్న రోగులకు, సాంప్రదాయ శస్త్రచికిత్స కంటే రోబోటిక్స్‌తో మంచి ఫలితాలను సాధిస్తున్నాం. ఈ విధానం శారీరక గాయాన్ని తగ్గించడమే కాకుండా రికవరీ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. రోగులు వారి సాధారణ జీవితాలను తిరిగి ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుంది అని తెలిపారు. అధునాతన సాంకేతిక కీహోల్ రోబోటిక్స్ సర్జరీస్‌తో, అనుభజ్ఞులైన డాక్టర్స్ తోనే ఇలాంటివి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ డాక్టర్ మధుసూధన్ రెడ్డి, డాక్టర్ పార్థ శ్రీ పాల్గొన్నారు.

'ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి'



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శనివారం కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిని టీవీవీపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ముందు పారుతున్న మురుగునీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని శానిటేషన్ సూపర్‌వైజర్ కు సూచించారు. ఆస్పత్రి ఆవరణ, వార్డులలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. రోగులకు అవసరమైన ఎక్స్ రే, ల్యాబ్, సిటీ స్కాన్, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు రోగులకు అందించాలన్నారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు మరింత బాధ్యతగా రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సాధన, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున్, జనరల్ సర్జన్ డాక్టర్ వెంకటేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ బాబు, నర్సింగ్ సూపర్డెంట్ రజియా, హెల్త్ సూపర్వైజర్ షాహీదబేగం, సెక్యూరిటీ సూపర్వైజర్ రాజేందర్ తదితరు పాల్గొన్నారు.

'హెల్త్ ఇండియా-వెల్త్ ఇండియా' నినాదంతో వ్యాయామం పట్ల అవగాహన

● మే 1న నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో మార్నింగ్ వాక్ పోటీలు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆరోగ్యమే మహా భాగ్యం 'హెల్త్ ఇండియా-వెల్త్ ఇండియా' అనే నినాదంతో ప్రజల్లో వ్యాయామం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో జాగో ఇండియా జాగో ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 30 వరకు నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్ లో 'మార్నింగ్ వాక్' పోటీల కార్యక్రమం చేపట్టనున్నట్లు ట్రస్ట్ ట్రస్టీ జావీద్ షరీఫ్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన నగరవాసులు ఉదయం 5 నుంచి 7 వరకు 'మార్నింగ్ వాక్' పోటీలలో పాల్గొనాలని సూచించారు.కనీసం 28 రోజులు మార్నింగ్ వాక్ లో పాల్గొన్న వారి పేర్లు డ్రాలో వేసి మే 30న ఒకరిని విజేతగా ప్రకటిస్తామన్నారు.విజేతకు ట్రస్ట్ తరపున రూ.50 వేల చెక్కును అందజేస్తామని తెలిపారు.నేటి యువత వ్యాయామానికి దూరమై చిన్న వయస్సులోనే బీపీ, షుగర్, గుండెపోటు తదితర వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 గంటలకు కుదిస్తే ప్రజలు ఉదయం త్వరగా లేచే అవకాశం ఉంటుందన్నారు. యునైటెడ్ స్టేట్స్ లో ఇదే మాదిరిగా పని గంటలు అమలులో ఉన్నాయన్నారు. ఉదయం అనేది ఎంతో ప్రశాంతమైన సమయం అన్నారు. ఉదయం 5 గంటలకు నిద్రలేవడం వల్ల మార్నింగ్ వాక్ వ్యాయామం చేయడానికి కావాల్సిన సమయం దొరుకుతుందని, ఆరోగ్యవంతమైన ప్రజలు దేశాభివృద్ధికి తోడ్పడి సంపద సృష్టించడంలో భాగస్వాములైతారని, ప్రపంచ దేశాలు భారతీయుల నుండి ఇలాంటి క్రమశిక్షణను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగర ప్రజలు మే 1న పబ్లిక్ గార్డెన్స్ లో మార్నింగ్ వాక్ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అక్బర్, సర్దార్, సయ్యద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'మత ఛాందసవాద విధానాలను వ్యతిరేకించాలి'



● ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి' : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మత ఛాందసవాద విధానాలను వ్యతిరేకిస్తూ, ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటం చేయవలసిన అవసరం ఉందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సూచించింది.శనివారం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు.ప్రస్తుతం నరేంద్రమోడీ, ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు.దేశ గతిని మార్చే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారని వారు విమర్శించారు.దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు.అందుకే మే 3న దేశ ప్రగతిని మార్చే ఎన్నికలు జరగనున్నాయని 'భారత రాజ్యాంగాన్ని మారుస్తానంటూ దేశ మంతటా ప్రచారం చేస్తున్న దేశ ప్రధాని మోడీ-దేశ ఐక్యత, సమగ్రాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తున్న ఇండియా కూటమికి' మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు.అదే విధంగా మే 3న ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, జిల్లా కేంద్రాల్లో జరగనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ శ్రీనివాస్, సత్య ప్రసాద్, యుగంధర్, శ్రీమాన్, స్వప్న, యోగిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com

మాజీ సీఎం కేసీఆర్‌పై ఫిర్యాదు..



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫోన్ టాపింగ్ పై మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలను ఆధారంగా చేసుకుని ఆయనపై కేసు నమోదు చేయాలని శనివారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో అరుణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ విషయమై వివిధ ఛానల్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోట్స్ ఇవ్వడానికి ఆయన తప్పుపట్టారు. ప్రస్తుతం ఫోన్ ట్రైపింగ్ నిందితులలో ప్రధాన నిధులైన ప్రభాకర్ రావు అందుబాటులో లేకపోయినా కేసీఆర్‌తో పాటు అప్పటి క్యాబినెట్ లోని 39 మంది ఎమ్మెల్యేలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తన ఫిర్యాదు పట్ల పోలీసులు అలసత్వం వహిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని, తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్పొరేట్ కళాశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్పొరేట్ కళాశాలల పథకం కింద జూనియర్ కళాశాలలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ప్రయివేటు జూనియర్ కళాశాలలు సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూనియర్ కళాశాలలకు జిల్లా ఎంపిక కమిటీ షార్ట్ లిస్టు తయారు చేస్తుందని పేర్కొన్నారు. అన్ని ప్రాథమిక సౌకర్యాలతో మంచి వసతి, జేఈఈ, ఎంసెట్ లాంటి ప్రవేశ పరీక్షలో ఏకరీతిలో అధిక సక్సెస్ రేటును కలిగి ఉండాలని తెలిపారు. నియమావళి పూర్తి వివరాలను ఈ-పాస్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు అని తెలిపారు. ఆసక్తి గల ప్రయివేటు జూనియర్ కళాశాలలు రెండు రోజుల్లో ఈ-పాస్‌లో కళాశాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మే 3వ తేదీన కళాశాలతో తనిఖీ నిర్వహించి 8వ తేదీన కార్పొరేట్ కళాశాలలను ఎంపి చేస్తామని పేర్కొన్నారు.

కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి డా.ఎ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని కమల నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , డివిజన్ ప్రెసిడెంట్ కసాం మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండావిష్కరణలో పాల్గొన్న రాగిడి లక్ష్మి రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ ఏఎస్ రావు నగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి , ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కైలాసగిరి చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు. స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2001లో ఆవిర్భవించిన పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో తెలంగాణను ప్రగతి పథంలో ముందుకు నడిపారని, రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ప్రతీ గడపకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేలా గడపగడపకు ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, భూపతి అశోక్, మల్లేశ్ గౌడ్, సాయి కుమార్, బోయినీ శంకర్, అలీముద్దీన్, నవీన్ గౌడ్, కత్తుల రాజ్ కుమార్, ఎల్లయ్య, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మహిళా నాయకులు పర్వీన్, అలివేలు, జ్యోతి, భూలక్ష్మీ, భారతి, స్వరూప, లక్ష్మీ, లావణ్య, భవాని, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబానగర్, శక్తి సాయి నగర్ కాలనీలల్లో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లతో కలిసి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పతి కోసం సతి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి సావర్కర్ నగర్, బాబా నగర్, హనుమాన్ నగర్, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, కౌండిన్య నగర్, కుమ్మర బస్తీలలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులని నమ్మవద్దని, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులైన రాగిడి లక్ష్మారెడ్డికి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. బాబా నగర్ లో అభ్యర్థి సతీమణి రాగిడి రజిని రెడ్డి బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాచారం డివిజన్ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా నాయకులు కాలనీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్



- ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.ఎంఎస్ ప్రియాంక శుక్లా పర్యవేక్షణలో నిర్వహణ
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ ఎంఎస్ ప్రియాంక శుక్లా పర్యవేక్షణలో నిర్వహించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజక వర్గాలకు మొత్తం 2,425 పోలింగ్ కేంద్రాలకు 12,230 మందిని రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్టు తెలిపారు. 2,425 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు ఉన్నారని తెలిపారు. ఐదు నియోజకవర్గాలకు గాను 2,861 టీమ్స్ ఉన్నాయని తెలిపారు. 2,425 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపీఓలను కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, డీఈఓ విజయకుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం

విస్తృత స్థాయి సమావేశం

- హాజరుకానున్న డీజీ నరసింహారావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డి
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

సీపీఐ(ఎం) మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించనున్నట్టు పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఈసీఐఎల్, ఏఎస్‌రావునగర్ అణుపురం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన ఎత్తుగడలపై చర్చించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ ఓడించాలనే లక్ష్యంతో మల్కా జిగిరి పార్లమెంటు నియోజ కవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ (ఎం) సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నట్టు తెలిపారు. బీజేపీని ఓడించడానికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం తమ పార్టీ శక్తి మేరకు కషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కార్మికవర్గం అత్యధికంగా ఉందనీ, మోడీ ప్రభుత్వం వీరికి నష్టం కలిగించేలా కార్మిక చట్టాల్లో మార్పులు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందన్నారు. దీంతో కార్మికవర్గానికి తీవ్ర హాని కలిగిందన్నారు. మోడీ సర్కార్ ఎన్నికల బాండ్ల ద్వారా అవినీతిని చట్టబద్ధం చేసిందనీ, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలు, దేశ ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. బీజేపీని తిరిగి మూడోసారి అధికారంలోకి రాకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం

- రాగిడి మౌనిక రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

స్థానికేతరులకు అవకాశం ఇవ్వకుండా స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామని డాక్టర్ మౌనిక రెడ్డి అన్నారు. శనివారం జవహర్ నగర్ లోని పలు డివిజన్లలో బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె డా. మౌనిక రెడ్డి తన తండ్రి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓటు హక్కు కూడా మల్కాజిగిరిలో లేదన్నారు. గత 25 సంవత్సరాల నుంచి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలు చేస్తున్న మన స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డికి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జాతీయ పార్టీల అహంకార భావంతో తెలంగాణ రాష్ట్ర అభివద్ధిని అనదొక్కాలని ప్రయత్నిస్తున్న వారికి ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జవహర్ నగర్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు మునగాల సతీష్ కుమార్, జిట్ట శ్రీవాణి, ఆలూరి సంగీత, కో ఆప్షన్ సభ్యులు భూమా పౌల్ యువజన విభాగం అధ్యక్షులు మేకల భార్గవ్ రామ్, పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, కూటికంటి వెంకటేష్, ఉద్యమకారులు, మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆంథోనియా గ్రాంస్కీ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆంథోనియా గ్రాంస్కీ 87వ వర్ధంతి సభ కమలానగర్ ఆఫీసులో జరిగింది. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా మహిళా ఉద్యమ నాయకురాలు శారద , ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాస్ రావు అంటోనియా గ్రాంస్కీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమన్నారాయణ మాట్లాడుతూ అంటోనియా గ్రాంస్కి ఇటలీలోని ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నాడు విప్లవశక్తులు బలంగా ఉన్నప్పటికీ కార్మిక వర్గంలో ఐక్యత కొరవడి మితవాద ధోరణులు ఫలితంగా ముస్సోలిని నాయకత్వంలో ఫాసిజం విజంభించిందని దాని ఫలితంగా అభ్యుదయ శక్తులు అణిచివేతకు గురి అయ్యారని చెప్పారు. గ్రాంస్కి అనేక కష్టాలు పడికి అనారోగ్య సమస్యలు కూడా ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారని చెప్పారు. అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఫలితంగా ఫాసిస్టు ప్రభుత్వం జైల్లో పెట్టిందన్నారు. ఆయన జైల్లోనే మరణించారని తెలిపారు. అయినా ఆయన రాసిన సైదాంతిక విషయాలు మరణానంతరం దీర్ఘకాలం తర్వాత ప్రచురితమయ్యాయని చెప్పారు. నేడు భారత పాలకవర్గం ఫాసిస్టు నియంతత్వ పద్ధతులు పాలకులు అనుసరిస్తున్నారని దాని పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. సాంస్కతిక రంగంలో మార్పు రాకుండా ఏ ఉద్యమాలు నిలవలేవని చెప్పారు. అనంతరం సాంస్కతిక రంగంలో కర్తవ్యాలపై జయరాజ్, పి.బి చారి , శారద , జి శివరామకష్ణ చర్చలో పాల్గొన్నారు. అనంతరం సభ్యులకు చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శారద, శోభ, మంగ, జి శ్రీనివాస్, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, పి.బి చారి, జి శివరామకష్ణ, జయరాజ్, జె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతివ్వండి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

క్రిస్టియన్‌లు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు ఇస్తే మీ సమస్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనిమాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి నియోజక వర్గంలోని చర్చి పాస్టర్లందరితో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మీకు ఏమైనా సమస్యలుంటే చెప్పాలని, ఎన్నికల తరువాత వాటిని పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పాస్టర్లు వివిధ సమస్యలను ఆయన దష్టికి తీసుకు వచ్చారు. ఇండిపెండెంట్ చర్చిలను రెగ్యు లరేషన్ చేయాలని, క్రిస్టి యన్స్ కమిటీకి బిల్డింగ్ ఏర్పాటు చేయాలని, క్రైస్తవుల సమాధుల కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ సమస్యలను తాను సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాననిమైనంపల్లి హన్మంతరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్ట ర్లు పిలిఫ్, ఇస్సాక్ రాజు, సాధు జోషఫ్, మణి, సర్వనన్, శామ్యూల్,పద్మారావు,జాన్ పాల్,బెన్ హర్,శ్రీనివాస్ రావు, ఆనంద్ రావు, స్వీటీ, కాంగ్రెస్ నాయకులు సతీష్, సంతోష్ రాందాస్,వినోద్ యాదవ్,, కన్నాపార్థ సారథి,శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే అభివద్ధి సాధ్యం

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ- జవహర్ నగర్

కాంగ్రెస్ పార్టీతోనే జవహర్ నగర్ అభివద్ధి చెందుతుందని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ జవహర్ నగర్ లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసి చేతి గుర్తుకు ఓటు వేసి సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మాట్లాడుతూ మల్కాజిగిరి సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని, కాంగ్రెస్ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తున్నదని తెలిపారు. అందరి ఆదరాభిమానాలతో జవహర్ నగర్‌లో అధిక మెజారిటీ సాధిస్తామని, ఇప్పటికే పలువురు నాయకులు కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ గ్రామపంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్



నవతెలంగాణ-శామీర్‌పేట

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శామీర్ పేట మండలంలోని అలియబాద్ సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కిష్టప్ప అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. దాంతో కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి వేతనాలు ఇవ్వాలని లేదంటే భవిష్యత్ పరిణామాలను ఎదుర్కోవాలని హెచ్చరించారు. "మే డే "రోజున కార్మికులందరూ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు మేడే జెండా ఎగిరేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టప్ప మాట్లాడుతూ మేడే సందర్భంగా నిర్వహించే సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి శామీర్‌పేట నాయకులు నరసింహ, ఆరోగ్యం, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో ఆస్పత్రుల చెలగాటం

- వైద్యంలో నిర్లక్ష్యం.. రోగి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం
- మీడియాపై దురుసు ప్రవర్తన



నవతెలంగాణ-జవహర్‌నగర్

చికిత్స నిమిత్తం ఓ ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లిన రోగిని సరిగ్గా పట్టించుకు పోగా.. రోగి బంధువులను భయభ్రాంతులకు గురి చేసిన ఘటన జవహర్‌నగర్ పరిధిలోని బాలాజీ నగర్‌లో చోటుచేసుకుంది. రోగి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్న రవి, చిట్టీ దంపతుల కూతురు రీనా అనారోగ్యంతో బాధపడుతుండడంతో చికిత్స నిమిత్తం బాలాజీ నగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో అడ్మిట్ చేశారు. అయితే నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్లు, నర్సులు గ్లూకోజ్ పెట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే గ్లూకోస్ పెట్టిన వెంటనే రక్తం కారుతుందని తల్లి చెప్పడంతో నర్సు వచ్చి సరిచేసి ఇక ఏమి కాదు అని చెప్పి తిరిగి వెళ్ళిపోయింది. అయినా అలాగే రక్తం కారడంతో రోగి వేసుకున్న గౌను, మంచంతో పాటు రోగి పూర్తిగా రక్తంతో తడిసిపోయింది. కొంత సమయం తరువాత గమనించిన నర్సు రక్తాన్ని పూర్తిగా ఎవరికి కనిపించకుండా తుడిచి వేసింది. గమనించిన తల్లి దండ్రులు కొన్ని వీడియోలు ఫోటోలు తీసి మీడియాకు సమాచారం అందించారు. శనివారం ఉదయం రోగి బంధువులు ఆస్పత్రి వద్ద నిరసనకు దిగారు. తల్లిదండ్రుల సమాచారం మేరకు ఉదయాన్నే ఆస్పత్రికి వెళ్లిన మీడియా ప్రతినిధులు రీనా విషయం గురించి అడగగా ఆస్పత్రి సిబ్బంది మీకు ఇక్కడ ఏమి పని అంటూ మీడియా ప్రతినిధులను, రోగి కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురిచేశారు. ఇదే విషయమై ఆస్పత్రి ప్రధాన డాక్టర్‌ను సంప్రదించాలని ప్రయత్నించగా రెండు రోజుల నుంచి అందుబాటులో లేరని, బయటకు వెళ్లారని సమాచారం. ఫోన్‌లో ప్రయత్నించగా కలవ లేదు. జవహర్ నగర్‌లోని పరిసర ప్రాంతంలోని ప్రజలు గవర్నమెంట్ ఆస్పత్రిలో సరైన వసతులు లేవని, ప్రాణ భయంతో ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. పేద ప్రజలు నివసించే ప్రాంతం ఇదే కాగా అదునుగా భావించి కొన్ని ప్రయివేటు ఆస్పత్రులు సరైన వైద్యం అందించకపోగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఈ విధంగా భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇకనైనా జిల్లా మెడికల్ అధికారులు ఇట్టి ఆస్పత్రులపై తగు చర్యలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

మాకు న్యాయం చేయండి..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ కిరాయిదారుడు బలవంతంగా తమ ఇంటి తాళాలను పగులగొట్టి కబ్జాకు పాల్పడమే కాకుండా సదరు ఇంటి యజమాని భార్య, కుమార్తెను బెది రించిన సంఘటన శుక్రవారం అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ ముందు బాధితురాలు విలేకరులతో మాట్లాడుతూ.. మహరాజ్ గంజ్ ప్రాంతానికి చెంది న దామర కృష్ణకుమార్, అనురాధ దంపతులు, వీరికి ముగ్గురు సంతానం. వీరికీ చెందిన 300 గజాల స్థలంలో వంద సంవత్సరాల క్రితం పురాతన ఇళ్లు ఉంది. ఇదే ఇంటిలో ఆయిదుగురు కిరాయిదారులు అద్దెకు ఉంటున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం దామర కృష్ణకుమార్ గుండెపోటుతో చనిపోయారు. దీంతో ఆ ఇంటిని ఖాళీ చేసి వేరే ఇంటి వద్ద నివాసం ఉంటున్నారు. కాగా 2019లో కిరాయిదారుడు కన్నయ్య ఇంటిని కబ్జా చేస్తున్నాడని తెలియడంతో అతన్ని ఖాళీ చేయించాల్సిందిగా చెప్పడంతో దానికి కన్నయ్య తాను ఖాళీ చేయనని కోర్టుకు ఫీల్ దాఖలు చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ 8న కన్నయ్య ఆయనకుమారులు ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. విషయం తెలుసుకునీ అఫ్జల్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీ సులు మీ ఇంటికి మీరే తాళాలు వేసుకోమని చెప్పడంతో తామే తాళాలు వేసుకు న్నామన్నారు. మరల రెండు రోజుల క్రితం కన్నయ్య అయన కుమారులు ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి చొరబడి ఇంటికి మరమ్మతు పనులు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తాము తమ కుమార్తె ఇంటికి వెళ్లి మా ఇంటి తాళాలు ఎందుకు పగులగొట్టావని ప్రశ్నించడంతో ఈ ఇల్లు మాది అని కన్నయ్య వారి తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే మీ అంతూ చూస్తామని బెదిరించి అసభ్య పదజాలంతో దూషించాడని వారు తెలిపారు ఈ విషయంలో అఫ్జల్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో అరేకెపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తా నుంచి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ పాల్గొన్నారు. చేవెళ్ల ఎంపీగా పోటీ చేస్తున్నా పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆల్విన్ కాలని డివిజన్ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సాయి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా



ఎమ్మెల్యే కెపి.వివేకానంద

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ ద్వారా నియోజకవర్గంలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు



- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు అవ్వడం ఖాయమని కాంగ్రెస్ ఎంపీ.అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి జోస్యం చెప్పారు. శనివారం జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణా గౌడ్, సయ్యద్ రషీద్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారీగా పట్నం సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఆమెతో పాటు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిలు కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం శుభసూచకమని తెలిపారు. దేశంలో, మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించబోతుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని భారీ మెజారిటీతో పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించి సీఎం.ఏ.రేవంత్ రెడ్డికి బహుమానం అందజేస్తామని అందుకు కార్యకర్తలు నాయకులు కంకణ బద్ధులై పనిచేయాలని సూచించారు. చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపులో భాగస్వామ్యం అయ్యేందుకు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ
- డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం 129 సూరారం డివిజన్ సోనియా గాంధీ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ మరో వైపు తమ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ...మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బషీరుద్దీన్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివగుప్త, ఆవుల నాగేష్, రాణి, సీనియర్ నాయకులు మధుమోహన్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అరుణ, జైనుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల కాంగ్రెస్ ఆగమవవుడు ఖాయం




- బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం
- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అబద్ధాల కాంగ్రెస్ పార్టీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆగమవుడు ఖాయమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి కోరుతూ డివిజన్ పరిధి షిరిడి హిల్స్‌తో పాటు పలు బస్తీలలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా రాజకీయాలకతీతంగా ప్రజాసేవలో నిమగ్నమై ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించిన సమాజ సేవకుడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లోనే ప్రజలను సంక్షోభంలోకి నెట్టిందని పరిపాలన విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. మనకు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకులు కావాలి కానీ, పదవుల కోసం పాకులాడే నాయకుడు అవసరమా అని ఇలాంటి నాయకులను మే 13న జరిగే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మల్కాజిగిరి ఎంపీగా రాగిడిని ఆశీర్వదించాలని కారు గుర్తు పై ఓటు వేయాలని కరపత్రాలు పంచుతూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే మహిళలకు సముచిత గౌరవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ లేబెట్, సుభాష్ నగర్, ఎస్.ఆర్. నాయక్ నగర్, సూరారం కాలనీలలో డివిజన్‌కు చెందిన మహిళా నాయకురాలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ఆడబిడ్డకు కేసీఆర్ కిట్, వివాహం అయ్యే యువతులకు కళ్యాణ లక్ష్మి, వృద్ధ మహిళలకు ఆసరా పెన్షన్, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ వంటి వాటితో మహిళలకు సముచిత గౌరవం అందించిన నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మన సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకే మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, మహిళా నాయకురాలు వరలక్ష్మి, అమృత, పద్మ, నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ టాపర్ చరిష్మాను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని శనివారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్‌కు చెందిన చరిష్మా వనపల్లిని ఎమ్మెల్యే కేపీ.వివేకానందద్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ నేటి సమాజంలో బాలురకు సమానంగా అన్ని రంగాల్లో పోటీపడుతూ బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థిని చరిష్మా వనపల్లిని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలో స్టేట్ టాపర్‌గా నిలిచిన చరిష్మా వనపల్లికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. వివేకానద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళిక, పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహము వలన అద్భుతమైన ఫలితాలు సాధ్యమవతాయని పేర్కొన్నారు. ఈ ఫలితాలు కేవలం కొంతమంది విద్యార్థులకు పరిమితం కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్ల రవికుమార్, ప్రసూన నగర్ కాలనీ అధ్యక్షులు రాంచందర్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం ఢీకొట్టడంతో స్టాఫ్ నర్స్ మృతి





నవతెలంగాణ-కూకట్‌పల్లి

ద్విచక్ర వాహనం పై వెళ్తున్న మహిళను, వెనక నుంచి వచ్చిన డీసీఎం వాహనం ఢీ కొట్టడంతో, ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి సి ఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మూడు గంటల సమయంలో, కూకట్ పల్లి నెక్సాస్ షో రూమ్ ముందు, డీసీఎం నెంబర్ ఏపి 29, 2977 అతి వేగంగా వెనుక నుంచి వచ్చి, ముందు స్కూటీ పై ప్రయాణిస్తున్న ప్రశాంతి (37)ని ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. ఆమె కేపీహెచ్‌బీ కాలనిలోని రవి హాస్పిటల్‌లో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తుందని తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించామని సిఐ కృష్ణ మోహన్ తెలిపారు.

అంగన్వాడి విద్యార్థులకు పట్టాలు పంపిణీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారి విద్యార్థులకు ఆట, పాటల ద్వారా మెరుగైన విద్యను అందజేస్తున్నామని జగద్గిరిగుట్ట సెక్టార్ అంగన్ వాడి సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట సెక్టార్ కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతంలోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన వార్షిక స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మార్కుల పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో 3 నుంచి 6 ఏండ్ల చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల నుండి అందజేస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందజేయాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, తులసి, అరుణ, జరీనా, అయాలు కరుణ, నర్మదతో పాటు తల్లితండ్రులు, పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మరణించిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ... దోమడుగులోని తన ఇంటి నుంచి గాజులరామారంలో తన ఆటో రిపేరింగ్ ఇచ్చిన మెకానిక్ షాప్‌కు బయలు దేరాడు... మార్గమధ్యంలో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో ఆది (19) అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి సంవత్సరంన్నర క్రితమే నవ్యతో వివాహం అయింది. పిల్లలు కూడా లేకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పట్నం సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పార్టీ ప్రచార కార్యాచరణ పై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి. ఈ సందర్భంగా కోటింరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రోజు వారీగా చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారాలు అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించి, కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అందరం కలసి కట్టుగా మరింత కృషి చేసి అత్యధిక మెజారిటీ ఓట్లు వేయించాలని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, ఆకుల నరేందర్, కొన్నింటి శామ్యూల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బంధిగ బాలనర్సింహా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శేఖర్ గజానంద్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో రంజిత్ రెడ్డి కుమారుడు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా.. ఆయన కుమారుడు రాజ్ ఆర్యన్ రెడ్డి, మరియు గొట్టిముక్కల వెంకటేశ్వర రావులు పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, పాదయాత్రలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్‌లోని దీనబంధు కాలనీ, ప్రగతినగర్, పాపిరెడ్డి నగర్ లలో ప్రచారంలో పాల్గొన్నారు.

కీర్తన బృందం నాట్యం మనోహరం



నవతెలంగాణ-కల్చరల్

బెంగళూర్ కు చెందిన ప్రముఖ కూచిపూడి నాట్య గురువు కీర్తన తన శిష్య బృందం తో కలసి నల్లకుంట వద్దనున్న శంకర మఠం ప్రాంగణంలో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు నిర్వహణలో కూ చిపూడి నాట్య ప్రదర్శన చేశారు.ముందుగా కీర్తన గణపతి స్తుతి తో ప్రదర్శన ఆరంభించి జయదేవుని అష్టపదులు రసరమ్యంగా నర్తించారు. ఆమె శిష్యులు శాన్వి, తేజస్విని, వాన్య,ఖ్యాతి లు పార్వతీ వల్లభ అంశాన్ని ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ పత్రికా రచయిత గుండు వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ శాస్త్రీయ కళలు మహర్షులు యోగులు అందించిన వరాలు అన్నారు. నాట్యంలో ప్రదర్శించే ముద్రలు పద భంగిమలు క్రమశిక్షణ ఏకాగ్రత నేర్పుతాయనీ అన్నారు.శృంగేరి శంకర మఠం కార్యనిర్వహణ అధికారి కృష్ణా రావు సౌజన్యం తో జరిగిన కార్యక్రమానికి యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు తరంగిణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వహకులు పద్మజ విశ్వాస్ నృత్య కళా కారులకు జ్ఞాపికలు బహుకరించారు

బైక్ ర్యాలీలో ఎంపీ సునీతా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంఎస్‌సి అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమాన్ వద్ద నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో మల్కాజిగిరి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చా ర్జి కొలన్ హనుమంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పున్నారెడ్డి మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అనంతరం సప్తపది గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నిర్వహిం చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్‌సిసెల్ నాయకు లు, ఎస్టీసెల్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయ కులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ఎస్ యూఐ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయ కులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం..

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి పరిధిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మల్కాజిగిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పున్నారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, సీనియ ర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, బొంగునూరి కిషోర్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మైనారిటీ నాయకులు, ఎస్‌సి సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



విసీపై చర్యలు తీసుకోవాలి



- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్నికల నియమావళినీ ఉల్లగించిన జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి కట్టా నరసింహా రెడ్డి పైన తగు చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ అన్నారు. ఎన్నికల కోడ్‌నీ విస్మరించిన వీసీపై చర్యలు తీసుకోవాలని శనివారం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్.కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంల దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హద్దులు మీరుతున్న జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వ విద్యాలయం ఉపకులపతి కట్టా నరసింహా రెడ్డి ఆగడాల గురించి ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా కూడా లెక్క చెయ్యకుండా అక్రమంగా పాలక వర్గ అనుమతి లేకుండా కొత్త చాంబర్లు నిర్మించడం, వాటిని ఎన్నికల నియమావళినీ తుంగలో తొక్కి ప్రారంభించారన్నారు. ఆయనకు ప్రభుత్వంతో పని లేదు చట్టాలు అన్నా, రూల్స్ అన్నా గౌరవం లేదు. ఆయన రాసిందే రాత, పాడిందే పాట, ఏం చేసిన అడిగేవారు లేరు అనే అహంకారమన్నారు. అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం కొల్లగొట్టాడు. ఈ క్రమంలో గుట్టు చప్పుడు కాకుండా పత్రికలకు ప్రభుత్వానికి తెలియకుండా ఏకంగా లక్షల రూపాయలు పోసి ఒక డైరెక్టర్ విభాగంను ముఖ్యమంత్రి కార్యాలయం కన్నా హంగులతో ఆఘమేఘాల పైన పనులు పూర్తి చేసి ప్రారంభించారన్నారు. ఆ కార్యాలయం తయారు చేయడానికి ఏ విధమైన అనుమతులు తీసుకు న్నాడు. అనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియ పరచాలన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని కాంక్షిస్తూ, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ శ్రేణులు పాండురంగ నగర్‌లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, మూసాపేట్ మహంకాళీ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు, పాండురంగ నగర్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మూసాపేట్ ఓల్డ్ విలేజ్‌లో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఇంటింటికీ తిరిగి, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఒక్కసారి మోసపోయింది చాలు అని, మళ్లీ మాటలతో మభ్యపెట్టే పార్టీల మాయలో పడవద్దని ఆయన ఓటర్లకు సూచించారు. పార్లమెంటులో తెలంగాణ వాణి వినిపించాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కర్క స్వామి, తుకారాం, సత్యనారాయణ,విష్ణు,రాజ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ వినాయక రావునగర్‌లో శనివారం ఉదయం మాజీ డిప్యూటీ మేయర్ ప్రస్తుత కార్పొరేటర్ బాబా పసివుద్దీన్ సతీమణి హబీబా సుల్తానాల డివిజన్‌లో పర్యటించారు. అనంతరం స్థానిక ప్రజలను కలిసి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజల సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్థానిక మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్, నరసింహ రసాల, సరళ, కవిత తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ సెంటర్ పరిశీలన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 పరిధిలోని యూసుఫ్‌గూడా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈవీఎం బాక్స్‌లను భద్రపరిచే డీఆర్‌సీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం స్పెషల్ ఆఫీసర్ జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సరోజ్ కుమార్ (ఐఏ ఎస్) అధికారులతో కలిసి డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించారు. అదే విధంగా సికింద్రాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ లోని జూబ్లీ హిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ఆఆర్‌ఓ/ఏఆర్‌ఓ దశరథ్ సింగ్ రాథోడ్ ఏఆర్‌ఓ/ఆర్‌డీఓ సికింద్రాబాద్, ఖైరతా బాద్ ఎమ్మార్వో నయూముద్దీన్ ఏఆర్‌ఓ సర్కిల్ 19 ఈఈ రాజ్ కుమార్, ఏసిపి రాణి, ఏఎంసీ కమల్, ఏఎంసీ బాలరాజు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

- కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్
- హబ్సిగూడా కార్పొరేటర్ ఆధ్వర్యంలో రక్తదానం





నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి డాక్టర్ భరత్ సౌజన్యంతో డివిజన్‌లో గల గోకలే నగర్ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం కార్యక్రమంలో 48 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడతూ వేసవి కాలంలో రక్తపు నిలువలు చాలా తక్కువగా ఉంటాయని, ఇప్పుడు మీరు ఇచ్చే రక్తం ఎంతోమంది అభాగ్యలకు ఆసరా అవుతుందన్నారు. మీరిచ్చే రక్తం వేరొకరికి జీవితం, ఒకరి దానం-మరొకరి ప్రాణం, రక్తదానం చేయండి ప్రాణ దాతలుకండి హబ్సిగూడా కార్పొరేటర్ చేతన హరీష్ అన్నారు.రక్తదానం చేసిన వారికి దాతలకు ఆమె ప్రశంసా పత్రాలు అందజేశారు అందరికీ ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరీష్ కక్కిరేణి హరీష్, సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు ,చెల్లోజు ఎల్లాచారి, గడ్డం సాయికిరణ్, దారం వెంకటేష్ గుప్తా, చింతకింది ప్రవీణ్, రమేష్ నాయక్ భరత్ ,శశి కుమార్ ,బొడ్డుపల్లి వెంకటేష్ ఇతర దాతలు మరియు ట్రస్ట్ ప్రతినిధులు , ప్రసాద్, అనిత శ్రావణ్, పాల్గొన్నారు.

నగరంలో గంజాయి చాక్లెట్ల విక్రయం

- రూ.1.50లక్షల విలువగల చాక్లెట్లు, ద్విచక్రవాహనం స్వాధీనం
- రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గంజాయి చాక్లెట్లు విక్ర యి స్తున్న ఇద్దరు నిందితులను వేర్వేరు కేసుల్లో టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి రూ.1.50లక్షల విలువ గల 800గ్రాముల గంజాయి చాక్లెట్లు, సెల్ ఫోన్‌తోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం డీసీపీ రష్మి పెరు మాళ్ తెలిపిన వివరాల మేరకు బాలాపూర్ కు చెందిన ఎండీ మాజీద్ వ్యాపారం చేస్తున్నాడు. సులు వుగా డబ్బులు సంపాదిం చాలని కంచన్‌బాగ్ పోలీస్ స్టేష న్ పరిధిలో గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్నాడు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన రాజన్‌సింగ్ అనే వ్యాపారీకి రూ.8000 చెల్లించి నాలుగు కిలోల గంజాయి చాక్లెట్లను కొరియర్ ద్వారా తెప్పించు కున్నాడు. పాతబస్తీలో ఒక్కో చాక్లెట్‌ను 40రూపాయలకు విక్రయిస్తున్నాడు. సమా చారం అందు కున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.



మరో కేసులో కూక ట్‌పల్లికి చెందిన బీ.సత్య సాయి అనే నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతని నుంచి రూ.55వేల విలువగల రెండు కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.

జంట జలాశయాల సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర శివార్లలోని హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలను ఎండీ సుదర్శన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా అవుతున్న తాగునీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్ జలాశయం నుంచి 20 ఎంజీడీలు, హిమాయత్ సాగర్ నుంచి 8 ఎంజీడీల నీరు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ నీటిని ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్, గండిపేట్ కాండూట్ పరిధిలోని వర్టికల్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేసి ఆయా ప్రాంతాలకు సరఫరా చేస్తారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సీజీఎం దశరథ్ రెడ్డి, సంబధిత జీఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్‌లో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.1,2,3 వార్డులకు చెందిన వివిధ కుల సంఘాల నాయకులూ ఉద్యమకారులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్ని కల ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలో సాధారంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పార్టీలో మరిన్ని చేరికలు ఉంటా యని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పలువురు చేరుతున్నారని మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో కాం గ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. ఈ సంద ర్భంగా అరుణ్ యాదవ్, ముకేశ్ యాదవ్, డిఎమ్ అశోక్ ముదిరాజ్, అశోక్, దయామణి , దాల్‌రాజు, రాజు, జగదీష్, నాగరాజు, మైనారిటీలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పల్లె లక్ష్మణ్ గౌడ్, పార్టీ నాయకులూ జై ప్రకాష్, అమరేందర్ రెడ్డి, ముప్పిడి మధుకర్, ముప్పిడి గోపాల్, జమీల్, దేవుడు, బల్వం త్ రెడ్డి, వరద రాణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం





- వేసవి క్రీడల శిక్షణలో పాల్గొనండి
- డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు

నవతెలంగాణ-ఓయూ

స్థానికంగా ఉంటున్న విద్యార్థిని విద్యార్థులు యువత సంపూర్ణ ఫిట్ నెస్ కోసం జీహెచ్‌ఎంసీ నిర్వహిస్తున్న వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని జీహెచ్ ఎంసీఅడిషనల్ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు సూచించారు. శనివారం ఉదయం తార్నాక డివిజన్ లాలాపేట ప్రొఫె సర్ జయశంకర్ స్టేడియంలో ఆయన సికింద్రాబాద్ జోన్ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతోనే జీవితంలో అన్ని సాధ్యమని, విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని తమకిష్టమైన ఆటల్లో రాణించాలని దానికి మా కోచ్‌లు సలహాలు సూచనలు అందజేయనున్నట్టు యాదగిరిరావు చెప్పారు.ఈ సందర్భంగా ఆయనకు స్టేడియంలో ఉన్న పలు వివిధ క్రీడలకు సంబంధించిన రూమ్స్ కెళ్ళి శిక్షణను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వాకర్స్ గ్రౌండ్‌లో ఉదయం సమయంలో వాటర్ తో క్యూరింగ్ చేపించాలని గ్రౌండ్ నిర్వహణను గాడిలో పెట్టాలని సూచి ంచారు. అనంతరం జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఈ వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రౌండ్‌లో ఉండే సంబంధిత క్రీడ కోచ్ కలిసి 10 రూపాయల నామమాత్రపు ఫీజుల చెల్లించి క్రీడలలో పాల్గొనాలన్నారు. బ్యాడ్మింటెన్ కోసం 50 రూపాయలు చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు, వాకర్స్, గ్రౌండ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారి దృష్టికితీసుకువెళ్లారు. రానున్న 4రోజుల్లో సంబంధించిన క్రీడా మెటీరి యల్స్ అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం సూపర్‌వైజర్ కే. రాజేష్ వివిధ క్రీడల కోచ్‌లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం





నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ మద్దతుగా సనత్‌నగర్ నియో జకవర్గం బన్సీలాల్‌పేటలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం బన్సీలాల్‌పేట్‌లో బస్తీవాసులు వారికి అడుగ డుగునా నీరాజనం ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కి ఘన స్వాగతం పలికారు. పజ్జన్న గెలుపు ఖాయమని స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు సికింద్రాబాద్ అసెంబ్లీ పార్లమెంటరి ఇన్‌చార్జి మేడే రాజీవ్‌సాగర్, బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయ కులు రామేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి పద్మారావుగౌడ్‌ను భారీమెజారిటీతో మనమంతా గెలిపించుకుందామన్నారు. ఎంఎల్‌ఏ తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. గతంలో సికింద్రాబాద్ నుండీ ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్రం నుండీ ఒక్క రూపాయి కూడా తేలేదన్నారు. కిషన్ రెడ్డి జై శ్రీరాం, మోడీ అని చెప్పుకుంటూ ఓట్లు అడుగుతున్నాడని, దానం నాగేందర్ బీఆర్‌ఎస్ పార్టీ నుండి గెలిచి, వేరే పార్టీలోకి వెళ్ళాడన్నారు. రాబోయే రోజులు బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దానం నాగేందర్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటడో తెలియదని, దానం నాగేందర్ కు ఒక్కరు కూడాఓటు వేసే పరిస్థితి లేదన్నారు.

భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులదే

- ప్రొ.యోగేంద్రయాదవ్..ప్రొ.సుకుమార్ నారాయణ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్శిటీ లెఫ్ట్, దళిత బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "భారత దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలకు సవాళ్లు..పౌరులు, పౌర సంస్థల బాధ్యత" అనే అం శంపై ఆర్ట్స్ కళాశాల 121రూమ్‌లో చర్చను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యాదవ్,ఢిల్లీ యూనివర్సిటీ ప్రొ. సుకుమార్ నారాయణ ముఖ్య వక్తలుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ప్రొ.యోగేంద్ర యాదవ్, ప్రొ.సుకుమార్ నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత భారత ప్రజాస్వామ్య పరిస్థితి గురించి ఆందోళనలు వ్యక్తం చేశారు. భారత గణతంత్రం పౌరులకు సామాజిక-ఆర్థిక సమానత్వం అందించాల్సిన బాధ్యత గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలను విచ్ఛిన్నం చేయడానికి అధికారంలో ఉన్నవారు చేసే ప్రయత్నాలకు వ్యతిరే కంగా ఉద్యమించాలన్నారు. భావప్రకటనా స్వేచ్ఛకు కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. సామాజిక-ఆర్థిక అసమానతలను పరిష్కరించడానికి కుల గణన యొక్క అత్యవసర అవ సరాన్ని నొక్కిచెప్పారు. అంతేకాకుండా, ప్రజా స్వామ్యం, నిజమైన సారాంశం సమానత్వం, సంపద పంపిణీ, బలమైన ప్రతిపక్ష పార్టీలు , చట్టం యొక్క నిష్పాక్షికత మరియు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటమే అని ప్రజల సంక్షేమానికి సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యం అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కుతాడి అర్జున్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ బీనవేని రామ్ షెపర్డ్, డాక్టర్ కొండా నాగే శ్వరరావు, డాక్టర్ సమున్నత, డాక్టర్ వంశీధర్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ముస్లిం మహిళలు చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వపాలనకు, సీఎం రేవంత్‌రెడ్డి మేనిఫెస్టో ద్వారా చెప్పిన ఆరు గ్యారంటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆకర్షతులై నేడు తార్నాక డివిజన్‌లోని వీసీలాడ్జ్ బస్తీకి చెందిన పలు ముస్లిం మైనారిటీ మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లాలాపేటకు చెందిన సీనియర్ నాయకులు కొమురయ్య జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

తార్నాకలో కావ్య కిషన్‌రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా కిషన్‌రెడ్డిని మరో సారి గెలిపించాలని కోరుతూ శనివారం తార్నాకలో కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తికరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. పలు అపార్టుమెంట్ వాసులను, కాలనీ వాసులను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి అనూష, తార్నాక డివిజన్ అధ్యక్షురాలు సత్యవతి, తార్నాక అపార్టుమెంట్ వాసులు శ్రీనివాస్, శశాంత్, రాజశేఖర్, రామ్మోహన్‌రావు, కృష్ణరెడ్డి, దళిత కృష్ణ పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో తెలంగాణ ఆవిర్భావ వేడుక







నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లిలో 119వ డివిజన్‌లో బిఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొని బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి ఎన్నో కార్యాలు చేపట్టిందని ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతూ తెలంగాణ ప్రజలకు ఎంతో విశ్వాసాన్ని పెంపొందించిదన్నారు. పార్టీ పట్ల కార్యకర్తలు నాయకులు ప్రజలు విశ్వాసాన్ని ప్రకటిస్తు న్నారని, నిరంతరం వారి సంక్షేమాన్ని కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్, మాధవరంకృష్టారావు, నరసింహయాదవ్, జిందాబాద్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు యువకులు, మహిళలు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.

మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు

బోయిన్పల్లి ప్లే గ్రౌండ్ వద్ద మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శని వారం తెలంగాణ సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేకులు కట్ చేసి కార్యకర్తలకు ఉద్యమకారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రి క్యాంప్ కార్యాలయంలో వేడుకలు

బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణా తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, అభిమానులకు పార్టీ తరపున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జక్కుల మహేశ్వర్ రెడ్డి, మేకల రాము యాదవ్, మల్లేష్ యాదవ్, నగేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి హ్యాక్‌థన్ నిర్వహణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జి. నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మహిళల కోసం) ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్, డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్, పీఎస్‌జీ హై టెక్ కాలేజ్ కోయంబత్తూరు శాప్ ల్యాబ్స్ ఇండియా ప్రై.లి. లిమిటెడ్ వారి సహకారంతో శనివారం (తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయి హ్యాకథాన్ ప్రాంతీయ రౌండ్) నిర్వహించింది. ఇది క్రౌడ్ సోర్స్ డిసాస్టర్ మేనేజ్‌మెంట్, గ్రీన్ క్రెడిట్ మేనేజ్‌మెంట్, పునరుత్పాదక శక్తి హార్నెసింగ్ పవర్‌లో సవాళ్లకు సహకార పరిష్కారాల దిశగా పురో గతిలో ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుందని నిర్వా హ కులు తెలిపారు. తెలంగాణలో ఉన్న వివిధ ప్రసిద్ధ ఇంజనీ రింగ్ కళాశాలల నుండి 85 కంటే ఎక్కువ బృందాలు పాల్గొన్నాయని, క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడంలో అసాధారణమైన సృజ నాత్మకతతో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించినట్లు తెలిపారు. వివిధ కళాశాలలకు ప్రాతినిధ్యం వహిస్తూ, విస్తృత శ్రేణి దృక్కోణాలు, నైపు ణ్యాన్ని అందించిన విభిన్న విద్యార్థుల బృందం నుండి ప్రోగ్రామ్ ప్రయోజనం పొందిందన్నారు రేపటి విప్లవం కోసం సవాళ్లను పరిష్కరించడంలో బృందాలు విశేషమైన సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. బాలానగర్‌లోని ఎం ఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ చౌదరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారి ఉపన్యాసం లో హ్యాకెథ్సన్లు మెరు గు పరిచే విలువైన మార్గదర్శకత్వం, పేటెంట్ల ప్రాముఖ్యత, విద్యార్థులకు సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించారు. ప్రతి విద్యార్థి తమ వినూత్న ఆలోచనలతో వికసిత్ భారత్‌కు సహకరించాలని పేర్కొన్నారు. ప్రదర్శనలను మూల్యాంకనం చేయడానికి పలువురు వ్యక్తులు జ్యూరీ సభ్యులుగా ఆహ్వానించినట్లు తెలిపారు. వారిలో డాక్టర్ రవీందర్ నమిలికొండ, (2) బరద్వాజ్ అర్వపల్లి, (3) రాహుల్ వేనేపల్లి (4) డాక్టర్ హఫీజ్ బాషా (5) డా.కిరణ్ చక్రవర్తుల (6) సేతు శర్మ తదితరులను ఆహ్వానించినట్లు తెలిపారు.జి. రాఘవ రెడ్డి, చైర్మన్, జి. శ్రీవిద్యారెడ్డి వైస్ చైర్ పర్సన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు బృందాల వినూత్న ఆలోచనలు, బహుముఖ ప్రజెంటేషన్లను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రమేష్ రెడ్డి, డాక్టర్ ఎస్. కళ్యాణి, డీన్ ఐఅండ్ఐ, ఎం.వెంకటరమణారెడ్డి, మెకానికల్ డిపార్టుమెంట్ హెచ్‌ఓడి కార్యక్రమం లో పాల్గొన్న బృందాల విభిన్న దృక్కోణాలు, వారి అనువర్తన ప్రదర్శనలను అభినందించారు.

సివిల్ ర్యాంకర్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల సివిల్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 938 ర్యాంకు సాధించిన ఖమ్మం జిల్లాకు చెందిన రావూరి సాయి, అలేఖ్య శనివారం ఉస్మానియా యూనివర్సిటీకి తన డిగ్రీ కాన్వకేషన్ తీసుకో వడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ.డి. రవీందర్ ఆమెను సత్కరించి శుభాకాం క్షలు తెలియజేశారు. ఆమె డిగ్రీ కాన్వకేషన్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా ఓయూ ఉద్యో గ సంఘ నాయకులు జ్ఞానేశ్వర్, అక్బర్ బేగ్, విద్యార్థి నాయకులు సలీమ్ పాషలు కూడా ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ గారు ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో తీసుకుంటున్న చర్యలలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి విధులలో సమర్థవంతంగా పని చేస్తున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ హౌజ్ అధికారి జి రామకృష్ణను నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో అభినందించి రివార్డ్ అందించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

- నోడల్, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎంఎస్.ప్రియాంక శుక్లా



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎంఎస్.ప్రియాంక శుక్లా తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లాలో నోడల్, పోలీస్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జరిగిన సమావేశంలో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్‌సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, దవ్ భోశా జిల్లా ఎన్నికల అధికారి, గౌతమ్ ఎన్నికల పోలింగ్ సరళి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. పోలీస్ అధికారులు, ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేం దుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, అకౌంటింగ్ టీం, ఎంఎంసీ, ఎక్స్పెంజ్ సభ్యులు సమర్థ వంతంగా బాధ్యతలు నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ ఆదేశించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ, వీఎస్‌టీ, ఎంసీఎంసీ, నోడల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నారని ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 37,79,596 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 24/7 పర్యవేక్షణ చేస్తుంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చునూ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. డీసీపీ పద్మ పోలీస్ అబ్జర్వర్‌కి వివరిస్తూ ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇప్ప టికే బ్రీఫింగ్ ఇచ్చినట్టు తెలిపారు. పోలీ స్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి గుర్తించిన రూట్‌లలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామనీ, సరిహద్దు చెక్ పోస్టులలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిఘాతో నిరంతరం త నిఖీలు చేపడుతున్నామని వివరించా రు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చే సినట్టు తెలిపారు. తనిఖీలు ముమ్మ రంగా చేస్తున్నట్టు తెలిపారు. ఎంసీఎం సీ కమిటీ ద్వారా చెల్లింపుల వార్తలను గుర్తించడం,ప్రచురణ ముందస్తు అను మతుల్లేకుండా ప్రకటనలను ప్రచారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీ ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికీ పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించడంపై సమర్థవంతమైన చర్యలు తీసుకోడానికి సాధారణ ప్రజలు సీ విజిల్ యాప్‌ను ఉపయోగిం చవచ్చని తెలిపారు. ఈ యాప్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌కి సం బంధించిన ఫిర్యాదులను కేవలం 100 నిమిషాల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, డీసీపీ నిఖిత పంత్, డీసీపీ పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరి ప్రియ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ ప్రచారం





నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150వ డివిజన్‌లో శనివారం రాత్రి బీఆర్ఎస్ మల్కాజగి రి పార్లమెంటరీ, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థులు ప్రచారం నిర్వహిం చారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి నివేదితలను మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరి తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మోండా, రేతిఫైల్, బ్లూసీ హెూటల్ పరికి బస్తీలు, కాలనీల్లో తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అందరినీ పేరు పేరునా పలకరిస్తూ దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఓటర్లంతా రాగిడి లక్ష్మారెడ్డి, నివేదితకు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్ కే ఓటేస్తామంటూ స్పష్టం చేశారు. మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న గెలుపు తథ్యమన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ ఎన్నికల్లోనూ గులాబీ జెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నివేదిత స్పష్టం చేశారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ ఎన్నికల్లో గులాబీజెండాను గెలిపిం చా లని అందరికీ విన్నవించారు. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు ఆకుల హరితో పాటు సీనియర్ నాయకులు నర్సింహ ముదిరాజ్, సుజన్, దాసరి కర్ణ కుమార్, నారాయణ, భవాని, సువర్ణ, అని త, మాధురి, చిత్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

వికలాంగులను మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

వికలాంగుల పెన్షన్లు పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గత వంద రోజుల పాలనలో ఆ హామీని నెరవేర్చకుండా వికలాంగులను మోసం చేసిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. వీహెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ఓయూ టెక్నాలజీ కాలేజీ ఆడిటోరియంలో జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మం దకృష్ణ మాదిగ మాట్లాడుతూ కుటుంబాలకు బారమై, ఎన్నో అవమానాలు పడుతూ భారంగా బతికిన వికలాంగుల సమా జానికి వీహెచ్‌పీఎస్ ఉద్యమం వల్లనే గౌరవం, గుర్తింపు లభించిందని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల హామీని ఎందుకు అమలు చేయలేదని అన్నారు. రూ.6000 పెన్షన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతా మన్నారు. అందుకోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తా నన్నారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, వియచ్ పీ ఎస్ కోర్‌కమిటీ చైర్మెన్‌గోపాల్‌రావు,జాతీయనాయకులుఅందే రాంబాబు, పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యం





- బీసీ జనసభ

నవతెలంగాణ-బంజారాహిల్స్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యం పోరాటాలకు సిద్ధం కావాలని ఓయూ ఉద్యమ నేత,బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మే రకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ బీసీ జనసభ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వకుండానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని ఆరోపించారు.అలా అయితే బీసీ డిక్లరేషన్ పేరుతో వెనకబడిన వర్గాలను దగా చేయడమేనని అన్నారు. ఇంకెంత కాలం బీసీ వర్గాలను మోసం చేస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా 24 వేల మంది ఓబీసీలు కొత్త నాయకులుగా ఎదిగివస్తారని చెబుతున్న రాహుల్ మాటలకు, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేద న్నారు. ఎన్నికల్లో వాగ్దా నాలు చేయటం ఓబీసీల ఓట్లను కొల్లగొట్టటం రివాజుగా మారిందని విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కులగణన చేసి, 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే స్థానిక సంస్థకు ఎన్నికలు నిర్మావహించాలన్నారు. ఆ ప్రకటన చేసిన తర్వాతే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీల ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బి.సి డిక్లరేషన్ డిమాండ్ల సాధన లక్ష్యం : ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో బి.సిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బీసీడిక్లరేషన్‌లో మరెన్నో పథకాలను ప్రకటించారు. దీనిలో భాగంగా తొమ్మిది తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు.1 ప్రభుత్వ సివిల్ కనస్ట్రక్షన్ అండ్ మెయిన్‌టెన్స్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, 2,మొదటి అసెంబ్లీ సెషన్స్‌లో బీసీ సబ్ ప్లాన్‌కు నిధులు మంజూరు, 3.బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు కేటాయింపు, 4.ఎం.బి.సి సంక్షేమ మంత్రిత్వశాఖ, 5.బీసీ ప్రెస్ క్లబ్ లు, ఐక్యతా భవనాలు, స్టడీ సర్కిల్లు, 6,క్యాంటీన్లు,బి.సి లకు కొత్త గురుకులాలు, 7.వృత్తి బజార్లు ఏర్పాటు, 8.బీసీకుల వృత్తుల కార్పొరేషన్లకు విరివిగా నిధులు ఇచ్చి, పాలక మండల్లను నియమించడం, 9,కామారెడ్డి డిక్లరేషన్లలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడం గమనార్హమన్నారు. అదే విధంగా రైతులకు రుణమాఫీ తదితర ఎన్నికల హామీలను పలాన రోజున చేస్తామని పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో చెపుతున్న కాంగ్రెస్ బి.సి లకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మెన్ సాయిని నరేందర్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బి.సి టైమ్స్ ఎడిటర్ సంగెం సూర్యారావు, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దా ర్ పుట్టం పురుషోత్తం, బి.సి యునై టెడ్ ఫ్రంట్ పార్టీ అధ్యక్షులు పాలూరు రామకృష్ణ, ఆల్ ఇండియా ఒబిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కరుణాకర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ నది వెంబడి నడక ఓ గొప్ప అనుభూతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వీవోహెచ్ బ్యాడ్జీ -2024 కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కార్డి యాలజిస్ట్, డాక్టర్ హైదర్ మూసీ నదితో హైదరాబాదీలకు ఉన్న భావోద్వేగ బంధాన్ని గుర్తుచేస్తూ 'మూసీకి నా హదయంలో ప్రత్యేక ప్రాముఖ్యత' ఉంది అని చెప్పారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (డీహెచ్ఏటీ) సహకారంతో ఐకోమోస్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్ నిర్వహించారు. డీహెచ్ఏటీ చైర్మెన్ ఇఆర్ వేదకుమార్ మణికొండ నేతత్వంలో 60 మందితో కలిసి నది గొప్ప చరిత్రను, వర్తమానంలో దాని ప్రాముఖ్యతను, దాని వైభవాన్ని తిరిగి తీసుకురావడం, పౌరసమాజం కూడా మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం పై అవసరాన్ని తెలియ చెయటానికి నదీ తీరం వెంబడి ఒక నడకను సాగించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వరకు ఈ యాత్ర సాగింది. ప్రకతి, సంస్కృతి మధ్య ఆకర్షణీయమైన సంబంధాన్ని వివరిస్తూ వాటిని కాపాడుకోవడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఐకోమోస్ ఇండియా కార్యదర్శి ఏఆర్. నితిన్ సిన్హా మాట్లాడుతూ ప్రకతికి, సాంస్కృతిక వారసత్వానికి మధ్య ఉన్న కీలకమైన సంబంధాన్ని తెలుపుతూ, కొనసాగుతున్న పరివర్తనల నేపథ్యంలో అదశ్యం కాకుండా వాటి పరిరక్షణ ఆవశ్యకతను నొక్కిచెప్పారు. కళాకారులు లక్ష్మి నారాయణ, గణేష్, విఓహెచ్ కార్యక్రమంపై ప్రశంసలు కురిపించారు. అవార్డు ప్రదానోత్సవంలో కళాత్మక ప్రదర్శనలను అందిస్తామని హామీ ఇచ్చారు. హెరిటేజ్ జోన్ లో మూసీ నది ప్రాముఖ్యత, నిర్మాణ పరిణామంలో దాని పాత్రపై డాక్టర్ వసంత శోభ సవివరమైన అవగాహన కల్పించారు. అంతరించిపోతున్న మన వారసత్వాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ యోధుడిగా మారాల్సిన ఆవశ్యకతను ఇందిరా కొల్లి నొక్కి చెప్పారు. జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఏఆర్ ప్రగతి మాట్లాడుతూ ఈ కార్యక మంలో భాగస్వాములైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఏఆర్ బిందు భార్గవి వీవోహెచ్ బ్యాడ్జ్ కార్యక్రమం 6వ సెషన్‌ను ముగించారు.ఈ కార్యక్రమంలో బైజర్, రఘు, ఇబ్రహీం, పౌరసమాజం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ ఉషోదయ కళాశాల విద్యార్థులు







నవతెలంగాణ - హస్తినాపురం

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో గల ఎస్.కే.డీనగర్ కాలనీలోని శ్రీఉషోదయ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారని కళాశాల చైర్మెన్ రాజిరెడ్డి కరస్పాండెంట్ జిల్లెల సురేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా తక్కువ ఫీజులతో అత్యున్నత ఫలి తాలను అందించడమే తమ లక్ష్యమని అందుకు నిదర్శనమే ఇంటర్మీడియట్ ఫలి తాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లి తండ్రు లకి శ్రీఉషోదయ కళాశాల తరపున శుభా కాంక్షలు తెలియజేశారు.ఇంటర్ మొ దటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను బి.నవీన్‌సాయి (467),ఎన్.శ్రీచరణ్ (465),షేక్ బాబా పక్కృద్దీన్ (462), డి.దీక్షిత(462), ఏం.యాగమయ్య(462), వై.సోమిరెడ్డి (462), బైపీసీ మొదటి సంవత్సర విభాగంలో (440) మార్కులకుగాను ఈ.శ్రీకార్తికేయ (425), కే.ప్రశాంత్ కుమార్ (425) మార్కులను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను ఎం.హారిక (977),ఎన్.మనీష్ రామస్వామి 974, బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్.మౌనిక గోపాల్ (971) మార్కులను సాధిం చారని కర స్పాండెంట్ సురేష్ తెలిపారు.

స్ట్రాంగ్‌రూమ్‌ని పరిశీలించిన అధికారిని



నవతెలంగాణ-కంటోన్మెంట్

చత్తీస్‌ఘడ్ ఐఏఎస్ వారిని ప్రియాంకశుక్ల శనివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ మల్కాజిగిరి పార్లమెంటు స్ట్రాంగ్ రూమును శనివారం పరిశీలించారు. కంటోన్మెంట్ అసెంబ్లీ రిటైనింగ్ అధికారి సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి బేగంపేటలోని వెస్లీ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో సదస్సు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం "పార్లమెంటు ఎన్నికలు-కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సంతోష్‌నగర్ ఐ.ఎస్ సదన్ చౌరస్తాలోని సీఐటీయూ కార్యాలయం (ఆలంఖుద్ మీరి భవన్)లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.మీనా, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సద స్సుకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఈశ్వరరావు, డా.ఇక్బాల్ అహ్మద్ జావేద్, మీసాల శ్రావణ్ కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి పాల్గొంటారన్నారు. కార్మికులు,ఉద్యోగులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓటర్లలో ధైర్యం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్ : ఏసీపీ



నవతెలంగాణ-హాయత్ నగర్

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ధైర్యంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని అందుకు సంబంధించిన తగు ఏర్పాట్లు చేశామని వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి తెలిపారు. శనివారం హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత హాయత్ నగర్,మునగానూర్,కోహెడ,తొరూర్ గ్రామాల పరిధిలో పలు విభాగాల సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లలో ధైర్యం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్ అని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజలకు ఓటు వేసే విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.ఆయన వెంట హాయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-హాయత్ నగర్

కార్మిక వ్యతిరేక, మతోన్మాద, అభివృద్ధి నిరోధక, కార్పొరేట్ అనుకూల బీజేపీని ఓడించి,భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను, కాపాడు కోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శనివారం ఆటో నగర్ లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి అధ్యక్షతన ఎన్నికలు కార్మికుల కార్తివ్యం అనే సదస్సు నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు కార్మికులకు ఉద్యోగు లకు ఎంతో కీలకమైనవన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించిందని దుయ్యబట్టారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాసి, సామాన్యులపైన భారాలను మోపిందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కార్మిక వర్గ ఐక్యతను భంగం చేసి యాజమాన్యాలకు ప్రయోజనాలు దెబ్బతీసిన బీజేపీని ఓడించాలని హితబోధ చేశారు. సంవత్సరమునకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానంటూ యువతరాన్ని మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వారికి కట్టబెడుతున్నదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. తదనంతరం జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను ఖూనీ చేసిన బిజెపిని ఓడించాలని, వామపక్ష లౌకిక శక్తుల్ని గెలిపించాలని, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్ కు ఎల్బీనగర్ పరిధిలో ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం వీరయ్య, సిహెచ్ వెంకన్న, సీఐటీయూ నాయకులు జి చైతన్య, భీమా నాయక్, లింగం యాదవ్, క్రీడా నాయకులు టి.రాములు, బాలకష్ణ, శివుడు, రావుల రాజు, యాదయ్య శ్రీదేవి, సుభద్ర, సుగుణ, ఎల్లయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తుకు ఓటు ఒక ఆయుధం

- సీఈఓ వికాస్ రాజ్
- సీఈఓ వికాస్ రాజ్‌కు, డీజీపీ రవి గుప్తకు ఓటర్ స్లిప్, స్టిక్కర్ అందజేసిన రోనాల్డ్ రోస్





నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మే 13న జరిగే ఓటింగ్ రోజున తమ ఓటు వేసే బాధ్యతను మరచిపోవద్దని రాష్ట్ర ఎన్నికల సీఇఓ వికాస్ రాజ్ అన్నారు. శనివారం ఎస్.ఆర్.నగర్‌లో సీఇఓ ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్, పోలింగ్ తేదీతో పాటు ఓటరుగా గర్వ పడుతున్నాను అనే స్టిక్కర్‌ను సీఈఓ వికాస్ రాజ్‌కు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అందజేశారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లా డుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్య మనుగడ దేశ భవిష్యత్తుకు ఓటు ఒక ఆయుధం లాంటిదని పార్లమెంట్ ఎన్నికలు మే 13న ఓటింగ్‌ను ప్రజాస్వామ్య పండుగగా భావించాలన్నారు. ఎపిక్ కార్డు ఉంటే సరిపోదని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో సరి చూసుకో వాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంటింటికీ ఓటర్ స్లిప్, స్టిక్కర్ పంపిణీ వివరాలను సీఈఓకు వివరించారు. ప్రతీ ఇంటికి వెళ్లి బీఎల్‌ఓలు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు స్టిక్కర్ పంపిణీ చేస్తున్నారని, గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ సారి ఎక్కువ శాతం స్లిప్‌ల పంపిణీ చేయనున్నట్టు కమిషనర్ సీఈఓకు వివరించారు.

అంతకు ముందు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ డీజీపీ రవి గుప్త ఇంటికి వెళ్లి ఓటర్ స్లిప్, స్టిక్కర్ ను అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో మే 13వ తేదీన ఓటింగ్‌కు ఏర్పాటుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అప్పుడే తమకు నచ్చిన నాయకుని ఎన్నుకొనే అవకాశం ఉంటుందని డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బీ హేమంత్ సహదేవ్ రావు, జూబ్లీహిల్స్, బేగంపేట డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తండ్రి, ఇద్దరు కుమారులకు కిడ్నీల్లో రాళ్లు!



- ఏఐఎన్‌యూలో తాజాగా చిన్న కుమారుడికి తొలగింపు
- ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్యపరీక్షలు చేయించాలి : ఏఐఎన్‌యూ యూరాలజిస్టు డాక్టర్ దీపక్ రాగూరి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కిడ్నీలలో రాళ్లు ఏర్పడటం సర్వసాధారణంగానే చూస్తుంటాం. కానీ ఒకే కుటుంబంలో తండ్రికి, ఇద్దరు కుమారులకు కూడా అదే సమస్య ఉండటం కొంత అరుదు గానే సంభవిస్తుంది. నగరానికి చెందిన ఓ కుటుంబంలో సరిగ్గా ఇలాగే జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ రాగూరి వెల్లడించారు. "ఆ కుటుంబంలో తండ్రికి, 13 ఏండ్ల వయసున్న పెద్ద కుమారుడికి గతంలో కిడ్నీలలో రాళ్లు తొలగించగా, 9 ఏండ్ల వయసున్న చిన్న కుమారుడికి కూడా ఇప్పుడు రాళ్లు ఏర్పడటంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. పైపెచ్చు, ఆ బాలుడికి ఎడమవైపు మూత్రపిండంలో ఒకటి, మూత్రనాళంలో మరొకటి రాళ్లు ఉన్నాయి. దాంతో తీవ్రమైన నొప్పి రావడంతో వెంటనే శస్త్రచికిత్స చేసి తొలగించాల్సి వచ్చింది. కుడివైపు కూడా అతడికి నొప్పి మొదలైంది. చూస్తే అక్కడ కూడా రాయి ఉంది. అయితే సాధారణంగా ఒకేసారి రెండు వైపులా కిడ్నీలో రాళ్లు తొలగించం. అందువల్ల దానికి మరో సారి చేయాల్సి ఉంటుంది. దీన్ని వారసత్వం అని చెప్పలేము గానీ, కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఉంటే మాత్రం కొంచెం అప్రమత్తం కావడం మంచిది" అని చెప్పారు. పిల్లలకు ఒకసారి కిడ్నీలో రాళ్లు వస్తే, తర్వాత ఎప్పటికప్పుడు తగిన సమయంలో వైద్య పరీక్షలు చేయించాలని డాక్టర్ రాగూరి సూచించారు. సమగ్ర మెటబాలిక్ ఎవాల్యుయేషన్ చేయిస్తే, చికిత్స చేయదగ్గ కారకాలను నివారించవచ్చని ఆయన చెప్పారు. పిల్లలకు ఆహారం విషయంలో నియంత్రణలు పెట్టలేమని, ఎదిగే వయసులో వారికి అన్నిరకాల పోషకాలు అవసరమన్నారు. దానికితోడు ఆటపాటల్లో మునిగిపోయే పిల్లలు నీళ్లు కూడా అంతగా తాగరని తెలిపారు. ఒకవేళ పిల్లలకు కిడ్నీలో రాళ్లు ఉన్నట్టు గుర్తిస్తే, తర్వాత వైద్యులు చెప్పినట్టు ఎప్పటికప్పుడు ఫాలో-అప్ చేయించాలని సూచించారు. దానివల్ల యూరిక్ ఆమ్లం అధికంగా ఉన్నా, లేదా పారాథైరాయిడ్ హార్మోన్ కారణంగా కాల్షియం డిపాజిట్లు అధికంగా ఉన్నా తెలుస్తుందనీ, వాటికి చికిత్స చేయొచ్చని వివరించారు.



ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన మోడీ ప్రభుత్వం

- టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం రామకష్ణ పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్ 1, 2లో గడప గడపకు పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కుమారుడు గడ్డం ఆర్యన్ రెడ్డి తో కలిసి ప్రచార నిర్వహించారు. అయన మాట్లాడుతూ వందరోజులో ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, హరినాథ్ రెడ్డి, టీపీసీసీ ఎన్నికల ఇన్‌చార్జి నిజాంముదిన్, రమేష్, యాదవ రెడ్డి,లింగస్వామి గౌడ్,జ్ఞానేశ్వర్ యాదవ్, పగడాల శ్రీశైలం,అక్బర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నిషణాను ఎవరూ చెరిపి వేయలేరు



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

కేసీఆర్ నిషణాను ఎవరు చెరిపి వేయలేరని , తెలంగాణ అంటే కేసీఆర్ అని కేసీఆర్ అంటే తెలంగాణ అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆర్కే పురంలోని సురభి హెూటల్ లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో కష్టపడి మంచి మెజార్టీతో గెలిపించారని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే ఉత్సాహంతో పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 63 లక్షల మంది సభ్యత్వం కలిగిన పార్టీ అని, కొంతమంది నాయకులు స్వలాభం కోసం పార్టీ మారుతున్నారని అన్నారు. స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన నాయకులకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వ్యాపారస్తులు రాజకీయంలోకి వస్తే లాభనష్టాలను బేరీజు వేసుకొని పనిచేస్తారని తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవ చేసే బడుగు బలహీనవర్గాల నాయకుడైన కాసానిని గెలిపిద్దామన్నారు. 70 ఏండ్ల పైబడిన కేసీఆర్ ఎండిన పంటలు పరిశీలిస్తుంటే, ముఖ్యమంత్రి ఏమో ఐపీఎల్ మ్యాచ్‌లను చూసి సేద తీరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులకు పాలన చేతకాక, గత ప్రభుత్వం చేసిన అభివద్ధిని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ సీఎంకు ప్రజా సమస్యలపై అవగాహనలేదని, ప్రజలకు ఏమి కావాలో ఆలోచించే వ్యక్తి కాదన్నారు. ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ శ్రీధర్, పార్టీ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, నియోజక వర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, రామ్ నరసింహ గౌడ్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహిళ ఆద్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి, మంత్రి రవీందర్ రావు, దుబ్బాక శేఖర్, రామాచారి, గొడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



- పార్టీ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లెలగూడలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, గడ్డం రంజిత్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన వారేనని గుర్తు చేశారు. ఎవ్వరికి తెలియని వాళ్లని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు తెలిసే విధంగా ఒక గుర్తింపును ఇచ్చారని దాన్ని మర్చిపోయి ఈరోజు వారి స్వలాభం కోసం అధికార పార్టీలలో చేరారని తెలిపారు. గుర్తింపునిచ్చిన పార్టీకి నమ్మకద్రోహం చేసిన అభ్యర్థులను ఓడించి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, మేయర్ దుర్గా దీప్ లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ, కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్

ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి నివారి నివాసం లో రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ఉప్పల శ్రీనివాస్ గుప్తకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, అందరినీ కలుపుకొని ముందుకు పోవాలన్నారు. ప్రచార సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు శాయశక్తుల కృషి చేస్తాననిఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

కూరగాయల మార్కెట్ స్థలాన్ని మార్చాలి

- మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ప్రజా ప్రయోజనాల దష్ట్యా కూరగాయల మార్కెట్‌ను గతంలో నిర్వహించిన ప్రభుత్వ స్థలంలో నిర్వహించాలని అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్ లోని తన కార్యాలయంలో కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా అవసరాల దష్ట్యా గ్రామాల్లో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. దాంతో స్థానికులకు, రైతులకు ఎంతో మేలు చేరుకు రిందని, రైతులు కూడా నేరుగా సంతలో కూరగాయలు విక్రయించే అవకాశం ఉండేదన్నారు. అందులో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో కూరగాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కాలక్రమేణా అక్కడ నుంచి సంతను గ్రామ పంచాయతీ పరిధిలోని కవాడిపల్లి, బలిజ గూడ, సత్తుపల్లి, బండ రావిరాల, చిన్న రావిరాల గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పైకి తరలించి ప్రతీ ఆదివారం కూరగాయల సంత నిర్వహిస్తుండడంతో స్థానికులకు, వాహనా దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు పై గత కొంతకాలంగా సంత నిర్వహించడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆందోళన చెందుతు న్నారన్నారు. అలాగే మైనింగ్ ప్రాంతాల నుంచి భారీ వాహనాలు వస్తుండడంతో ఇక్కడ ట్రాఫిక్ జామ్ సమస్య వస్తున్నదని, స్థానిక పోలీసులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అతివేగంగా వచ్చే టిప్పర్‌లకు ప్రజలు భయపడుతూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన సంతతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కొందరి అనాలోచిత నిర్ణయాల వల్ల సంతను రోడ్డు పైకి తీసుకురావడంతో సమస్యగా మారిందని తెలిపారు. అలాగే కూరగాయల విక్రేత దారుల వద్ద నుంచి కొంత మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని దీనిని మానుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ 24 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్కే పురం డివిజన్‌లో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజల గుండెల్లో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కొంౖద శ్రీనివాస్, శ్రీరాములు, మహమూద్ జాహెద్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, బాలు శ్రీ, జగన్ , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : రామ్ లక్ష్మణ్

సంతోష్ నగర్ : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పార్టీ సీనియర్ నాయకులు రామ్ లక్ష్మణ్ అన్నారు. శనివారం చంపాపేట్ ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు రామ్ లక్ష్మణ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగరవేసి నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ గల భారతదేశంలో భారత రాష్ట్ర సమితిది ప్రత్యేక చరిత్ర అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బైగల్ల రాము, రామ్ లక్ష్మణ్ ,సిరికొండ నరసింహారెడ్డి, కిరణ్ ,అభిభూ,పండు, మమ్మద్ ,సాయి, ఖదీర్ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు





సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయాలి

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపు

నవతెలంగాణ-నాగోల్

కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమెకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్డుషో, కార్నర్ మీటింగ్‌ను ఆదివారం సాయంత్రం వనస్థలిపురం రైతు బజార్ వద్ద నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్తా తెలిపారు. శనివారం వనస్థలిపురం పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్తా, మల్‌రెడ్డి రాంరెడ్డి, జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ముద్ద రామ్మోహన్ గౌడ్ ,వజీర్ ప్రకాష్ గౌడ్ లు పాల్గొన్నారు. అనంతరం రైతు బజార్ వద్ద కార్నర్ మీటింగ్ జరగనున్న వేదికను కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ఈ రోడ్డుషోలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం సాయంత్రం4 గంటల 30 నిమిషాలకు స్వాగతం పలుకుతూ వనస్థలిపురం, సుష్మ చౌరస్తాలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీదుగా రైతు బజార్ వద్ద వరకు ర్యాలీ గా రోడ్ షో చేరుకుంటుందని.. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు

లయన్స్ క్లబ్ లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ - మీర్ పేట్

జిల్లెలగూడ లయన్స్ క్లబ్, లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో టీవీ మెడిసిటీ సౌజన్యంతో జిల్లెలగూడ లార్డ్స్ స్కూల్‌లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ విజయవంతం అయ్యిందని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిత్యం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లెలగూడ గీతాంజలి లయన్స్ క్లబ్, లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరిహర నారాయన్ భట్టాడ్, 2వ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి, రీజినల్ చైర్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లెలగూడ అధ్యక్షుడు హరిబాబు, జోనల్ చైర్‌పర్సన్ బీరం రాజేశ్వర్ రెడ్డి, లార్డ్స్ డైరెక్టర్ శ్రీలత, మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్, క్లబ్ సభ్యులు, లార్డ్స్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భానుడి ఉగ్రరూపం..!



- నిప్పుల కొలిమిని తలపించిన ఎండ

నవతెలంగాణ-సంతోష్ నగర్

పెరుగుతున్న ఎండలు దడ పుట్టిస్తున్నాయి. గరిష్ఠ స్థాయికి చేరిన ఉష్ణోగ్రతలతో జనం అల్లాడిపోతున్నారు. పక్షాదులు తల్లడిల్లి పోతున్నాయి. శనివారం కర్మన్ ఘాట్ మీసేవ వద్ద భానుడి భగభగ లకు జనం విలవిలలాడారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరగగా మధ్యాహ్నం వరకు మండిపోయింది. వివిధ పనుల కోసం బయటకు వచ్చిన జనం ఎండ నుంచి తలదాచుకునేందుకు నానా తిప్పలు పడాల్సి వచ్చింది. మధ్యాహ్నం వేళ రంగారెడ్డి జిల్లా కర్మన్ ఘాట్ మీసేవ కేంద్రాల వద్ద ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ళు, వీధులు కర్ఫ్యూను తలపించాయి. పలు కాలనీ ప్రాంతాల్లో ఎండ తీవ్రత మరింతగా పెరిగింది. వివిధ అవసరాల కోసం బయటకు వచ్చిన జనం ఎండ వేడిని తట్టుకోలేక చెట్ల కిందకు చేరారు. ఇండ్లల్లో, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగింది. ఎండ తీవ్రతతో వేసవి వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. కూలర్ల విక్రయాలు పెరిగాయి. మండుతున్న ఎండలతో జిల్లాలో విద్యుత్ వినియోగం అధికమైంది. ఓవైపు వేడి, మరోవైపు వడగాళ్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.





పురుషాధిక్య సమాజంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినా ఆ మహిళా నాయకులకు సరైన గౌరవం ఉండదు. నిర్ణయాల్లో సముచిత స్థానం ఇవ్వరు. పురుషులే పెత్తనం చెలాయిస్తుంటారు. ప్రజాప్రతినిధులైనా తమ హక్కు గురించి మాట్లాడలేని వారెందరో మన సమాజంలో ఉన్నారు. అలాంటి మహిళా నాయకులను శక్తివంతం చేసేందుకు ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ షీ రిప్రజెంట్స్ ఏడు రోజుల నాయకత్వ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజకీయ మైదానంలో సమానత్వం కోసం కృషి చేస్తోంది. స్థానికంగా ఎన్నికైన పట్టణ, గ్రామీణ మహిళా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ సంస్థ గురించి మరిన్ని వివరాలు...

మైదానాన్ని సమం చేసేందుకు

అస్సాంకు చెందిన సహనాజ్ ఖానోమ్‌కు అవినీతి వల్ల తన ప్రాంతంలోని నిరుపేద ప్రజలు ప్రభుత్వ పథకాలకు ఎలా దూరమవుతున్నారో గమనించే వరకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేదు. 2014లో తన ప్రాంతంలో మార్పు తెచ్చేందుకు ఆమె మెరిగావ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు నిలబడి కమిషనర్ అయ్యారు. 2022లో కూడా తిరిగి ఎన్నికయ్యారు. స్థానికంగా ఎన్నికైన మహిళా ప్రతినిధుల కోసం ఢిల్లీలో రూపొందించబడిన ఏడు రోజుల నాయకత్వ కార్యక్రమమైన షీ రిప్రజెంట్స్‌లో పాల్గొన్న 55 మంది మహిళా ప్రతినిధులలో ఆమె కూడా ఉన్నారు.

సానుకూల స్ఫూర్తితో...

'సవాళ్లను ఎదుర్కొన్న వివిధ రంగాలకు చెందిన అనేక మంది మహిళలను కలిశాను. అసమానతలతో ఎలా పోరాడుతున్నారో, వారి గొంతులను ఎలా వినిపిస్తున్నారో తెలుసుకున్నాను. ఈ అనుభవాలు సానుకూల స్ఫూర్తిని నాలో కలిగించాయి' అని సహనాజ్ చెప్పారు. పార్టీ సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉండటమే రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన విలువ అని ఆమె ఈ కార్యక్రమం నుండి తెలుసుకున్నారు. అందుకే కార్యక్రమం తర్వాత ఆమె తన పార్టీ సభ్యులతో సబంధాలు మెరుగుపరుచుకున్నారు. కార్యక్రమాలను అమలు చేయడంలో వారిని కూడా భాగస్వాములను చేశారు. జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ సహనాజ్ మహిళా ప్రజాప్రతినిధి అయినందున ఆమెను అప్పటి వరకు వెనక వరుసలో కూర్చోబెట్టేవారు. దీనికి వ్యతిరేకంగా ఆమె ఎప్పుడూ తన స్వరాన్ని పెంచలేదు. 'ప్రోగ్రామ్‌లో శిక్షణ తీసుకున్న తర్వాత నా స్థానాన్ని నేను నిలబెట్టుకోవడం కోసం స్వరాన్ని పెంచాను' అని ఆమె చెప్పారు.

భిన్నమైన సవాళ్లు

2020లో ప్రారంభమైన షీ రిప్రజెంట్స్ అనేది ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ నిర్వహించే కార్యక్రమాలలో ఒకటి. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఇది రాజకీయాలపై ఆసక్తి ఉన్న వారు అట్టడుగు స్థాయి నుండి ఎలా వెళ్లాలో అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. రాజకీయాల విషయంలో పురుషులతో పోలిస్తే మహిళలకు భిన్నమైన సవాళ్లు ఉంటాయని ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ సహ వ్యవస్థాపకురాలు హేమాక్షి మేఘాని అంటున్నారు.



పురుషులు, మహిళలతో కలిసి కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించిన తర్వాత ఇది ఆమె గ్రహించారు. అందుకే మహిళల కోసం ప్రత్యేక కోహోర్ట్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. అందులో వారు తమ సవాళ్ల గురించి మాట్లాడవచ్చు. రాజకీయ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా రాజకీయాల్లో చేరేందుకు ఆసక్తి చూపే మహిళలకు ఆన్‌లైన్‌లో ఆమె శిక్షణ ఇస్తున్నారు.

7 రోజుల కార్యక్రమం

'రాజకీయాల్లో మహిళలను ప్రోత్సహించడం, నైపుణ్యాలు, జ్ఞానం, నాయకత్వంతో వారిని సన్నద్ధం చేసి ఇతర మహిళలకు రోల్ మోడల్‌లను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాం' అని మేఘాని చెప్పారు. దాని మొదటి రెండు కోహోర్ట్‌లలో ఎన్నికైన మహిళా ప్రతినిధులు, ఔత్సాహిక మహిళా రాజకీయ నాయకులు ఉన్నారు. అయితే 2022లో గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వాల నుండి ఎన్నికైన మహిళా ప్రతినిధుల కోసం మాత్రమే దీన్ని పరిమితం చేశారు. ఏడు రోజుల కార్యక్రమం పూర్తిగా విషయాలను మార్చలేనప్పటికీ కొంత వరకైనా వారిలో ఉత్సుకతను, జ్ఞానాన్ని నింపుతుందని సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్ పౌసలి సర్కార్ నమ్ముతున్నారు. ఇది మహిళా నాయకులు వారి తక్షణ రాజకీయ ప్రణాళికలను మెరుగ్గా రూపొందించడంలో సహాయపడుతుంది. ఏడు రోజుల పాటు రాజకీయాలకు సంబంధించిన అనేక విషయాలపై వారికి అవగాహన కల్పిస్తారు.



సవాళ్ల గురించి మాట్లాడతారు

మహిళల పట్ల ఉన్న వివక్షను అర్థం చేసుకోవడానికి కొన్ని కార్యకలాపాలు నిర్వహిస్తారు. మండల్ కమిషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు మొదలైనవాటితో సహా వివిధ అంశాలపై చర్చలు జరుపుతారు. మహిళలు తమ సవాళ్ల గురించి మాట్లాడతారు. ఆ సమస్యలు పరిష్కరించుకునేందుకు పద్ధతులు వెదుకుతారు. కొన్ని ప్రాంతాల్లో సమస్యలను ఎలా పరిష్కరించారో కూడా చర్చిస్తారు. గత ఏడాది 73, 74వ సవరణలు, ఎన్నికైన ప్రతినిధుల విధులు, బాధ్యతలు, ఎన్నికైన మహిళా ప్రతినిధులు ఎదుర్కొనే సవాళ్లు, నిధులు ఎలా కేటాయించ బడతాయి, ఎన్నికైన సంస్థలకు నిధులను సేకరించే ఇతర మార్గాలపై సెషన్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఈ మహిళలు పార్లమెంట్‌ను కూడా సందర్శి స్తారు. చివరి రెండు రోజులు అవగాహన ప్రచారాలు, వారి ప్రాంతాల్లోని కీలక అంశాలు, రాజకీయాల్లో సోషల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగించడంతో పాటు ఇతర విషయాలపై దృష్టి పెడుతుంది. మేఘాని ప్రకారం ఇప్పటివరకు షీ రిప్రజెంట్స్ 124 మంది మహిళా ప్రతినిధులతో నాలుగు కోహోర్ట్‌లను నిర్వహించింది. ఇది 21 నుండి 50 ఏండ్ల మధ్య వయసు గల మహిళల నుండి దరఖాస్తులను తీసుకుంటుంది. ఆ తర్వాత ఇంటర్వ్యూ ఉంటుంది. ■

విడుదల కోసం వేచి ఉంది

'మేము ప్రజలకు సేవ చేయాలని తపించే వారిని, నేర్చుకోవడానికి ఆసక్తి ఉన్న వారిని, స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తులను ఎన్నుకుంటాము. రాజకీయాల్లో చాలా మంది మహిళలకు నిర్ణయాధికార పదవులు ఇవ్వడం లేదు. మన పితృస్వామ్య సమాజంలో మహిళలకంటూ కొన్ని పాత్రలు నిర్వచించబడ్డాయి. రాజకీయ నాయకుడి గురించి మనల్ని అడిగినప్పుడు వెంటనే మన మనసులో కచ్చితంగా ఒక వృద్ధుడి ఇమేజ్ వస్తుంది. ఆ స్థానంలో చాలా అరుదుగా స్త్రీలు కనిపిస్తారు. రాజకీయ వాతావరణం కూడా మహిళలకు అనుకూలంగా లేదు. ప్రచారాల్లో టాయిలెట్లు అందుబాటులో లేకపోవడం, పరుష పదజాలం వాడటం కూడా ఇందులో భాగమే. మరో ప్రధాన సమస్య మహిళా రాజకీయ నాయకులకు రోల్ మోడల్స్ లేకపోవడం. ఇతర మహిళలు ఎవరైనా ఇలా చేయడం చూస్తే, నేను కూడా చేయగలనని వారు నమ్ముతారు. భారతీయ మహిళలకు అపారమైన సామర్థ్యం ఉంది. అయితే అది విడుదల కోసం వేచి ఉంది' అని అంటారు మేఘాని.

వడదెబ్బ తగిలితే...

ఎండల్లో ఎక్కువగా తిరిగేవారికి ఒక్కోసారి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. అందుకే ఎండలో బయటకు వెళ్ళాల్సి వస్తే గొడుగు, మంచినీళ్లు వంటివి వెంట తీసుకెళ్లాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. వడదెబ్బ తగిలినప్పుడు ఏం చేయాలో తెలుసుకుందాము.

- ఉల్లిగడ్డను మెత్తగా నూరి వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరానికి పైపూతగా రాయాలి.
- జీలకర్ర దోరగా వేయించి పొడిచేసి అరస్పూన్ పొడిని ఒకగ్లాసు నిమ్మరసంలో కలిపి ఉప్పు, పంచదార వేసుకొని తాగాలి.
- ఎండలో తిరిగి రాగానే లేదా నిద్రపోవడానికి ముందు చర్మాన్ని శుభ్రపరుచుకొని పౌడర్‌ను రాసుకోవాలి.
- మజ్జిగ తాగటం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.
- కీరదోస ముక్కల్ని రెండుపూటలా తినటం వల్ల దీనిలో ఉండే పోషకాలు డీహైడ్రేషన్‌ను దరిచేరనీయవు.
- శరీరంలో నీటిశాతం తగ్గకుండా వుండేందుకు పుచ్చకాయ, కొబ్బరినీళ్ళ, మంచినీళ్లు తరచూ తాగుతూ ఉండాలి.
- సలాడ్స్, తాజా కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ■



మోడీ నోట అబద్ధాల పాట

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారంలో శనివారం ఆమె మాట్లాడారు."నా కుటుంబం సహా చాలామంది ప్రధానులను చూశా. మా నానమ్మ ఇందిరాగాంధీ ఈ దేశం కోసం ప్రాణాలర్పించారు. మా నాన్న కూడా ప్రధానిగా సేవలందించారు. ఆయన చనిపోయినప్పుడు ముక్కలైన ఆ దేహాన్ని మా ఇంటికి తీసుకొచ్చారు. మన్మోహన్ సంస్కరణల విప్లవం తీసుకొచ్చారు. వాజ్‌పేయిా స్టేట్స్‌మన్. కానీ బహిరంగంగా అబద్ధాలు చెప్పే ప్రధానిని తొలిసారి చూస్తున్నా. నా తల్లిని, నానమ్మను, తాతయ్యను, సోదరుడు (రాహుల్)ను, నా భర్తను దూషిస్తున్నా రు. అలాంటి విమర్శలను పట్టించుకోను" అని ప్రియాంక అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంగళసూత్రాలు తీసుకెళ్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో చూసి భయంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

రాజ్యాంగం మార్పు ఖాయం

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తారని ప్రియాంక గాంధీ అన్నారు. "బీజేపీ నేతలు వివిధ సందర్భాల్లో రాజ్యాంగ మార్పు గురించి ప్రస్తావిస్తున్నారు. ప్రధాని ఆ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. ఇదంతా కాషాయ పార్టీ రాజకీయ ఎత్తుగడ. అధికారం చేజిక్కించుకు నేంతవరకు బీజేపీ ఇదే ఫాలో అవుతుంది. ఆ తర్వాత ముందు అనుకున్నదే అమలుచేస్తుంది. రాజ్యాంగాన్ని మార్చి సామాన్యుల హక్కులను హరించాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది" అని ఆరోపించారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని కూడా ఆపగల శక్తి మోడీకి ఉందని బీజేపీ నేతలు గొప్పలు చెబుతుంటారని, అలాంటప్పుడు దేశంలో ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక ఇబ్బందులను ఎందుకని అదుపు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు.

ప్రశ్నించే వారికి అవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీని ప్రజలు తిరస్కరించాలని కోరారు. డబ్బులు ఉన్నవాళ్లు పార్ట్‌టైం రాజకీయాలు చేస్తున్నారని, ఎన్నికల్లో పోటీకి వచ్చారని, ఎలాంటి వ్యాపారాలు లేని తాను పూర్తికాలం ప్రజల కోసమే పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజల కోసం పనిచేస్తున్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఎంపీలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి చట్టసభలలో ప్రశ్నించే వాడిని లేకుండా చేస్తున్నారని అన్నారు. రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న నరేంద్ర మోడీని ఓడించాలన్నారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై ప్రభు త్వాన్ని నిలదీయడం కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు అరుణజ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత ఇండియా బ్లాక్ అదృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

డిఎంకె సనాతన ధర్మంపై దాడి చేస్తుంటే వారిని మహారాష్ట్రకు ఆహ్వానించి గౌరవించారని మోడీ విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే సిఎఎను రద్దు చేస్తామంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రకటనలపై మోడీ తీవ్రంగా విమర్శించారు.

కరెంట్ కోతలు బాధాకరం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణకు బుల్లెట్ ట్రైన్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయి పట్టం గడితే రైతులను, కార్మికులను నిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు పదిసార్లు విద్యుత్ అంతరాయం కలగడం చూస్తుంటే బాధేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జరిగిన రైతు ఆత్మహత్యలు మళ్లీ పునరావృతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీకి.. బీఆర్‌ఎస్‌కు మధ్య జరుగుతున్న ధర్మ యుద్ధంలో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటేసి న్యాయం పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల ద్వారా మరో పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జయపాల్ యాదవ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ కన్సల్టెంట్లు !

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలోకి రావడానికి బీజేపీ కన్సల్టెన్సీలను నియమించింది. 'నేషన్ విత్ నమో' పేరుతో ఓ బృందం రాష్ట్రంలో తిరిగి ఓటర్ల వివరాలను సేకరించి విశ్లేషించింది. ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఈ బృందం తెలుసుకుంది. పార్టీ నాయకత్వానికి వాటిని చేరవేసింది. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించిన బీజేపీ నాయకత్వం, తన ప్రచారంలో వాటిని గొప్పగా చెప్పుకుంటూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసింది. వాస్తవానికి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఈ సమస్యలను ఎప్పుడో పరిష్కరించి ఉండాల్సింది. ఉదాహరణకు జమాతియా గిరిజనులకు చెందిన 80 ఆవాసాల కోసం నాలుగు అడుగుల ఎత్తులో సరిహద్దు గోడలు నిర్మించాల్సి ఉంది. ఎన్నికలకు ముందు వరకూ ఈ విషయాన్ని పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం, ఇటీవలే యుద్ధ ప్రాతిపదికపై వాటిని నిర్మించింది. అది కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందికి రాకుండా జాగ్రత్త పడి ఓ కాంట్రాక్టరుకు ఆ పనిని అప్పగించి పూర్తి చేయించింది.

ఇవన్నీ వారి పనులే

ఎన్నికల వ్యూహకర్తలు చేసే పనులు చాలానే ఉంటాయి. ఓటర్ల జాబితాలను సేకరించడం, అధ్యయనం చేయడం, విశ్లేషించడం, ప్రచార ఎత్తుగడలు రూపొందించడం, ఏయే అంశాలను ప్రస్తావించాలో నిర్ణయించడం, ఎక్కడ బహుమతులు పంచాలో గుర్తించడం, ఓటర్లను సమీకరించేందుకు చేయాల్సిన ప్రసంగాలను రూపొందించడం, సోషల్ మీడియాలో తప్పుడు వార్తలకు ప్రాచుర్యం కల్పించడం...ఈ పనులన్నింటినీ కన్సల్టెంట్లే పర్యవేక్షిస్తుంటారు.

తెలంగాణలో 'ఇన్‌క్లూజివ్ మైండ్స్'

తెలంగాణలో ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ 'ఇన్‌క్లూజివ్ మైండ్స్' సేవలను కాంగ్రెస్ ఉపయోగించుకుంటోంది. కేంద్ర కార్యాలయంలో ఉండి విధులు నిర్వర్తించే వారు కొందరైతే, క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ అసోసియేట్లు పనిచేస్తుంటారు. వీరు టెలిఫోన్ సర్వేలు కూడా చేస్తూ ఓటర్ల మనోగతాన్ని తెలుసుకుంటారు. ఇన్‌క్లూజివ్ మైండ్స్ సంస్థ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటనలు ఇస్తుంది. ఈ సంస్థ సిబ్బందిలో 20-30 శాతం మంది ఐఐటీలు, ఐదు శాతం మంది ఐఐఎంల నుంచి వచ్చిన వారే. క్షేత్ర స్థాయి సిబ్బంది సేకరించే సమాచారాన్ని వివిధ భాగాలుగా విభజించి, యాభై డాష్‌బోర్డులలో



ప్రదర్శిస్తారు. ఏ పోలింగ్ కేంద్రం పార్టీకి అనుకూలంగా ఉంది, ఏది వ్యతిరేకంగా ఉంది వంటి వివరాలను సైతం ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు.

తప్పుడు వార్తలు...విద్వేష పోస్టులు

ఎన్నికలలో విజయం సాధించాలంటే ఓటర్ల సమీకరణే అత్యంత ముఖ్యమైన అంశమని ఎన్నికల వ్యూహకర్త అభిమన్యు భారతి తెలిపారు. బీజేపీ విజయం సాధించాలంటే ముస్లింలకు వ్యతిరేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నదని అంటూ కాంగ్రెస్ గెలిస్తే ముస్లింలు మళ్లీ పెత్తనం చెలాయిస్తారని, వారిని నిలువరించకపోతే నేరాలు పెరుగుతాయని ప్రజలను హెచ్చరించాల్సి ఉంటుందని ఆర్‌ఎస్‌ఎస్‌కు సూచించినట్టు చెప్పారు. రాజకీయ పార్టీలు కన్సల్టెంట్లను ఉపయోగించుకొని తప్పుడు ప్రచారం, తప్పుడు సమాచారం, ఆన్‌లైన్ విద్వేషపూరిత ప్రచారం సాగిస్తాయని ఆల్ట్‌న్యూస్ వెబ్‌సైట్ సహ వ్యవస్థాపకుడు పార్తిక్ సిన్హా వివరించారు. 'ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో తప్పుడు వార్తలు, విద్వేష పోస్టులు పెరుగుతుంటాయి. ఫేస్‌బుక్‌లో ప్రకటనల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తారు. వాటిలో తప్పుడు సమాచారాన్ని, ద్వేషపూరిత ప్రసంగాలను పోస్టు చేస్తుంటారు. ఈ పనులన్నీ రాజకీయ కన్సల్టెన్సీలే చేస్తాయి' అని వివరించారు.

యువతే లక్ష్యంగా...

ఫేక్ న్యూస్‌కు ముస్లింలే లక్ష్యంగా మారుతున్నారని బూమ్ లైవ్ వెబ్‌సైట్ అంటోంది. ఏదైనా ఓ నియోజకవర్గంలో యువత ఓట్లు అధిక సంఖ్యలో ఉంటే మతపరమైన విభజన సృష్టించడం తేలిక అని హైదరాబాదులో ఎఫ్-జాక్ అనే కన్సల్టెన్సీని నడుపుతున్న మహమ్మద్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. 'యువతో అధిక భాగం ఏ రాజకీయ సిద్ధాంతానికీ కట్టుబడరు. నూతన ఆలోచనలు, భావాలను వారు స్వీకరిస్తారు. అందువల్ల వారి ఓట్లను సమీకరించడం సులభమవుతుంది' అని వివరించారు. ఆయన గతంలో ఓ కాంగ్రెస్ అభ్యర్థి తరఫున వ్యూహకర్తగా పనిచేశారు. ఇప్పుడు ఆ అభ్యర్థి బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు.

కుట్రలను ఛేదించాం..

తెలంగాణ గొంతుకను వినిపించాం...

బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆనాడు సమైక్యవాదుల కుట్రలను ఛేదించుకుని తెలంగాణను సాధించుకున్నామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ గొంతుకను పార్లమెంటులో వినిపించామని తెలిపారు. బీఆర్‌ఎస్ 24వ ఆవిర్భావ దినోత్సవా న్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్... గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. 2001లో శూన్యం లాంటి వాతావరణంలో కేసీఆర్... బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్) ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అనేక ప్రతికూలతల మధ్య స్వరాష్ట్రం కోసం పోరాడి, విజయం సాధించామని తెలిపారు. కేసీఆర్ నడిపిన ఉద్యమం అనేక రాష్ట్రాలకు, ప్రజాస్వామ్యవాదులకు దిక్సూచిగా నిలిచిందని వివరించారు. తెలంగాణ ప్రజల పోరాట పటిమ, సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందనీ, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమని అన్నారు. తొమ్మిదిన్నరేండ్ల తమ పాలనలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపామని వివరించారు. పార్టీని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న సదుద్దేశంతో టీఆర్‌ఎస్ పేరును బీఆర్‌ఎస్‌గా మార్చామని తెలిపారు. మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సాలాంటి రాష్ట్రాల్లో బీఆర్‌ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని చెప్పారు. దురదృష్టవశాత్తూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అనుకూల ఫలితాలు రాలేదని వాపోయారు. అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా పార్టీగా అండగా నిలబడి మద్దతిస్తున్న కార్యకర్తలు, నాయకులందరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

నైనితాల్ అడవుల్లో దావానలం

60 గంటలుగా చెలరేగుతున్న మంటలు

108 హెక్టార్లలో తగలబడిన అటవీభూములు

రంగంలోకి దిగిన సైన్యం

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ అడవుల్లో దావానలం చెలరేగింది. గత 60గంటలుగా సాగుతున్న ఈ కార్చిచ్చుతో ఇప్పటివరకు రాష్ట్రంలో పలుచోట్ల 108 హెక్టార్ల మేరా అటవీ భూములు తగలబడ్డాయి. నైనితాల్ జిల్లా ప్రధాన కేంద్రానికి సమీపంలోనే మంటలు చెలరేగడంతో ఆ పక్కనే గల హైకోర్టు కాలనీ ప్రాంత ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో ఇరుక్కున్నారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సైన్యాన్ని, అటవీశాఖ సిబ్బందిని రంగంలోకి దింపింది. ఆర్మీకి చెందిన ఎంఐ 17 హెలికాప్టర్లు భీమ్‌తాల్ సరస్సు నుంచి నీటిని తీసుకువచ్చి అడవీ ప్రాంతాలపై జల్లి మంటల ఉధృతిని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. చాలావరకు మంటలను అదుపు చేయగలిగినట్లు అధికారులు తెలిపారు. గత 24గంటల్లో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు 23 చోటు చేసుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి పుష్కర్ దామి అత్యవసర సమావేశం జరిపి పరిస్థితులను సమీక్షించారు.

మండుటెండలు

- పలు జిల్లాల్లో 45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు
- నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


భానుడు భగభగ మండిపోతున్నాడు. శనివారం నాడు కూడా రాష్ట్రంలో పలుచోట్ల 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో శనివారం అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయ్యింది. కరీంనగర్, జగిత్యాల, ములుగు, నల్లగొండ జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో వచ్చేమూడు రోజులు కూడా ఎండలు ఇదే రీతిలో ఉంటాయనీ, వేడుగాడ్పులు వీస్తాయని హెచ్చరించింది. అదే సమయంలో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని తెలిపింది.

జమ్మికుంట(కరీంనగర్)	45.4 డిగ్రీలు
మాడ్గులపల్లి(నల్లగొండ)	45.2 డిగ్రీలు
ములుగు	45.2 డిగ్రీలు
వెల్గటూరు(జగిత్యాల)	45.1 డిగ్రీలు
ధర్మవరం(ములుగు)	45.1 డిగ్రీలు

కేంద్రం ఈడీనీ దుర్వినియోగం చేస్తోంది

సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ అఫిడవిట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. మద్యం పాలసీ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోర్టు ఈడీకి సమాధానం కోరింది. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రిజాయిండర్ దాఖలు చేశారు. కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈడీని కేంద్రప్రభుత్వం ఏవిధంగా దుర్వినియోగం చేస్తుందనడానికి.. తన అరెస్టే నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు సమాన పోరాట స్థాయి కల్పించాలన్న ఆయన.. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకముందే, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాకముందే తనను అరెస్టు చేసిన తీరు ఈడీ ఏకపక్ష వైఖరిని తెలియజేస్తుందన్నారు. ఇదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో పైచేయి సాధించినట్టుగా ఆరోపించారు. మద్యం పాలసీ కేసుపై ముఖ్యమంత్రి స్పందిస్తూ దక్షిణాదికి చెందిన ఏ గ్రూప్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ నిధులు తీసుకున్నట్టుగా ఆధారాలు లేవన్నారు. గోవా ఎన్నికల ప్రచారంలో ఈ డబ్బును ఉపయోగించామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఒక్క రూపాయి కూడా రాలేదని, ఎలాంటి కచ్చితమైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమన్నారు.

జైలులో కేజ్రీవాల్ ఆరోగ్యంగానే : ఎయిమ్స్ మెడికల్ టీమ్

ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్టు ఎయిమ్స్‌కు చెందిన ఐదుగురు సభ్యుల మెడికల్ బోర్డు ధ్రువీకరించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిని మెడికల్ బోర్డు శనివారం పరిశీలించింది. సుమారు అరగంట సేపు సీఎంతో మాట్లాడిన ఎయిమ్స్ వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు రెండు యూనిట్ల ఇన్సులిన్ డోసును కొనసాగించాలని సూచించింది. మెడిసిన్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదని కూడా పేర్కొంది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డు ఏర్పాటైంది.

జహంగీర్‌ను గెలిపించుకుందాం..

ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకుందాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-నాగారం

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎండి జహంగీర్‌ను గెలిపించి, ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలోని ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలతో ఆమె మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం వచ్చినట్టయితే ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి రైతులు, కార్మికులను ఇబ్బందిపెడుతూ బడా కార్పొరేట్ సంస్థలతో అంటకాగుతోందని విమర్శించారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, నాయకులు జె.నర్సింహారావు, దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తా

- సీఎం రేవంత్‌రెడ్డికి మహేశ్వర్‌రెడ్డి సవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తాననీ, తన రాజీనామాకు సంబంధించి స్పీకర్ ఫార్మాట్‌లో ఓపెన్ లెటర్ పంపిస్తున్నానని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఆగస్టు 15 కల్లా రుణమాఫీ చేయకున్నా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ సీట్లు గెలవకున్నా రాజీనామా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే చెబుతున్నారనీ, అలా చేరే ఎమ్మెల్యేలందరికీ హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహించబోతున్నారా? అని ప్రశ్నించారు. రేవంత్, హరీశ్ తీరుపై తనకు అనుమానం కలుగుతోందన్నారు. హరీశ్‌రావుతో చాలెంజ్‌కి దిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లోషిండేను తయారు చేసుకునేందుకే ఈ నాటకాలన్నారు. హరీశ్‌రావుతో చాలెంజ్ వెనుక ఉన్న చీకటి ఒప్పందం ఏమిటో చెప్పాలని నిలదీశారు. పెద్దోళ్లపై రాయి వేస్తే పెద్దోడిని అవుతానని రేవంత్ అనుకుంటున్నారనీ, మోడీని విమర్శించే స్థాయి రేవంత్‌కు లేదని చెప్పారు.



సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) నేతల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వారు చర్చించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పరస్పరం వారు అభిప్రాయాలు, అంచనాలను నివేదించుకున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఇప్పటికే నామినేషన్ వేసి ప్రచారంలో ఉన్న విషయం తెలిసిందే. అక్కడ సీపీఐ(ఎం)కు మద్దతునివ్వడం మంచిదని ఆ పార్టీ సూచించింది. కాంగ్రెస్ అందుకు సిద్ధపడకపోయినా భువనగిరిలో సీపీఐ(ఎం) స్నేహపూర్వక పోటీ చేస్తూనే మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతునిస్తుందని ప్రకటించింది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగా కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించింది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం తెచ్చింది. ఇటీవల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చిన సమయంలోనూ ఈ విషయాలను చెప్పింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా కూటమి భాగస్వాములుగా బీజేపీని ఓడించడం కోసం భువనగిరిలో సీపీఐ(ఎం) నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలనీ, కాంగ్రెస్‌కు మద్దతునివ్వాలంటూ సీపీఐ(ఎం) ప్రతినిధి బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరినట్టు తెలిసింది. దీనిపై సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూనే సీఎం ప్రతిపాదనను పార్టీలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడింది. ఆదివారం సాయంత్రానికి తుదినిర్ణయం వెలువడే అవకాశమున్నట్టు తెలిసింది.

భువనగిరిలో పోటీ.. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు : తమ్మినేని



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు సీపీఐ(ఎం) ప్రతినిధి వర్గం చర్చించడానికి వెళ్లిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించామన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్నదని వివరించారు. అక్కడ పోటీ నుంచి సీపీఐ(ఎం) విరమించుకోవాలనీ, కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మిగతా 16 సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. భువనగిరిలో సీపీఐ(ఎం)కు కాంగ్రెస్ మద్దతివ్వాలని కోరారు. బీజేపీ, ఇతర శక్తులు గెలవకుండా ఉండాలంటే సీపీఐ(ఎం) పోటీ నుంచి విరమించుకుని కాంగ్రెస్‌కు మద్దతివ్వాలనీ, అందుకు సీఎం కొన్ని ప్రతిపాదనలు పెట్టారని చెప్పారు. వాటిపై తాము ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. పోటీలో కొనసాగాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. తమ నిర్ణయంలో మార్పు జరగాలంటే సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీలో చర్చించాల్సి ఉంటుందన్నారు. ఆ నిర్ణయాన్ని తర్వాత తెలియజేస్తామని అన్నారు. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు.

సీపీఐ(ఎం) సహకారంతో ముందుకెళ్తాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సీపీఐ(ఎం) నాయకులతో చర్చలు జరిపామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంతోపాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామన్నారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలను వారి ముందు పెట్టామని వివరించారు. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారని చెప్పారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేస్తామన్నారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా అధిష్టానంతో చర్చించి ఆదివారంలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారని అన్నారు. సీపీఐ(ఎం) సహకారంతో భవిష్యత్‌లో ముందుకెళ్తామని చెప్పారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందన్నారు.

ఎర్రగడ్డ డివిజన్‌లో కేటీఆర్ పాదయాత్ర

- పద్మారావును గెలిపించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శనివారం సాయంత్రం హైదరాబాద్ ఎర్రగడ్డ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ప్రతి షాపులోనూ వ్యాపారస్తులను పలకరిస్తూ.. కరపత్రాలు పంచుతూ బీఆర్ఎస్ చేసిన మంచి పనులను ఒకసారి జ్ఞాపకం చేసుకొని కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. మహిళలు కేటీఆర్‌తో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ నాయకులు సల్మాన్, జూబ్లీహిల్స్ ఇన్‌చార్జ్ సోహెల్, ఎంఎన్ శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్, షరీఫ్, జావీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పొద్దున లేస్తే అబద్ధాలే...

- కేసీఆర్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పొద్దున లేస్తే అబద్ధాలు చెప్పటం ఆనవాయితీగా మారిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ పర్యటన సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో విద్యుత్ సరఫరాలో పలుమార్లు అంతరాయం కలిగిందనే వార్తల్లో వాస్తవం లేదని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి మాజీ సీఎం చెప్పినదాంట్లో వాస్తవం లేదన్నారు. కేసీఆర్ ప్రకటనపై స్పందించి, స్థానిక విద్యుత్ అధికారులతో విచారణ చేయించగా, ఎలాంటి పవర్‌కట్ లేదనే విషయం తేలిందని స్పష్టం చేశారు. శ్రీనివాసగౌడ్ ఇంట్లోని డిజిటల్ మీటర్ ద్వారా ఏరియా ట్రాన్స్‌ఫార్మర్ రీడింగ్‌ను పరిశీలించినప్పుడు ఈ విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. గతంలో సూర్యాపేటలో పర్యటించినప్పుడు కూడా కేసీఆర్ ఇలాంటి అబద్ధాలనే వల్లే వేశారని భట్టి విమర్శించారు.

అబద్ధాల పునాదులపై సీఎం రేవంత్ ప్రస్థానం

- హరీశ్‌రావు సవాల్‌ను ఎందుకు స్వీకరించరు?
- హామీల అమలులో పూర్తిగా వైఫల్యం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానమే అబద్ధాలపునాదులపై నిలబడి ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో అయన మీడియాతో మాట్లాడారు. ఆయన ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు రాకపోతే తన సీటుకు ఎసరొస్తుందని ఆయన భయపడుతున్నారన్నారు. అందుకే దేవుళ్ల మీద ఓట్టు పెడుతున్నారని గుర్తు చేశారు. విశ్వాసాన్ని కోల్పోయిన వాళ్లే తడి బట్టల్తో గుడుల్లోకి వెళ్తారని చెప్పారు. రుణమాఫీ, గ్యారంటీలను అమలు చేయక పోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారనీ, దానిపై నేరుగా స్పందించకుండా మాటల గారడీతో ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శిం చారు.హరీశ్‌రావు ఉద్యమ ప్రారంభం నుంచి కేసీఆర్‌కు కుడి భుజంగా ఉన్నారని గుర్తు చేశారు. రేవంత్ సవాళ్లు చేస్తారు కానీ.. మాట మీద నిలబడరని ఎద్దేవా చేశారు.

నవచిత్రం

ఆధునిక సాంకేతిక హంగులతో శ్రీ సారథి స్టూడియోస్



హైదరాబాద్‌లో తెలుగు సినిమాకు ఐకాన్‌గా మొట్ట మొదటి స్టూడియోగా శ్రీ సారథీ స్టూడియోస్‌కు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. అలనాటి సినిమాలు మొదలుకుని, నేటి సినిమాల వరకు ఎన్నెన్నో సినిమాలు ఇక్కడ చిత్రీకరణలు జరుపుకున్నవే. మారుతున్న కాలానికి తగట్టు అధునాతన టెక్నాలజీతో అన్ని రకాల హంగులతో ఈ స్టూడియోస్‌ను తీర్చిదిద్దారు.

ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే అధునాతన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలను శ్రీ సారథీ స్టూడియోస్ ప్రారంభించింది. శుక్రవారం ఆహ్లాదభరిత వాతావరణంలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో డాల్బీ మిక్సింగ్ స్టూడియోను సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ప్రారంభించగా, సౌండ్ డిజైన్ స్టూడియోను సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర ఆరంభించారు.

ఈ సందర్భంగా శ్రీ సారథీ స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్ ఆర్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, 'మా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుంటూ మా స్టూడియోలో మొదలైన మొదటి సినిమా ప్రభాస్ నటిస్తున్న 'కల్కి' అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాం' అని అన్నారు.



సరికొత్త ముక్కోణ ప్రేమకథ

ఎస్ కే ఎస్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా శుక్రవారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హ్యూమన్ వాల్యూస్ ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ నిర్మిస్తున్నారు.

మురళీ అలకపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆంజనేయులు జక్క ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

దేవుడి పటాలపై చిత్రీకరించిన తొలి షాట్‌కు సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు క్లాప్ ఇవ్వగా, మరో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు కెమెరా స్విచ్చాన్ చేశారు.


ఈ సందర్భంగా నిర్మాత రాహుల్ శ్రీవాత్సవ్ ఎన్ మాట్లాడుతూ, 'మా ప్రొడక్షన్ నుంచి వస్తున్న మూడో చిత్రమిది. మా మొదటి సినిమాని సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేసుకున్నాం. రెండవ చిత్రాన్ని ఫిబ్రవరిలో మొదలుపెట్టాం. ప్రస్తుతం ఆ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. మూడో సినిమాకు శ్రీకారం చుట్టాం. దర్శకుడు మురళి చెప్పిన కథ నచ్చి ఈ సినిమాను ప్రారంభించాం. ఫ్రెష్ లవ్ స్టోరీ. ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాం. మూడు పాత్రల మధ్య సాగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. ముక్కోణపు ప్రేమ కథ అనే కంటే ప్రేమ, జీవితంలోని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉంటాయని చెప్పవచ్చు. ఆ ప్రేమ ఎలా విజయ తీరం చేరిందనేది ఆసక్తికరంగా మా దర్శకుడు తెరకెక్కించబోతున్నారు. మే రెండో వారంలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించి జూన్, జూలైలో చిత్రీకరణ కంప్లీట్ చేయాలనుకుంటున్నాం. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో సినిమాను విడుదల చేస్తాం' అని తెలిపారు.

'గ్రామీణ నేపథ్యంగా సాగే ప్రేమ కథా చిత్రమిది. ముగ్గురు పర్సన్స్ మధ్యన జరుగుతుంది. ప్రొడ్యూసర్స్‌కు ఈ కథ చెప్పగానే సబ్జెక్ట్ కొత్తగా ఉంది అని సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఒక మంచి మూవీతో త్వరలోనే మీ ముందుకు వస్తాం' అని దర్శకుడు మురళీ అలకపల్లి అన్నారు.

పవర్‌ఫుల్ కంటెంట్‌తో దీక్ష

ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్ సహ నిర్మాత కాగా, పూర్ణ వెంకటేష్ కో ప్రొడ్యూసర్. కిరణ్‌కుమార్, భవ్యశ్రీ జంటగా నటిస్తున్న ఈ చిత్రం శుక్రవారం ఫిలిం ఛాంబర్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, బ్రహ్మంగారి ఉపాసకులు బ్రహ్మశ్రీ డా॥ యోగానంద కృష్ణమాచార్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపుషాట్‌కు ఆర్.కె. గౌడ్ క్లాప్‌ను ఇవ్వగా, తూముకుంట నర్సారెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు, డా॥ యోగానందకృష్ణమాచార్య తొలిషాట్‌కు దర్శకత్వం వహించారు, జెవిఆర్, గురురాజ్‌లు స్క్రిప్ట్‌ను అందించారు.

ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ, 'మంచి కథ కుదరడంతో మళ్లీ ఈ చిత్రం ద్వారా దర్శక, నిర్మాతగా మీ ముందుకు వస్తున్నాను. ఇది మంచి కథాబలం ఉన్న సినిమా. అవార్డులు కూడా గెలుచుకునే అవకాశం ఉన్న కథ. మే 1వ తేదీ



నుంచి చిత్రీకరణ జరుగుతుంది. హైదరాబాద్‌తో పాటు దుబాయ్‌లో కూడా ఒక షెడ్యూల్ ఉంటుంది. దీక్ష, పట్టుదలతో ఏపని చేసినా తప్పకుండా సక్సెస్ అవుతుంది. పాటల రికార్డింగ్ కూడా పూర్తయ్యింది. ఈ సినిమా తర్వాత స్పోర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్‌లో మరో సినిమా చేయబోతున్నా. అందులో హీరో తేజ నెగెటివ్ రోల్ చేస్తున్నారు. సాంగ్స్ కూడా కంప్లీట్ అయ్యాయి' అని అన్నారు.



ఆటలు

ఢిల్లీ ధనాధన్

ఢిల్లీ 257/4, ముంబయి 247/9

- ముంబయిపై మెరుపు విజయం
- చెలరేగిన జేక్ ఫ్రేసర్, స్టబ్స్

ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు బాట పట్టింది. వరుసగా రెండో విజయం సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 17వ సీజన్‌లో ఐదో గెలుపు ఖాతాలో వేసుకుంది. భారీ స్కోర్ల థ్రిల్లర్‌లో ముంబయి ఇండియన్స్‌పై గెలుపొందిన ఢిల్లీ క్యాపిటల్స్.. పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. జేక్ ఫ్రేసర్ (84) మెరుపులతో తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ 257 పరుగుల భారీ స్కోరు చేయగా.. ఛేదనలో ముంబయి ఇండియన్స్ 247 పరుగులకు పరిమితమైంది. పది పరుగుల తేడాతో ఢిల్లీ జయకేతనం ఎగురవేసింది.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

ఐపీఎల్ 17వ సీజన్లో భారీ స్కోర్ల జోరు కొనసాగుతుంది. ఫిరోజ్ షా కోట్లలో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబయి ఇండియన్స్ థ్రిల్లర్‌లో ఆతిథ్య జట్టు పైచేయి సాధించింది. జేక్ ఫ్రేసర్ (84, 27 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సులు), ట్రిస్టన్ స్టబ్స్ (48 నాటౌట్, 25 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు), షాయ్ హెూప్ (41, 17 బంతుల్లో 5 సిక్సులు) చెలరేగటంతో తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 257 పరుగులు చేసింది. రికార్డు ఛేదనలో ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 247 పరుగులే చేసింది. తెలుగు తేజం తిలక్ వర్మ (63, 32 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు), హార్దిక్ పాండ్య (46, 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), టిమ్ డెవిడ్ (37, 17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) ఛేదనలో మెరిసినా.. ముంబయి ఇండియన్స్‌కు ఓటమి తప్పలేదు. సీజన్లో ఆరో పరాజయం చవిచూసిన హార్దిక్‌పాండ్య సేన ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ చిచ్చరపిడుగు జేక్ ఫ్రేసర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

పోరాడినా.. : ముంబయి ఇండియన్స్ లక్ష్యం 258 పరుగులు. గత మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 262 పరుగుల లక్ష్యాన్ని ఊదేయటంతో ముంబయి ఇండియన్స్ సైతం అదే బాటలో నడుస్తుందని అనుకున్నారు. కానీ ఆరంభం ముంబయి ఇండియన్స్‌కు కలిసి రాలేదు. ఓపెనర్లు ఇషాన్ కిషన్ (20), రోహిత్ శర్మ (8) సహా సూర్యకుమార్ యాదవ్ (26)లు పవర్‌ప్లేలోనే వికెట్ చేజార్చుకున్నారు. దీంతో ఆరు ఓవర్లలో 65 పరుగులకు ముంబయి ఇండియన్స్ 3 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ముంబయి లక్ష్యం దిశగా సాగుతుందని అనిపించలేదు. కానీ తెలుగు తేజం తిలక్ వర్మ (63), కెప్టెన్ హార్దిక్ పాండ్య (46) ముంబయి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. తిలక్ వర్మ నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో అర్థ సెంచరీ బాదగా.. పాండ్య సైతం ఓ ఎండ్‌లో దంచికొట్టాడు. ఈ ఇద్దరి నిష్క్రమణతో మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్ చేతుల్లోకి వెళ్లింది. టిమ్ డెవిడ్ (37) డెత్ ఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో ముంబయి ఆశలను సజీవంగా నిలిపాడు. ఆఖరు ఓవర్లో 24 పరుగులు అవసరం కాగా.. ముంబయి ఇండియన్స్ ఆశించిన ప్రదర్శన చేయలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేశ్ కుమార్ (3/59), రాషిక్ సాలెం (3/34), ఖలీల్ అహ్మద్ (2/45) వికెట్ల వేటలో ఆకట్టుకున్నారు. 20 ఓవర్లలో 9 వికెట్లకు ముంబయి ఇండియన్స్ 247 పరుగులే చేసింది. 10 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపొందింది.



బ్రేక్ లేని జేక్: యువ ఓపెనర్ జేక్ ఫ్రేసర్ (84) ధనాధన్ దంచికొట్టడంతో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోరు చేసింది. 8 ఫోర్లు, 3 సిక్సర్లతో విశ్వరూపం చూపించిన జేక్ 15 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. జేక్ దూకుడుతో పవర్‌ప్లేలో ఢిల్లీ క్యాపిటల్స్ 92 పరుగులు పిండుకుంది. అభిషేక్ పోరెల్ (36), షాయ్ హెూప్ (41) సైతం దూకుడుగా ఆడారు. రిషబ్ పంత్ (29), స్టబ్స్ (48 నాటౌట్) ధనాధన్ కొనసాగించటంతో ముంబయి ఇండియన్స్ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. బుమ్రా (1/35), పియూశ్ చావ్లా (1/36) మాత్రమే ఫర్వాలేదనిపించారు.



ఎదురులేని రాజస్థాన్

- లక్నోపై 7 వికెట్ల తేడాతో గెలుపు
- ఛేదనలో రాణించిన సంజూ, ధ్రువ్

లక్నో 196/5, రాజస్థాన్ 199/3

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్, X బెంగళూర్
వేదిక : అహ్మదాబాద్, మ॥ 3.30
చెన్నై X హైదరాబాద్
వేదిక : లక్నో, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

లక్నో : ఐపీఎల్ 17వ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది. లక్నో నిర్దేశించిన 197 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన రాయల్స్ సీజన్లో ఎనిమిదో విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్లు జైస్వాల్ (24, 18 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), జోశ్ బట్లర్ (34, 18 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) పవర్‌ప్లేలో మంచి ఆరంభం అందించారు. ఓపెనర్లు సహా రియాన్ పరాగ్ (14) నిష్క్రమణతో రాయల్స్ కాస్త వెనుకడుగు వేసింది. కెప్టెన్ సంజు శాంసన్ (71 నాటౌట్, 33 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులు), ధ్రువ్ జురెల్ (52 నాటౌట్, 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) అజేయ అర్థ సెంచరీలతో మరో ఆరు బంతులు ఉండగానే లాంఛనం ముగించారు. 19 ఓవర్లలో 3 వికట్లకు రాయల్స్ 199 పరుగులు చేసింది. అంతకుముందు, కెప్టెన్ కెఎల్ రాహుల్ (76, 48 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు), దీపక్ హుడా (50, 31 బంతుల్లో 7 ఫోర్లు) అర్థ సెంచరీలతో 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్నో సూపర్‌జెయింట్స్ 196 పరుగులు చేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఐటీ కొలువులకు కత్తెర





- ఏడాదిలో 69వేల మందికి ఉద్వాసన
- టాప్4 కంపెనీలో భారీగా కుదింపులు
- కొత్త నియామకాలకు విముఖత..!

న్యూఢిల్లీ : ఒకప్పుడు భారీగా డిమాండ్ ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ఉద్యోగాలు ఇప్పుడు గాల్లో దీపంలా మారాయి. ఉన్న కొలువులపై వేటు పడుతుండగా.. మరోవైపు కొత్త నియామకాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. గడిచిన ఒక్క ఏడాదిలోనే భారత్‌కు చెందిన అగ్రశ్రేణీ నాలుగు ఐటీ కంపెనీల్లో దాదాపు 70వేల ఉద్యోగాలు క్షీణించడమే ఇందుకు నిదర్శనం. దిగ్గజ టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా కంపెనీలు క్రితం ఆర్థిక సంవత్సరం 2023-24నకు సంబంధించిన ఆర్థిక ఫలితాలను వెల్లండించాయి. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఖ్యను వెల్లడించగా.. గడిచిన ఏడాదిలో నికరంగా 69,000 సిబ్బంది తగ్గినట్లు వాటి గణంకాల్లో వెల్లడయ్యింది. కాగా ఒక్క హెచ్‌సిఎల్‌లో మాత్రమే నికరంగా ఉద్యోగుల సంఖ్య 1,537 మేర పెరిగింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టీసీఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటీ కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు. టెక్ మహీంద్రాలోనూ నికరంగా 6,945 ఉద్యోగులు కుదించబడ్డారు.దేశీయ, అంతర్జాతీయంగా నెలకొన్న మందగమనం సంకేతాలు ఐటీ కంపెనీలను బెంబేలెత్తిస్తున్నాయి.కాగా.. కంపెనీల రెవెన్యూలాభాలు భారీగా పెరిగినప్పటికీ పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందికి ఎసరు పెట్టడం గమనార్హం. ఇకపై మరింత తక్కువ వేతనాలకు ఫ్రెషర్లను తీసుకోవాలని టెక్ కంపెనీలు భావిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ సుమారు 40 వేల మందిని, హెచ్‌సిఎల్ 10 వేల మంది, టెక్ మహీంద్రా 6 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రకటించడం అభ్యర్థులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇప్పటికిప్పుడే నియామకాలు ఉండకపోవచ్చని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో పెద్దగా డిమాండ్ లేకపోవడానికి తోడు అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటీ సర్వీసులకు గిరాకీ తగ్గింది. మరోవైపు అన్ని కంపెనీలు పొదుపు చర్యలకు దిగినట్లే ఐటీ సంస్థలు అదే బాటలో నడుస్తున్నాయని ఆ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఏడాది చివరి నాటికి నిఫ్టీ 25,810కి చేరొచ్చు



- ప్రభుదాస్ లిల్లాధర్ అంచనా

ముంబయి : ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఎన్ఎస్ఇ నిఫ్టీ 25,810కి చేరొచ్చని ప్రభుదాస్ లిల్లాధర్ తన తాజా ఇండియా స్ట్రాటజీ నివేదికలో పేర్కొంది. సాధారణ రుతుపవనాల కొనసాగింపు, ఎన్‌డిఎ ప్రభుత్వం కొనసాగితే నిఫ్టీలో పెరుగుదల ఉండొచ్చని తెలిపింది. రాబోయే 12 నెలల కాలానికి లేదా డిసెంబర్ 2025 నాటికి 25810 నుంచి 27100కి చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఒక వేళ ట్రెండ్ రివర్స్ అయి బేర్ కేర్ ట్రెండ్‌లో పడినట్లయితే 1శాతం తగ్గి 23వేల స్థాయిలకు చేరువలో ఉండొచ్చని ప్రభుదాస్ లిల్లాధర్ ఇన్స్టిట్యూషనల్ రీసెర్చ్ హెడ్ అమ్నీష్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ దశాబ్దంలో కీలక ఘట్టమైన సాధారణ ఎన్నికలలో జూన్ 4 వరకు మార్కెట్ పతనమయితే స్టాక్స్ కొనుగోళ్లకు అనుకూల సమయమన్నారు.

గూగుల్‌తో పిచాయ్‌కు 20 ఏళ్ల బంధం



న్యూఢిల్లీ : గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ ఆ సంస్థలో చేరి 20 ఏళ్ళు అయినట్లు తెలిపారు. 2004లో సంస్థలో ప్రాడక్ట్ మేనేజర్‌గా గూగుల్‌లో తన తొలి రోజు ప్రారంభమయ్యిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ సంస్థలో చాలా మార్పులు జరిగాయన్నారు. సాంకేతికత, మా ఉత్పత్తులను ఉపయోగించే ప్రజల సంఖ్య సహా అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. తన జట్టులో కూడా మార్పులు వచ్చాయని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ గొప్ప సంస్థలో పని చేస్తుంటే నాకు కలిగే ఉత్సాహం మాత్రం తగ్గలేదన్నారు. 20 ఏళ్లలో అంచెలంచలుగా ఎదుగుతూ.. 2015లో సిఇఒగా పగ్గాలు చేపట్టారు.

టి-వర్క్స్‌లో 'డిజైన్ వాన్‌గార్డ్' షో ఏర్పాటు



- వోక్సేన్ యూనివర్శిటీ నిర్వహణ

హైదరాబాద్ : నగరంలో తొలిసారి డిజైన్ షో 'డిజైన్ వాన్‌గార్డ్ 2024'ను వోక్సెన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ డిజైన్ నిర్వహించింది. టి-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 20 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు ఆ సంస్థ తెలిపింది.ఈ కార్యక్రమంలో వాతావరణంలో మార్పులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, క్రాఫ్ట్ ఇన్నోవేషన్, ఇన్‌క్లూజివ్ డిజైన్, మెంటల్ వెల్‌నెస్,హెరిటేజ్ కన్జర్వేషన్ వంటి సామాజిక సంబంధిత వినూత్న ప్రాజెక్టులను ఆవిష్కరించినట్లు పేర్కొంది.ఈ కార్యక్రమానికి దర్శకుడు అడివి శేష హాజరై.. విద్యార్థులను ప్రశంసించారు. అసాధారణ మైన ప్రతి భావంతులైన డిజైన్ విద్యార్థులు తమ ఉత్తమ పనిని, వినూత్న భావనలు ప్రదర్శించడానికి వేదికను సృష్టించడం చాలా కీలకమని వోక్సేన్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ డిజైన్ డీన్ ఆదితి సక్సేనా పేర్కొన్నారు.

ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.11,672 కోట్ల లాభాలు

ముంబయి : ప్రయివేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్ 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 18.5 శాతం వృద్ధితో రూ.11,672 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,853 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.31,021.13 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ4లో 22.33 శాతం పెరిగి రూ.37,948 కోట్లకు చేరింది. కాగా.. 2023-24కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్ ప్రతిపాదనకు ఆ బ్యాంక్ బోర్డు ఆమోదం తెలిపింది. 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికం ముగింపు నాటికి 2.3 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. మార్చి ముగింపు నాటికి 2.16 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు 0.44 శాతం నుంచి 0.42 శాతానికి పరిమితమయ్యాయి.

యెస్ బ్యాంక్ లాభాల్లో 123% వృద్ధి

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో యెస్ బ్యాంక్ 123 శాతం వృద్ధితో రూ.452 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.202 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ.6,216 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ4లో 20 శాతం పెరుగుదలతో 7,447 కోట్లకు చేరింది. 2023-24లో మొత్తంగా రూ.1,251 కోట్ల నికర లాభాలు సాధించినట్లు తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తులు 2.2 శాతం నుంచి 1.7 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 0.9 శాతం నుంచి 0.6 శాతానికి దిగివచ్చాయి.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఎన్ఐఐలో వృద్ధి




న్యూఢిల్లీ : మార్చి 2024తో ముగిసిన త్రైమాసికంలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నికర లాభాలు 10 శాతం తగ్గి రూ.724 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.803 కోట్ల లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.3,597 కోట్లుగా ఉన్న బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) గడిచిన త్రైమాసికంలో 24 శాతం పెరిగి రూ.4,469 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.51 శాతం నుంచి 1.88 శాతానికి.. నికర ఎన్‌పిఎలు 0.86 శాతం నుంచి 0.60 శాతానికి తగ్గాయి.



కోల్‌కతా : కోల్‌కతాలో లోక్‌సభ ఎన్నికల్లో కోల్‌కతా సౌత్ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి సైరా షా హలీమ్‌కు మద్దతుగా ఎన్నికల రోడ్‌షోలో లెఫ్ట్ ఫ్రంట్ చైర్మెన్ బిమన్ బోస్, సీపీఐ(ఎం) నేత బృందా కారత్, ఎస్ఎఫ్ఐ ఢిల్లీ అధ్యక్షురాలు ఐషీ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా..ఖర్చుచేయని ఎంపీలు

- ఎంఓఎస్‌పీఐ డేటా



న్యూఢిల్లీ : 2019లో పార్లమెంటుకు ఎన్నికైన ఎంపీలు స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీల్యాడ్) కింద వారికి కేటాయించిన నిధులను వినియోగించలేదని వెల్లడైంది. 2014లో ఎన్నికైన ఎంపీలు కూడా ఆ నిధులను వినియోగించలేదని స్పష్టమైంది. ఈ పథకం కింద ఖర్చు చేయని నగదు 2014-19 (8.7 శాతం)తో పోలిస్తే.. ప్రస్తుత పదవీకాలం పూర్తయ్యే నాటికి రెండింతలు పెరిగి 16 శాతానికి చేరాయని పేర్కొంది. ఏప్రిల్ 2024 వరకు స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్‌పీఐ) డేటా ప్రకారం మొత్తం రూ.5,185 కోట్లు జిల్లా యంత్రాంగ ఖర్చు చేయాల్సి వుండగా, రూ.842 కోట్లు ఇప్పటికీ ఖర్చు చేయలేదని తేలింది. కరోనా సమయంలో ఈపథకం దాదాపు 18 నెలలు నిలిపివేయబడినప్పటికీ.. మొత్తం నగదులో ఖర్చు చేయని నగదు వాటా మూడు రెట్లు పెరిగింది. 2014-19లో రూ.12,945 కోట్లు విడుదల చేయగా, కరోనా తర్వాత ఈ పథకానికి ప్రభుత్వం విడుదల చేసే నిధులు సగానికి పైగా తగ్గాయి.

15వ లోక్‌సభతో (2004-09) పోలిస్తే.. మొత్తం కేటాయించిన నిధులు (రూ.10,926) కాగా, వాటిలో ఖర్చు చేసింది (రూ.379 కోట్లు) కేవలం 3.4 శాతం మాత్రమేనని తేలింది.

ప్రతిఏడాది ప్రతి ఒక్క పార్లమెంటు సభ్యునికి వారి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ. 5కోట్లు కేటాయిస్తుంది. తమ నియోజకవర్గాల్లో నిర్వహించాలనుకుంటున్న అభివృద్ధి పనులను చేపట్టాల్సిందిగా ఎంపీలు జిల్లా యంత్రాంగానికి లేఖ రాస్తారు. 2019లో ఎన్నికై న ఎంపీలు వారి నియోజకవర్గాల్లో కేవలం 96.3 శాతం నిధులనుమాత్రమే వినియోగించినట్టు నివేదిక స్పష్టం చేసింది. 15వ లోక్‌సభ (102.7) శాతం నిధులు వినియోగించగా, 16వ లోక్‌సభ 99 శాతం నిధులను వినియోగించింది.హర్యానా కేవలం (74 శాతం) అత్యంత తక్కువ నిధులను వినియోగించగా, జమ్ముకాశ్మీర్ (77.5 శాతం), తెలంగాణ (78శాతం), పశ్చిమబెంగాల్ (80శాతం) నిధులను ఖర్చు చేశాయి. ఏపీ 131 శాతం, గుజరాత్ 109 శాతం, కర్నాటక 107.9 శాతం, హిమాచల్ ప్రదేశ్ 105 శాతం ఖర్చు చేసినట్టు నివేదిక తెలిపింది.

సంక్షేమం కొనసాగిస్తాం

- వైసిపి మ్యానిఫెస్టో విడుదల చేసిన జగన్మోహన్‌రెడ్డి
- ప్రత్యేక హోదా కోసం కృషి
- వచ్చే ఐదేళ్లలో పోలవరం పూర్తి
- వైఎస్ఆర్ చేయూత రూ.1.50 లక్షలకు పెంపు

విశాఖ నుండి పాలన



ఎన్నికల ప్రణాళిక విడుదల సందర్భంగా మాట్లాడుతున్న జగన్

అమరావతి : రానున్న ఐదేళ్ల కాలంలోనూ సంక్షేమాన్ని కొనసాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఆయన వైసిపి మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఒక్కో పథకం, దాని లక్ష్యాలను వివరించారు. గత మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని, రానున్న ఐదేళ్ల కాలంలోనూ అదే స్ఫూర్తితో పనిచేస్తామని ఎప్పారు. రానున్న ఐదేళ్ల కాలంలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు. విశాఖను పరిపాలన రాజధానిగా అభివృద్ధి చేస్తామని అదే విధంగా అమరావతిని శాసన రాజధానిగానూ, కర్నూలును న్యాయ రాజధానులుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

భూముల రీసర్వే చేస్తామని వివరించారు. వైఎస్ఆర్ చేయూతను రూ.1.50 లక్షలకు, జగనన్న అమ్మఒడి రూ.17 వేలకు పెంచుతామని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో వదిలక్షల ఇళ్ల నిర్మిస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ ఏటా ఇస్తున్న రూ.13,500 రైతు భరోసాను రూ.16 వేలకు పెంచుతామని, ప్రతి నియోజకవర్గం లో స్కిల్ హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తామన్నారు. 25 వేలు జీతం పొందే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా నవరత్నాలు అమలు చేస్తామని హామీనిచ్చారు. ప్రాధాన్యతాక్రమంలో జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో మధ్య తరగతి ప్రజల కోసం గృహ నిర్మాణం కింద వచ్చే ఐదేళ్లలో ఏడాదికి రూ.1000 కోట్లు ఇస్తూ రూ.2000 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని వివరించారు. సున్నావడ్డీ పథకాన్ని, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా ఇస్తామని, పెళ్లికి రాయితీలు పొందాలంటే పదోతగరతి ఖచ్చితంగా చదవాలని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఇబిసి నేస్తం కింద వచ్చే ఐదేళ్లలో ఏడు విడతల కింద రూ.1.05 లక్షల వరకూ రుణం అందిస్తామని చెప్పారు.

భవిష్యత్తును మార్చే ఎన్నికలు

- జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి
- నెల్లూరు జిల్లా సభల్లో చంద్రబాబు



ఆత్మకూరు : వైసిపి మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టిడిపి రిలీజ్ చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని పేర్కొన్నారు. వైసిపి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చబోతున్నాయని పేర్కొన్నారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ, బుచ్చిరెడ్డిపాలెంలోనూ నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభల్లో ప్రసంగించారు. వైసిపి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో జగన్ రాజీనామా పత్రంలా ఉందని వ్యాఖ్యానించారు. కలెక్టరేట్లను, రైతు బజార్లను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చారని విమర్శించారు. రూ.14 లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి భవిష్యత్తో ఆడుకున్నారని, విమర్శించారు. ప్రభుత్వోద్యోగులను జగన్ బానిసలుగా చూస్తున్నారని, మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టారని వివరించారు. ఐదేళ్లలో ఒక్క రహదారైనా వేశారా? అని ప్రశ్నించారు. బటన్ అందరూ నొక్కుతారని, బటన్ నొక్కడానికి సిఎం కావాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్‌డిఎ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్, భాజపాతో ఉండనని చెబుతున్న జగన్‌కు కేంద్రంలో ఎవరికి మద్దతిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పిహెచ్‌డి చేశారని విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడంలో మంచి ఎక్స్‌పర్ట్ అని ఆరోపించారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతోందని, దాన్ని అంతమొందించాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్ తుంగలో తొక్కారన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి రాష్ట్రంలో విచ్చలవిడిగా జగన్ బ్రాండ్ మద్యం అమ్మకాలు చేస్తున్నారని, ఆడపడుచుల మంగళ సూత్రాలు తెంచుతున్నారని విమర్శించారు.

ప్రభుత్వోద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తానని చెప్పి మోసగించారన్నారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగులు ఇస్తామని, ఏటా డిఎస్‌సి ప్రకటన ఇస్తామని, తొలి సంతకం డిఎస్‌సి ప్రకటనపైనే చేస్తానని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని, అంగన్‌వాడీ కార్యకర్తలు, హోంగార్డుల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు.

ఎట్టకేలకు 5 బిల్లులకు కేరళ గవర్నర్ ఆమోదం



తిరువనంతపురం : కేరళ అసెంబ్లీ ఆమోదించిన ఐదు బిల్లులపై గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ ఎట్టకేలకు సంతకం చేశారు. ఏళ్ల తరబడి బిల్లులను ఆమోదించకుండా, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం, కేరళ గవర్నరు తీరుపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిన తరువాత బిల్లుల్లో కదలిక వచ్చింది. సభ ఆమోదించిన బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచే అధికారం గవర్నరుకు లేదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ల్యాండ్ అసైన్‌మెంట్ సవరణ బిల్లు, వరి పండించే ప్రాంతం, మెట్ట ప్రాంతాల పరిరక్షణ బిల్లు, సహకార సంఘాల సవరణ బిల్లు, సహకార చట్టం సవరణ బిల్లు, అబ్కారీ చట్ట సవరణ బిల్లులపై సంతకం చేశారు. గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ శనివారం మీడియాతో మాట్లాడుతూ తాను కొన్ని రోజుల క్రితం ఐదు బిల్లులపై సంతకాలు చేశానని చెప్పారు. బిల్లులను పరిశీలించి ఆమోదించాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఈ నిర్ణయంతో సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధం లేదన్నారు.

అమేథీ నుంచి రాహుల్

- రాయబరేలి నుంచి ప్రియాంక.!

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు మొదటి నుంచి పట్టు ఉన్న అమేథీ, రాయబరేలి నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఎవరిని తమ అభ్యర్థులుగా బరిలోకి దింపనుందనే సస్పెన్స్‌కు తెరపడినట్టు తెలుస్తోంది. అమేథీ, రాయబరేలికి చెందిన పార్టీ విభాగం నేతలతో కేంద్ర నాయకత్వం శనివారం సాయంత్రం ఢిల్లీలో సమావేశమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశమై అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్టు సమాచారం. ఐదో విడత లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్‌లో అమేథీ, రాయబరేలి నియోజకవర్గాల్లో మే 20న ఎన్నికలు జరగనున్నాయి. అమేథీ నుంచి రాహుల్ గాంధీ, రాయబరేలి నుంచి ప్రియాంక గాంధీ నామినేషన్ వేయనున్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నామినేషన్లు వేసే ముందు ఇద్దరూ అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించనున్నట్టు చెబుతున్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీలో ఉండగా, రెండో సీటుగా అమేథీ నుంచి కూడా పోటీ చేసే అవకాశం ఉందంటున్నారు. ఇదే జరిగితే అమేథీ నుంచి రాహుల్ పోటీ పడటం ఇది మూడోసారి అవుతుంది. మూడోసారి బీజేపీ నుంచి ఎన్నికల బరిలో ఉన్న స్మృతి ఇరానీతో ఆయనతో తలపడనున్నారు. ప్రియాంక గాంధీ రాయబరేలి నుంచి నామినేషన్ వేస్తే ఎన్నికల్లో ఆమె లోక్‌సభకు పోటీ చేయడం ఇదే మొదటిసారి అవుతుంది.

ఓటమి భయంతోనే సీఎం వ్యాఖ్యలు : కాసం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసంవెంకటేశ్వర్లు విమర్శించారు. సీఎం అనే హోదాను మరిచి మాట్లాడుతున్నారని పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు చెబుతున్నారనీ, అధికారం చేపట్టే ముందు ఏం చేశారని ప్రశ్నించారు. అడగకముందే హామీలిచ్చి మోసం చేశారని విమర్శించారు. ముస్లింలకు మేమే అన్నీ చేసామని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నదనీ, అసలు వారి అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. కరెంటు బిల్లులు చెల్లించలేని ఆర్థిక పరిస్థితిలో ఉన్న వారి బతుకులను ఎందుకు మార్చలేదు? వారి పిల్లల చదువుల కోసం ఏం చేసింది? వారు పేదరికం నుంచి బయటపడేసేందుకు ఏం చేసింది? అని నిలదీశారు. రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తే..కేంద్రంలోని మోడీ సర్కారు భారతరత్న ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ముస్లింల పేరు చెప్పి కేసీఆర్, రేవంత్‌రెడ్డి పోటీపడి మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం సరిగాదన్నారు. కాంగ్రెస్ నేతలు విలువలు లేకుండా గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, అధికార ప్రతినిధి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

సీఏఏ, రిజర్వేషన్లపై కాంగ్రెస్ విషప్రచారం : డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఏఏ, రిజర్వేషన్లపై కాంగ్రెస్ విషప్రచారం చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు. కాంగ్రెస్ విభజిత రాజకీయాలతో, విభజన భారత్ విధానాలతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. విపక్ష కూటమికి ఓటమి తప్పదని తెలిసిపోయాక విభజించు భారత్ విధానాన్ని తెర మీదకు తెచ్చారని తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించి కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడిచిందనీ, అంబేద్కర్ ను గౌరవించి భారత రత్న ఇచ్చిన ఘనత బీజేపీదేనని నొక్కి చెప్పారు. విభజించు పాలించు విధానం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కాంగ్రెస్ సనాతన ధర్మం వినాశనం కోరుకునే పార్టీ అని ఆరోపించారు. పౌరసత్వం ఇస్తామంటే కాంగ్రెస్ పార్టీ ఎందుకు అడ్డుకుంటున్నదని ప్రశ్నించారు. ఆర్టికల్ 370 మళ్లీ తెస్తామని కాంగ్రెస్ ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మతపరమైన రిజర్వేషన్లతో చిచ్చు పెడుతోందని విమర్శించారు. బీసీ(ఈ) పరిధిలోకి ముస్లిములను తెచ్చి బీసీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కోత పెట్టడం అన్యాయం కాదా? అని ప్రశ్నించారు.

మల్టీజోన్-2లో సోదాలు ఉధృతం

- రూ.3 కోట్ల వరకు నగదు స్వాధీనం
- మద్యం, గంజాయిపై ప్రత్యేక నిఘా : ఐజీ ఎ.వి రంగనాథ్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని మల్టీజోన్-2 పరిధిలో ఉన్న 16 జిల్లాల్లో సోదాలను ఉధృతం చేశామనీ, ఇందులో దాదాపు రూ. 3 కోట్ల విలువైన నగదును స్వాధీనపర్చుకున్నామని జోన్ ఐజీ ఎ.వి రంగనాథ్ శనివారం తెలిపారు. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు మల్టీజోన్-2 పరిధిలోని రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ప్రధాన పట్టణాలు, అనుమానిత ప్రాంతాల్లో ప్రత్యేక టీంలు బృందాలవారీగా విడిపోయి ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయని చెప్పారు. ఇందులో రూ.2,81,76,000 నగదు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. రూ. 4 లక్షలకు పైగా విలువైన మద్యంను కూడా స్వాధీనపర్చుకున్నామన్నారు. మరోవైపు, అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పలు ప్రాంతాల్లో పట్టుకొని 26 మంది స్మగ్లర్లను అరెస్టు చేశామని రంగనాథ్ తెలిపారు. స్వాధీనపర్చుకున్న గంజాయి విలువ రూ.3.25 లక్షలని వివరించారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో ఓటర్లను మభ్యపెట్టటానికి కొన్ని రాజకీయ పక్షాలు అనుసరిస్తున్న ధోరణులపై కూడా నిఘా వేసి ఉంచామనీ, ఈ విషయమై ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల ఎస్పీలు సమాచారం తెప్పించుకొని చర్యలు కూడా తీసుకుంటున్నామని ఐజీ చెప్పారు. ఇకముందు కూడా ఆకస్మిక సోదాలను మరింతగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

పండించడానికి నెలలు...పడేయడానికి సెకెన్లు..!



జనక మోహన రావు
8247045230

సకల జీవరాశుల మనుగడకు ఆహారం తప్పనిసరి. అటువంటి ఆహారాన్ని వృధా చేయడం బాధ్యతారహితమైన చర్య. ఆహార వ్యర్థాలు తీవ్రమైన ఆర్థిక, సామాజిక పర్యావరణ పరిణామాలతో కూడిన ప్రపంచ సమస్య. ప్రతిరోజూ తినదగిన ఆహారాన్ని టన్నుల కొద్దీ పారబోస్తాం. ఇది నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ ఆర్థిక సవాళ్లలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నప్పుడు ఏటా ఆహారం వృధా కావడం మానవాళికి సిగ్గుచేటు. ఆహార వ్యర్థాలను తగ్గించి ఆకలితో ఉన్న వారికి అందజేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలి. 2022లో ప్రపంచ వ్యాప్తంగా 1.05 బిలియన్ టన్నుల ఆహార వ్యర్థాలు (తినదగిన పదార్థాలతో సహా) ఉత్పత్తి చేయబడ్డాయి.



ప్రపంచ వ్యాప్తంగా 783 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. జనాభాలో మూడవ వంతు ఆహార అభద్రతను అనుభవిస్తున్నారు. ఇది మొత్తం ఆహార పదార్థాలలో 19 శాతంగా ఉంది. గృహాల ద్వారా రోజుకు సుమారు ఒక బిలియన్ భోజనం వృధా అవుతుంది. వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో దాదాపు ఐదవ వంతు, సగటున ప్రతీ వ్యక్తీ 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నారు. వృథాలో పావు శాతం ఆదా చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ఆకలితో జీవిస్తున్న 870 మిలియన్ల మందికి ఆహారాన్ని అందించవచ్చు.ఆహార వ్యర్థాలు అంటే ఏమిటి..?తినడానికి వీలుగా ఉండి కూడా తినకుండా విస్మరించబడిన లేదా విసిరేసిన ఏవైనా ఆహార పదార్థాలను ఆహార వ్యర్థాలని అంటారు.

ఆహార వ్యర్థాల సూచిక 2024

యు.యన్.ఇ.పి - యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం మార్చ్ 27 తేదీన విడుదలచేసిన ఆహార వ్యర్థాల సూచిక 2024 ప్రకారం ఆహార వ్యర్థాలు 60 శాతం గృహాల నుంచి, 28 శాతం ఆహార సేవారంగం నుంచి,12 శాతం రిటైల్ రంగం నుండి వస్తున్నాయి. ఇవి వరుసగా 631మి.ట, 290.మి.ట, 131 మి. ట గా ఉన్నాయి.(మి.ట అంటే మిలియన్ టన్నులు) ప్రపంచంలోని వార్షిక తలసరి ఆహార వృధా 132 కిలోలుగా ఉంది. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 12.3 అనేది 2030 నాటికి రిటైల్, వినియోగదారు స్థాయిలలో తలసరి ప్రపంచ ఆహార వ్యర్థాలను సగానికి తగ్గించాలని లక్ష్యించింది. చాలా దేశాలు యస్డిజి 12.3 చేరుకోడానికి తగిన వ్యవస్థలు కలిగి లేవు. నాలుగు జి20 దేశాలు (ఆస్ట్రేలియా, జపాన్, యుకె, అమెరికా) యూరోపియన్ యూనియన్ మాత్రమే 2030కి పురోగతిని ట్రాక్ చేయడానికి తగిన ఆహార వ్యర్థాల అంచనాలను కలిగి ఉన్నాయి. కెనడా, సౌదీ అరేబియా తగిన గృహ అంచనాలను మాత్రమే కలిగి ఉన్నాయి. బ్రెజిల్ అంచనా 2024 చివరిలో అంచనా వేయబడింది. ఆహార వ్యర్థాలు కేవలం సంపన్న దేశం సమస్య మాత్రమే కాదు.

గృహ ఆహార వ్యర్థాల స్థాయిలు అధిక-ఆదాయ, ఎగువ-మధ్య మరియు దిగువ-మధ్య-ఆదాయ దేశాలలో సగటున తలసరి 7 కిలోల చొప్పున తేడాను కలిగి ఉన్నాయి. తాజా ఆహార పదార్థాలను ఎక్కువగా వినియోగించడం, బలమైన కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థకు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, కరువుల వలన ఆహారాన్ని సురక్షితంగా నిలువా చేయలేకపోవడం వంటి కారణాల వలన ఉష్ణ దేశాల గృహాలలో తలసరి ఆహార వ్యర్థాలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఆహార నష్టం, వ్యర్థాలు వార్షిక గ్లోబల్ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలలో 8-10 శాతం ఉత్పత్తి చేస్తున్నాయని ఇవి విమానయాన రంగం కంటే దాదాపు ఐదు రెట్లు ఎక్కువని ఇటీవల డేటా తెలియజేస్తుంది. పెంపుడు జంతువులు, పశువులు వె ు ు ద్ ల్ై న వి అందుబాటు లో ఉండడం వలన గ్రామీణ ప్రాంతాలు సాధారణ ంగా తక్కువ ఆహారాన్ని వృధా చేస్తున్నాయి. 2022 నాటికి కాబో వెర్డే, చైనా, నమీబియా, సియెర్రాతో సహా కేవలం 21 దేశాలు మాత్రమే జాతీయ వాతావరణ ప్రణాళికలు కలిగివున్నాయి. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యాలు ఆహార వ్యర్థాలు తగ్గించే ఫలితాలను అందించే ఒక ముఖ్య సాధనం.

మనదేశంలో ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ వేసిన అంచనా ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన ఆహారంలో దాదాపు 40 శాతం ఆహారం అసమర్థమైన సరఫరా గొలుసు వ్యవస్థ కారణంగా ప్రతి ఏడాది వృధా అవుతుంది. విడ్డూరమేమిటంటే ఆహారం వినియోగదారునికి చేరకముందే నష్టం జరుగుతుంది. భారతదేశం మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్ వినియోగించే దానికంటే ఎక్కువ పండ్లు కూరగాయలను వృధా చేస్తుంది. ఆస్ట్రేలియా ఉత్పత్తి చేసే దానికంటే ఎక్కువ ధాన్యాలను వృధా చేస్తుంది. జీడీపీలో దాదాపు ఒక శాతం ఆహార వృధా రూపంలో క్షీణిస్తోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకారం ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేయబడిన రూ.50వేల కోట్ల విలువగల ఆహారం వృధా అవుతుంది. దేశంలో దాదాపు 23 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురి పిల్లలలో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు 3వేల మంది ప్రతిరోజు సరైన ఆహారం లేని కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు.ఆహార వ్యర్థాలు ప్రధానంగా ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ సమయాలలో జరుగుతుంది. ఇండ్లలో , వివాహాలు, పార్టీలు జరిగేటప్పుడు, హోటల్స్‌లో, ప్రయాణాలు చేసేటప్పుడు ఎక్కువగా వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి చేయబడిన ఆహారంలో మూడింట ఒక వంతుకు పైగా వృధా అవుతుందని అంచనా వేయబడింది.

> **దేశంలో దాదాపు 23 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురి పిల్లలలో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు 3వేల మంది ప్రతిరోజు సరైన ఆహారం లేని కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు.ఆహార వ్యర్థాలు ప్రధానంగా ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ సమయాలలో జరుగుతుంది. ఇండ్లలో , వివాహాలు, పార్టీలు జరిగేటప్పుడు, హోటల్స్‌లో, ప్రయాణాలు చేసేటప్పుడు ఎక్కువగా వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి చేయబడిన ఆహారంలో మూడింట ఒక వంతుకు పైగా వృధా అవుతుందని అంచనా వేయబడింది.**

జీవ పర్యావరణాలపై ప్రభావం

ఆహారం ఉత్పత్తి చేయడానికి మంచి నీరు, భూమి, శ్రమ అవసరం. ఆహారాన్ని వృధా చేసామంటే వీటిని కూడా వృధా చేసినట్లే...! ఈ వినియోగించని ఆహార పదార్థాలు ప్రపంచవ్యాప్తంగా 8-10శాతం కార్బన్ ఉద్గారాలకు కారణమవుతున్నాయి. ఇవి ప్రతి సంవత్సరం పర్యావరణంలోకి 3.3 బిలియన్ టన్నుల గ్రీన్హౌస్ వాయువులును విడుదల చేస్తాయి. పల్లపు ప్రదేశాలలో కుళ్లిన ఆహారాల నుంచి విడుదలయ్యే మీథేన్ కార్బన్ డయాక్సైడ్ కంటే మరింత శక్తివంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. ఇది మానవాళికి క్యాన్సర్, శ్వాసకోశవ్యాధులు వంటి వ్యాధులు రావడానికే కాకుండా అంగ వైకల్యంతో పిల్లలు పుట్టడానికి కారకం కూడా. ఆహార వ్యర్థాలు కుళ్ళడం వలన విడుదలయ్యే 10శాతం గ్రీన్‌హౌస్ వాయువులు ఓజోన్ పొరకు హాని కలిగిస్తున్నాయి. ఇంకా పర్యావరణ పరంగా మొక్కలు జంతుజాతుల క్షీణత జరిగి దాదాపు 70శాతం జీవ వైవిధ్య నష్టానికి ఈ ఆహారవ్యర్థాలు పరోక్షంగా కారణమవుతున్నాయి. చెత్తాచెదారం పల్లపు ప్రదేశాల్లోకి వెళ్లడం వలన నీటి కాలుష్యం జరుగుతుంది.

ఆహార వృధాను ఎలా తగ్గించాలి?

పోషకమైన, ఆరోగ్యకరమైన స్థిరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసే వ్యవస్థను కలిగి ఉండాలి. అవసరమైనప్పుడు మాత్రమే అవసరమైన పరిమాణంలో ఆహారాన్ని కొనుగోలు చేయాలి. ఆహారాన్ని సరిగ్గా భద్రపరచాలి. మిగిలిపోయిన ఆహారాన్ని తిరిగి ఉపయోగించడం, అదనపు ఆహారాన్ని అవసరమైన వారికి అందించడం, ఫుడ్ బ్యాంకులకు పంపించడం మొదలైనవి చేయాలి. ఆహార వ్యర్థాలు మట్టిని పోషకాలతో సుసంపన్నం చేస్తాయి కావున మిగిలిన ఆహార వ్యర్థాలను కంపోస్టింగ్ చేయాలి. ఒక ఇంటి కంపోస్టింగ్ ద్వారా 150 కిలోల వరకు ఆహారవ్యర్థాలను నివారించవచ్చు. పండ్లు వంటి వాటిని నిలవచేయడానికి శీతల గిడ్డంగులును నెలకొల్పాలి. నిలవకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలి. ■

నవంబర్ 2022లో భారత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 2030 నాటికి ఆత్మహత్యలను కనీసం పది శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఆ దిశగా చేసిన ప్రయత్నాలు శూన్యంగానే కనిపిస్తున్నాయి. విద్యాలయాల్లో మానసిక ఆరోగ్య తరగతుల నిర్వహణ, ప్రవర్తన సంబంధ విశ్లేషణలు, యువతకు సంబంధించిన దురలవాట్లకు వ్యతిరేకంగా ప్రచారాలకు యూత్ క్లబ్బులను నెలకొల్పడం, స్కూల్ హెల్త్ అంబాసిడర్ల నియామకాలు చేపట్టాలని విద్యాలయ యాజమాన్యాలకు సూచిస్తున్నా ఎక్కడా అమలైన దాఖలాలు లేవు. ఆత్మహత్యల నివారణలకు ప్రభుత్వాలు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి యంత్రాంగాలను నెలకొల్పి నేటి యువతను సన్మార్గంలో నడపడానికి కృషి చేయాలి.

మానసిక ఒత్తిడిలో 'యువ'భారతం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఆత్మహత్య అనేది అత్యంత విచారకర స్వయంకృతాపరాధ ఆక్షేపణీయ అకాల మరణం. ఒక బలహీన క్షణంలో మనిషి తీసుకునే అత్యంత పిరికి లేదా ఓటమిని అంగీకరించిన అసంబద్ధ నిర్ణయమే ఆత్మహత్య. ఆత్మహత్య అనే నిర్ణయం ఏదో ఒక "తాత్కాలిక సమస్యకు జడిసి తీసుకునే శాశ్వత పరిష్కారం". ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో ఆత్మహత్యలు నమోదవుతూనే ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో ఆత్మహత్యలు



అత్యధికంగా నమోదు అవుతున్న దేశంగా భారత్ రికార్డుల్లోకి ఎక్కడం విచారకరం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వివరాల ప్రకారం 2022లో 1.71 లక్షల మంది ఆత్మహత్యలతో ప్రాణాలు కోల్పోయారు. ఏడాదికి ప్రతి లక్ష మంది భారత జనాభాలో 12.4 మంది ఆత్మహత్యల ఊబిలో మునిగి బలవంతంగా ఊపిరి తీసుకున్నట్లు స్పష్టమవుతున్నది. ఆత్మహత్యల వివరాలు పూర్తిగా నమోదు కాకపోవడంతో వాస్తవ ఆత్మహత్యల గణాంకాలు అనేక రెట్లు అధికంగా (లక్షకు 80 మహిళలు, 34 మంది పురుషులు) ఉంటాయని నిపుణులు తెలుపుతున్నారు. నమోదు అవుతున్న మొత్తం ఆత్మహత్యల్లో 41 శాతం వరకు 30 ఏండ్ల లోపు యువత ఉండడం మరింత ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా తోస్తున్నది. మహిళల మరణాల్లో ఆత్మహత్యలు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక యువతి లేదా యువకుడు ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబాలకు తీరని లోటు, ఆర్థిక నష్టం, దేశ భవిష్యత్తుకు పూల్చలేని లోటుగా మిగిలి పోతున్నది.

ఆత్మహత్యలకు కారణాలు అనేకం

యువ రక్తంలో జరుగుతున్న సామాజిక, మానసిక, సాంస్కృతిక, జీవశాస్త్ర, కుటుంబ సంఘర్షణలతో ఆత్మహత్య ఆలోచనలు పురుడు పోసుకుంటున్నాయి. కౌమార యువత ఆత్మహత్యలకు కారణాలుగా మానసిక అనారోగ్య సమస్యలు (54 శాతం), ప్రతికూల కుటుంబ సంఘర్షణలు (36 శాతం), విద్యాపరమైన ఒత్తిడులు (23 శాతం), గృహ హింస (22 శాతం), సామాజిక/జీవనశైలి సమస్యలు (20 శాతం), ఆర్థిక నిరాశలు (9.1 శాతం), మానవ సంబంధ కారణాలు (9 శాతం)తో పాటుగా శారీరక లైంగిక నిందలు, పరీక్షల్లో వైఫల్యాలు, తరాల అంతరాల ఘర్షణలు, తల్లితండ్రుల ఒత్తిడి, కుల వివక్ష, అయిష్టమైన వివాహాలు, చిన్న వయస్సులోనే తల్లి కావడం లాంటివి గుర్తించబడినవి. 2022లో పరీక్షల్లో వైఫల్యాలు లేదా తక్కువ మార్కులు/ర్యాంకులు రావడం, విపరీతమైన పోటీతత్వం పెరగడం, అనుకున్న ఐఐటి/మెడికల్ కళాశాలలో సీటు రాకపోవడం లేదా ఆయా కాలేజీల్లో సీటు పొందిన తర్వాత కూడా చదువుల ఒత్తిడి పెరగడం, తల్లితండ్రుల బలవంతంతో అయిష్టంగా పోటీ పరీక్షలకు తయారు కావడం లాంటి కారణాలతో 2,095 మంది భారతీయ యువత ఆత్మహత్యలే పరిష్కారంగా తీసుకొని బలవంతంగా ప్రాణాలను కోల్పోతున్నారని తెలుస్తున్నది. డిజిటల్ యువతలో చోటు చేసుకుంటున్న విపరీత ధోరణులతో గత రెండు దశాబ్దాలుగా యువత ఇంటర్నెట్ దురలవాట్లు, సైబర్-బుల్లీయింగ్(బెదిరింపులు)ల విష వలలో పడుతున్నారు. నేటి కళాశాల యువత కనీసం 20 శాతం వరకు ఇంటర్నెట్ ఊబిలో చిక్కుకొని మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నట్లు తేలింది. మీడియాల్లో వచ్చే నేరాలు, ఘోరాలు, సెలబ్రిటీల ఆత్మహత్యల ప్రసారాలతో యువతలో ఆత్మహత్యల ఆలోచనలు పుట్టుకొస్తున్నాయి. "ఆత్మహత్యలు చేసుకోవడం ఎలా ?" అనే విషయంలో గూగుల్ సైట్లను యువత ఎక్కువగా చూస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆత్మహత్యల నివారణ మార్గాలు

విద్యాలయాల్లో మానసిక నిపుణులతో తరుచుగా కౌన్సిలింగ్ తరగతులు, ప్రవర్తనలో వచ్చే మార్పులను త్వరగా గుర్తించడం, భావోద్వేగ సమతుల్యతను నియంత్రించుకోవడం, సమస్యలను అధిగమించే మార్గాలు నేర్పడం, యువత ఇష్టపడే ప్రాంగణ వాతావరణాలు కల్పించడం, ఆరోగ్యకర జీవనశైలిని (పోషకాహారం, శారీరక వ్యాయామం, పరిమిత ఇంటర్నెట్ వాడడం, స్నేహితులతో గడపడం, యోగా, ధ్యానం, నిద్ర లాంటివి) అలవర్చుకోవడంతో యువతలో మానసిక ఆరోగ్యం పెరిగి ఆత్మహత్యల ఆలోచనలు తగ్గుతాయని వివరిస్తున్నారు. సానుకూల కుటుంబ వాతావరణం, గృహ హింసకు తిలోదకాలివ్వడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, అవసర ఆర్థిక వనరులు కల్పించడం, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడం ప్రధానం. సమాజంలో నెలకొన్న కళంకాలు/దురాచారాలకు మంగళం పాడడం, కుల వివక్షను వ్యతిరేకించడం, కోటా రాజస్థాన్ కోచింగ్ చెరసాలల్ని నియంత్రించడం చేయాలి. రాజకీయ/సామాజిక/ ప్రభుత్వ సమన్వయాలతో కార్యాచరణ రూపొందించి ఆచరణలో పెట్టడం లాంటి చర్యలు ఆత్మహత్యల నమోదును గణనీయంగా కట్టడి చేస్తాయి.

నవంబర్ 2022లో భారత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 2030 నాటికి ఆత్మహత్యలను కనీసం పది శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఆ దిశగా చేసిన ప్రయత్నాలు శూన్యంగానే కనిపిస్తున్నాయి. విద్యాలయాల్లో మానసిక ఆరోగ్య తరగతుల నిర్వహణ, ప్రవర్తన సంబంధ విశ్లేషణలు, యువతకు సంబంధించిన దురలవాట్లకు వ్యతిరేకంగా ప్రచారాలకు యూత్ క్లబ్బులను నెలకొల్పడం, స్కూల్ హెల్త్ అంబాసిడర్ల నియామకాలు చేపట్టాలని విద్యాలయ యాజమాన్యాలకు సూచిస్తున్నా ఎక్కడా అమలైన దాఖలాలు లేవు. ఆత్మహత్యల నివారణలకు ప్రభుత్వాలు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి యంత్రాంగాలను నెలకొల్పి నేటి యువతను సన్మార్గంలో నడపడానికి కృషి చేయాలి. ఒక్క ప్రభుత్వమే కాదు సమాజంలో ఉన్న మనం కూడా జీవితం ఒక్కటే అని తెలుసుకొని, దానిని సర్వాంగ సుందరంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుకోవాలని నేటి ఆధునిక యువతకు హితబోధ చేద్దాం, ఆత్మహత్యలు నమోదుకాని భారత సమాజాన్ని నిర్మించుకుందాం. ■

కవులు, రచయితలు, రచనలు: బిరుదులు-పురస్కారాలు:ఇతివృత్తాలు, సందర్భ నేపథ్యాలు - పాత్రలు, విశేషాంశాలు



నానాపురం నర్సింహులు
9030057994



డియస్సీ తెలుగు

1. ఈ క్రింది వానిలో పురాణ ప్రక్రియకు చెందినది?
ఎ.రామాయణ బి.మహాభారతం
సి.భాగవతం డి.హరివంశం

2. పోతన భక్తితత్వం ఇలాంటిది...?
ఎ.సరసభక్తి బి.సనాతనభక్తి
సి.దైవభక్తి డి.మధురభక్తి

3. 'గజేంద్ర మోక్షం' ఘట్టం గల స్కంధం
ఎ.అష్టమస్కంధం బి.నవమస్కంధం
సి. దశమస్కంధం డి.ఏకాదశ స్కంధం

4. పోతన రచించిన శతకం?
ఎ. శ్రీహరి శతకం బి. కృష్ణ శతకం
సి.నారాయణ శతకం డి. వీరభద్ర శతకం

5. సర్గం, ప్రతి సర్గం, వంశం, మన్వంతరం, వంశాను చరితం అనేవి?
ఎ.ఇతిహాస లక్షణాలు
బి. పురాణ లక్షణాలు
సి.పురాణ, ఇతిహాస లక్షణాలు
డి.మనువు రూపాలు

6. పోతన రచన కానిది?
ఎ.ఇంద్ర విజయం బి. వీరభద్ర విజయం
సి. నారాయణ శతకం డి. భోగినీ దండకం

7. జతపరుచుము
1. ప్రహ్లాద చరిత్ర ఎ.సప్తమ స్కంధం
2. రుక్మిణీ కళ్యాణం బి. అష్టమ స్కంధం
3. రంతి దేవుని చరిత్ర సి. నవమ స్కంధం
4. వామన చరిత డి. దశమ స్కంధం

	1	2	3	4
ఎ)	డి	ఎ	సి	డి
బి)	ఎ	డి	బి	సి
సి)	సి	బి	డి	ఎ
డి)	ఎ	డి	సి	బి

8. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ పోతన గూర్చి ఇలా వ్యాఖ్యానించాడు?
ఎ. సర్వమార్గేచ్ఛా విధాత్పండు
బి. తెలుగు పుణ్యంపుపేటి
సి. విపుల చాటు కీర్తి
డి. సారస్వత ధురిణ

9. బలి చక్రవర్తి యాగం చేసిన ప్రదేశం?
ఎ. గంగానది తీరం
బి. తపతీనదీతీరం
సి. నర్మదానదీ తీరం
డి. గోదావరి నదీ తీరం

10. బొడగన జననట్టి పొడవు పొడవున గురుచై - పద్యపాదం
ఎ. కందం
బి. ఆటవెలది
సి. తేటగీతి
డి. చంపకమాల

11. 'జీవచ్ఛవం'ను విడదీయగా...
ఎ. జీవ+చ్ఛవం
బి. జీవచ్ఛ+ఆవం
సి. జీవత్+శవం
డి. జీవ+శవం

12. ఆ, ఈ, ఏ....లు
ఎ. త్రికాలు, తత్సమాలు
బి. త్రికాలు, నామవాచకాలు
బి. త్రికాలు, సర్వనామాలు
డి. త్రికాలు, తద్భవాలు

13. తెలుగు సంధిని గుర్తించండి?
ఎ. ఛత్వసంధి
బి. త్రికసంధి
సి. యణాదేశసంధి
డి. అనునాసిక సంధి

14. 'వికారాబాద్ జిల్లాలో ఎందరో కవులు, వారందరికి వందనాలు' అనే వాక్యం
ఎ. సామాన్య వాక్యం
బి. సాధారణ వాక్యం
సి. సంయుక్త వాక్యం
డి. సంశ్లిష్ట వాక్యం

15. 'పసందు' అనేది ఏ భాష నుండి తెలుగులోకి వచ్చి చేరింది?
ఎ. తమిళం బి. డచ్చీ
సి. ఫ్రెంచ్ డి. ఉర్దూ

16. కాళోజి నారాయణరావు గారికి భాషపై అభిప్రాయం ఇలాంటిది..?
ఎ.పలుకు బడుల భాషగావాలె
బి. తెలంగాణ భాష తేరక్యాంధ్రం
సి. బడి పలుకుల భాషగావాలె
డి. తెలంగాణ భాష గ్రాంథిక భాష

17. డా॥ సామల సదాశివ ఈ ప్రాంతం వారు?
ఎ. నిజామాబాద్
బి. ఆదిలాబాద్
సి. కరీంనగర్
డి. వరంగల్

18. ఈ క్రింది వానిలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన రచన?
ఎ. మలయమారుతాలు
బి. అమ్జద్ రుబాయిలు
సి. స్వరలయలు
డి. సంగీత శిఖరాలు

19. 'ఆంధ్ర బిల్హణ' బిరుదాంకితులు...?
ఎ. కప్పగంతుల నారాయణ శాస్త్రి
బి. కప్పగంతుల లక్షణ శాస్త్రి
సి. డా॥ సామల సదాశివ
డి. పానుగంటి లక్ష్మీనరసింహా

20. వ్యాస లక్షణం
ఎ. సూటిగా, స్పష్టంగా, నిర్దిష్టంగా, సులభంగా ఉండాలి.
బి. నిర్బరత, సంక్షిప్తత, సమగ్రత, పాత్రబాహుళ్యం
సి. వివరణాత్మకంగా, శిల్ప నైపుణ్యంతో, సులభంగా ఉండడం
డి. సంక్షిప్తత, ఏకగ్రత, సమగ్రత

21. 'శ్రీమంతురాలు' అనే సమాసపదంలో తత్సమం..?
ఎ. 'శ్రీ' మాత్రమే
బి. శ్రీమంత
సి. ఆలు
డి. తత్సమపదం లేదు

22. దాశరథి కృష్ణమాచార్య రాసిన 'అమృతాభిషేకం'...?
ఎ. నాటకం బి. నవల
సి. కవితాసంపుటి డి. స్వీయచరిత్ర

23. దాశరథిచే 1952లో ఏర్పటు చేయబడిన తెలంగాణ రచయితల సంఘంలో కార్యవర్గ సభ్యులు?
ఎ. డా॥ సి.నారాయణ రెడ్డి
బి. వట్టికోట ఆళ్వారుస్వామి
సి. డా॥ బిరుదురాజు రామరాజు
డి. పై అందరు

24. 'అగ్నిధార' కృతిపతి?
ఎ. డా॥ సి.నారాయణరెడ్డి
బి. వట్టికోట ఆళ్వారు స్వామి
సి. కాళోజి నారాయణరావు
డి. తెలంగాణ ప్రజానికం

25. తెలంగాణ ఉద్యమ కారుల్లోకెల్ల అగ్రగణ్యమైన రచన?
ఎ. రుద్రవీణ
బి. తిమిరంలో సమరం
సి. అగ్నిధార
డి. పునర్నవం

26. ఈ సమాస పదాలందు సాధారణంగా 'రుగాగమసంధి' జరుగుతుంది?
ఎ. తత్పురుషం
బి. ద్వంద్వ సమాసం
సి. రూపక సమాసం
డి. కర్మధారమం

27. జతపరుచులు:
1. కాళోజి ఎ. జీవనయానం
2. దాశరథి రంగాచార్య బి. యాది
3. సామల సదాశివ సి. శతపత్రము
4. గడియారం రామకృష్ణశర్మ డి. నాగొడవ

	1	2	3	4
ఎ)	బి	సి	డి	ఎ
బి)	డి	ఎ	బి	సి
సి)	డి	సి	ఎ	బి
డి)	డి	సి	బి	ఎ

28. డా॥ దాశరథి కృష్ణమాచార్య స్వీయచరిత్ర?
ఎ. యాత్రాస్మృతి బి. జీవనయానం
సి. ఆలోచనాలోచనాలు డి. నవమి

29. డా॥ పి.యశోదారెడ్డి రచనలు ఇవి..?
ఎ. మహాలక్ష్మి ముచ్చట్లు, పునర్నవం
బి. స్వర్ణకమలాలు, బలిపీఠం, స్వేచ్ఛ
సి. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, ధర్మశాల
డి. పరిష్కారం, ఎర్రపావురాలు, చురకలు

30. ఛేకానుప్రాసాలంకారంలో హల్లుల జంట ఇలా రావాలి?
ఎ. అర్థంభేదంతో, అవ్యవధానంగా
బి. అర్థభేదంతో, మళ్ళి మళ్ళి
సి. తాత్పర్యభేదంలో, వెంటవెంటనే
డి. అర్థభేదంతో, వ్యవధానంగా

31. కాసుల పురుషోత్తమ కవి రచించిన ఆంధ్ర నాయక శతకంలో ఉన్నది?
ఎ. వ్యాజోక్తి బి. వక్రోక్తి
సి.సహెూక్తి డి.అతిశయోక్తిల

32. కథానికకు ప్రధాన లక్షణాలు?
ఎ. విస్తృతి, సమగ్రత
బి. నిర్బత, బహు సంఘటక నిక్షిప్తం
సి. వివరణాత్మకత, పాత్రబాహుళ్యం
డి. సంక్షిప్తత, ఏకాగ్రత

33. కొంత స్వర ధర్మం, కొంత వ్యంజన ధర్మం ఉన్న వర్ణాలు?
ఎ.ఊష్మాలు బి. అంతస్థాలు
సి.స్పర్శాలు డి.నాదాలు

34. సోమసుందర వజ్రాయుధంలో ఇతివృత్తం?
ఎ.స్వతంత్ర పోరాటం
బి.ప్రత్యేకాంధ్రోద్యమం
సి.తెలంగాణ సాయుధపోరాటం
డి.వర్గపోరాటం

35. క్షుణ్ణ, విస్తార పఠనాలకు చిత్తాన్ని ఆమత్త పరచే పఠనం?
ఎ.ఆదర్శ పఠనం
బి. మౌనపఠనం
సి.ప్రకాశపఠనం
డి.మండూక ప్లుతి పఠనం

- తెలుగు సహాయాచార్యులు, ప్రభుత్వ డిగ్రీకళాశాల, శేరిలింగంపల్లి.

సమాధానాలు

1.సి	2.డి	3.ఎ	4.సి	5.బి
6.ఎ	7.డి	8.బి	9.సి	10.ఎ
11.సి	12.సి	13.బి	14.సి	15.డి
16.ఎ	17.బి	18.సి	19.బి	20.ఎ
21.బి	22.సి	23.డి	24.బి	25.సి
26.డి	27.బి	28.ఎ	29.సి	30.ఎ
31.ఎ	32.డి	33.బి	34.సి	35.బి